# నీకిక మరణం లేదు

## (కఠోపనిషత్ లోని రహస్య ప్రకాశము)



## నచికేతాగ్ని విద్యలోని రహస్యము

## సంచలనాత్మక శుభవార్త



ఈ సందర్భంగా హిమాలయన్ మాస్టర్స్ ద్వారా కొన్ని రహస్యమయ నగ్న సత్యాలు వెలుగులోకి వస్తున్నాయి. కొన్ని వివత్కర కారణాలవల్ల 1625 నాటికే మానవజాతి అంతరించిపోయి ఉండేది. అలాంటిది సంపూర్ణ గురు పరంపరలోని ఇద్దరు మహామహుల అవ్యాజ కరుణవల్ల, మాటలకందని వారి మాతృహృదయత వల్ల ఆ వినాశనం జరుగలేదు. అయితే ఆనాటి నుండి ప్రతి 100 సంవత్సరాల కొకసారి ఆ ఇద్దరు ప్రేమమూర్తులు భూమ్మీద చిత్ర విచిత్రమైన మార్పులు తెస్తున్నారు. ఇంకా ఎన్నెన్నో ప్రాకృతికమైన రహస్యాలను విడుదల చేస్తున్నారు. వారి మహా ప్రయోగంలోని రానున్న 5వ మలుపులో పరమ చిత్రాతి చిత్రమైన, మరింత ఆశ్చర్యకరమైన సంఘటనలెన్నో చోటుచేసుకోబోతున్నాయి. అలాంటి వాటిలో ప్రధానంగా చెప్పకోదగ్గది మరణంలేని మనిషి ఆవిర్భవించబోతున్నాయి. మృత్యు భయమేలేని అతనికి ముసలి తనము ఉండదు. రోగాలను అధిగమించడం, అతనికి మంచినీళ్ళ ప్రాయము. అంతేకాదు అమరుడుగా తానుంటూ తన పరిసర ప్రాంతంలో మృత్యువు అనే శబ్దమే లేకుండా చూసుకోగలడు. ఉత్సాహంగా తను ఉంటూ, ముసలి తనంలేని అనేక మందిని తయారు చూస్తూ, వ్యాధిగ్రస్తుల్ని పూర్తి ఆరోగ్యవంతులుగా చేయగలగడమే కాకుండా. చనిపోయిన వారిని సైతం బ్రతికించగలడు. అతని ప్రజ్ఞ అంతటితో ఆగదు. గతంలో ఎపుడో చనిపోయిన వారిని సైతం, అవసరమైతే సశరీరంగా తిరిగి భౌతిక జగత్తులోకి రప్పించగలిగే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటాడు.

ఈ మహా సత్యాలకు అక్షరరూపం కల్పిస్తున్నందుకు మాకెంతో సంతోషంగా ఉంది. సత్యనాక్షరిసాలకులైన, మహోన్నత దివ్యాత్మలతో నేరుగా సంపర్కం కలిగినటు వంటి సమర్థ సద్గురుదేవులు శ్రీ మారెళ్ళ శ్రీరామకృష్ణ [illegible] గారు సుమారు గత 25 ఏళ్ళుగా తపస్తూ ఎంతో ఆరాటంగా మనకందిస్తోంది ఏమంటే. అమరత్వ విద్య - ఇది అందరి హక్కు. దీనిని నేర్చుకునేందుకు త్వరపడండి ఆవేదనాత్మకంగా వారు ఇలా ప్రకటిస్తున్నప్పటికీ అసలు ఆ కోరిక హిమాలయన్ మాస్టర్స్ అనబడే శంబళవాసులదే. దీన్ని అందుకుంటున్నవారు అదృష్టవంతులే కాదు కారణజన్ములు కూడా.



శ్రీ మాతా భగవతీదేవి - శ్రీ పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్యుల యొక్క మానస పుత్రుడు డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ సద్గురుదేవులు ఇంకా ఏమంటారంటే "అఖండ గురు సత్తా యొక్క ఈ కోరిక త్వరలో తీరబోతోంది. మనిషి శాంతిగా సుఖంగా ఐశ్వర్యంతో మృత్యు భయం లేకుండా హాయిగా జీవించబోవడం ఇక సంభవమే... సంభవమే... సంభవమే..." అంటున్నారు.

ఈ సందర్భంగా సంచలనాత్మక శుభవార్తగా ఇది యావన్మందికీ తెలియజేయబడుతోంది.

అక్కరాజు వెంకటేశ్వర ప్రసాద్
సమర్థ సద్గురు వేదపీఠం, తెనాలి.

ప్రథమ ముద్రణ :

గురుపూర్ణిమ సందర్భంగా .....
25 జూలై, 2010

@ సర్వస్వామ్యములు ప్రకాశకులవి

వెల : రూ. 33 - 00

**శ్రీ బొగ్గరపు సుబ్బగురవయ్య & సన్స్**

**లలిత గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్** - నంద్యాల వారికి ఋషుల అనుగ్రహాశీస్సులు పుష్కలంగా లభించాలని మనసారా కోరుకుంటున్నాము.

**- సమర్థ సద్గురు వేదపీఠము**

టైటిల్ డిజైనర్ :
**జగన్**
**ఆర్ట్‌లైన్** - విజయవాడ.

ముద్రణ :
**కమల ఆర్ట్ ప్రింటర్స్,**
**తెనాలి.**



## ఒక్క మాట ......

మాష్టారు ఒకసారి ఒంగోలులో ఎప్పటి మాదిరిగానే మూడు రోజుల సాధనా క్యాంప్ నిర్వహింపజేశారు. చాలా బాగా జరిగింది. మాష్టారికి కొద్దికాలంగా ఆరోగ్యం బాలేదు. మరీ యిటీవల చాలా అస్వస్థతగా ఉంటోంది. ఐనా ఆ మహనీయుడు దాన్ని పెద్దగా పట్టించుకోకుండ మనకోసం తపనపడుతూ తన పని చేసుకొంటూపోతున్నారు. ఆనాటి ఆ మూడు రోజుల కాంప్ ఐపోయాక అందరూ తిరిగి ఒంగోలు నుంచి ఎవరి ప్రాంతాలకు వారు వెళ్ళిపోతున్నారు. చాలామంది వెళ్ళిపోయారు. యింకా కొద్దిమంది మాత్రం మరుసటి రోజు వెళ్ళే వుద్దేశ్యంలో ఆ రోజు కూడ అక్కడే ఆ కమ్యూనిటీ హాల్‌లోనే అలా ఉండిపోయారు. మాష్టారు యీ మూడురోజులు చెప్పిన విషయాలను, చేయించిన సాధనలను నెమరువేసుకుంటూ అలా ఉండిపోయారు.

ఆ రాత్రి సుమారు 7 గం.ల ప్రాంతంలో ఓ విచిత్రం జరిగింది. ఆ హాలు బయట ప్రక్కన కుర్చీలో కూర్చున్న నా దగ్గరికి ఎక్కణ్ణించి వచ్చిందో ఓ ఆవు దాని వెనుక దూడ గేటు దాటి లోపలికొచ్చాయి. ఆ ఆవు నాకు బాగా దగ్గరగా వచ్చి దాదాపు నా కుర్చీని ఆనుకుని నిలబడింది. ఆ విషయం నేను చాలాసేపటి వరకు గమనించుకోలేదు. ఆ తర్వాత నేను దాని గంగడోలు నెమరుతూ అక్కడ ఆడుకొంటున్న పిల్లలతో 'ఈ ఆవు తినేందుకు ఏమైనా వుంటే లోపలికెళ్ళి ఎవరినైనా అడిగి తెమ్మ'ని పంపాను. వారు వెళ్ళిన కాసేపటికి కొందరు ఆవుకు తినిపించేందుకు రకరకాల పళ్ళు అవీ తెచ్చి ప్రేమతో తినిపించారు. కొందరు ఆ గోవుకు భక్తి శ్రద్ధలతో పసుపురాసి బొట్లు పెడుతూంటే కొంతమంది ప్రదక్షిణలు చేయడం మొదలెట్టారు. ఇదిలా ఉండగా ఒకరిద్దరు ఆడవారు ఆ గోమాత చెవిలో చాలా భక్తితో తమ మనసులోని బాధను తీర్చమని ఆ గోమాతను పెద్దగా ప్రార్థన చేశారు. ఆ ప్రార్థన విన్న నేనెందుకో బాగా చలించిపోయాను. ఆ ప్రార్థన చేస్తున్న వారి పట్ల నాకెందుకో చెప్పలేనంత గౌరవభావం ఏర్పడింది. అంతలోనే నా మానసిక స్థితి పట్ల నాకే ఒక్క క్షణం సిగ్గనిపించింది.

ఇంతకీ ఆ గోమాతకు వారు భక్తిపూర్వకంగా విన్నవించుకొన్న ప్రార్థన ఏమంటే "మాష్టారి అనారోగ్యాన్ని తీసెయ్యి తల్లీ ! ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలనివ్వు ! అంతగా ఐతే నా ఆరోగ్యాన్ని ఆయనకు యిచ్చి ఆ అనారోగ్యమేదో నాకే యివ్వు తల్లీ ! అంతేగాని ఆయనకు మాత్రం పూర్తిగా స్వస్థపరచు !"

యింతకీ ఆ ప్రార్థన చేసింది మాష్టారి బంధువులో, దగ్గరివారో కాదు. కనీసం మాష్టారి ప్రతి కార్యక్రమానికీ హాజరయ్యేవారూ కాదు. కనీసం వారు యువకులుగానో, పూర్తి ఆరోగ్యంగానో ఉన్నవాళ్ళూ కాదు. నడి వయస్కులు. మామూలు స్త్రీలు. వీరికున్న ప్రేమను యీ మహత్తరమైన, పరమ పవిత్రమైన గోమాతకు విన్నవించుకోవడం చూసిన 'నాకు యిది తోచకపోయిందే' అని ఒక్క క్షణం సిగ్గనిపించింది. ఆ సోదరీమణుల గొప్ప మనస్సుకు యీ సందర్భంగా నమస్సుమాంజలి అర్పించుకొంటూ మాష్టర్ మారెళ్ళ వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదింపబడగలవని పరిపూర్ణంగా విశ్వసిస్తున్నాను.

యీ విషయంలో కాస్త లోతుల్లోకెళ్ళి ఆలోచిస్తే మనకు కొన్ని గొప్ప రహస్యాలు తెలుస్తాయి.

గుంటూరులో టి.ఎస్.గారని ఒకాయనుండేవారు. తల్లాప్రగడ సుబ్బారావుగారని ఆయన పేరు. గొప్ప యోగ సాధకుడు. రష్యన్ సిద్ధురాలైన మేడమ్ బ్లావెట్స్కీగారే కొన్ని సందర్భాల్లో టి.ఎస్.గారి దగ్గర సందేహాలు తీర్చుకునేవారని చెప్పుకునేవారు. అంతటి మహానుభావుడైన శ్రీ తల్లాప్రగడ సుబ్బారావుగారు వారు తమ అంత్యకాలంలో ఓ చర్మవ్యాధితో చాలా బాధపడ్డారు.

పూజ్యగురుదేవులు మాస్టర్ E.K.గారి మీద గతంలో ఒకసారి విషప్రయోగం జరిగింది. అప్పుడాయన మీద ఆ విషప్రభావం ఏమీ చెయ్యలేకపోయింది. మరి అంతటి మహానుభావులు కూడా చివరి రోజుల్లో అనారోగ్యంతో తీవ్రంగా బాధపడ్డారు. వారి అనారోగ్యానికి కారణం ఓ 'దోమకాటు' అని డాక్టర్లు తేల్చి చెప్పారు. చివరి రోజుల్లో అపస్మారక స్థితిలో పడిఉన్న ఆయనకు రకరకాల ట్యూబుల ద్వారా చికిత్స జరిపారు. అనేకమంది బాధలు రోగాలు పోగొట్టిన అంతటి మహానుభావునికి అంతిమకాలం అంతలా బాధించింది.



గుంటూరు జిల్లా పెదకాకాని వాస్తవ్యులైన కొత్త రామకోటయ్యగారు అప్పట్లో చాలామందికి తాతయ్యగారిగానే పరిచయం. తరువాత తరవాత ఆ కోటయ్య తాతగారు రాజయోగి రామకోటయ్యగారనీ, అసామాన్య వైద్యులని అందరికి తెలిసిపోయింది. ఎందరెందరికో అలవికాని రోగాలు నయంచేశారు. శ్రీ అరవిందులు రాసిన "సావిత్రి"ని తెనిగించి మదర్ దగ్గరే 'శభాష్' అనిపించుకున్న మహామనీషి. వారుకూడా చివరి దశలో జబ్బునపడ్డారు. కాళ్ళు పూర్తిగా చచ్చుబడిపోయాయి. నిరంతరం ఇద్దరు మనుషుల సహాయం కావల్సివచ్చేది. నెలల తరబడి చాలా బాధను అనుభవించి శరీరాన్ని వదిలేశారాయన.

ఇలా రాసుకుంటూపోతే ఎందరో మహానుభావులు తమ అంతిమకాలంలో ఏదో ఒక శారీరక వ్యాధితో శరీరాన్నొదిలేసినవారే. షిరిడీ బాబా టి.బి.వ్యాధితో రక్తం కక్కుకునేవారు. తరచూ లోపలి ప్రేగులన్నీ బయటకు తీసి నీళ్ళతో శుభ్రం చేసుకుని తిరిగి మింగేసేవాడాయన. మరి అంతటి మహాయోగికి జబ్బు చేయడమేమిటి ? అలాగే వెంకయ్యస్వామివారు. వీరు కూడా చివరి దశలో రోగగ్రస్థులయ్యారు.

అలాగే మాస్టర్ సి.వి.వి. గారి శిష్యులు వేటూరి ప్రభాకరశాస్త్రిగారు చెయ్యి నొప్పితో చాలాకాలం బాధపడ్డారు. తరువాత డి. నారాయణగారు గొప్ప సాధకులు. సి.వి.వి. మార్గంలో సాధనచేసే ఆయన నుంచి వెలుగు బయటికి తన్నుకొచ్చేది. అంతటి గొప్ప సాధకుడు, అంత్యదశలో ఆయనకూ అనారోగ్యమే. ఆయన శిష్యుడు గుప్తాగారు. 30 ఏళ్ళు మాస్టర్ యోగ చేస్తూ సి.వి.వి.గారికి గొప్ప శిష్యులనిపించుకున్నారు. ఆయన కూడా చివర్లో మాట రాక మంచంలో బాధపడుతూ గడిపారు. అలాగే లాహిరి మహాశయుని శిష్యులైన శ్రీ హరిహరానందస్వామి వారికి కాళ్ళకు జబ్బుచేసి బాధపడ్డారు. అలాగే డాక్టర్ దయాకర్‌గారు గుంటూరు, అరండల్‌పేట వాస్తవ్యులు. మేడమ్ బ్లావెట్స్కీగారి థియోసఫిస్ట్‌ఐన ఆయన గొప్ప కంటివైద్యునిగా పేరుపొందిన మహానుభావుడు. ఆయన గొప్ప సాధకులు కూడా. ఆయన కూడా బ్రెయిన్ ట్యూమర్‌వల్ల శరీరాన్ని వదిలేశారు. అంతెందుకు సాక్షాత్తూ లలితాపరమేశ్వరి అనిపించుకున్న మాతృశ్రీ

జిల్లెళ్ళమూడి అమ్మకు కూడా యిది తప్పలేదేమో అనిపిస్తుంది. వీటన్నింటికీ సమాధానం కూడా అమ్మే తెలియజేసింది. 'మరుగే నా విధానం' అని అమ్మ తన గురించి తాను చెప్పుకుంది. ఐతే పైన మనం అనుకున్నట్లు మహానుభావుల విషయంలో కూడా అంతే. మన అమాయకత్వం వల్ల అజ్ఞానంతో వారిని కూడా మన స్థాయిలోని వ్యక్తుల వలె పొరబడతాం. 'మనలాంటి శరీరాలే వారివి కూడా' అని అనుకుంటాం. అదే అమాయకత్వంలో మనకుమల్లే 'పూర్వజన్మకృతం పాపం వ్యాధి రూపేణ పీడితా' అంటూ ఏవో వల్లించుకుంటాం. సరిపెట్టుకుంటాం. గ్రహదోషమనో మరొకటనో అనుకుంటుంటాం. ఇదంతా వట్టి అమాయకత్వము, పిచ్చి అజ్ఞానము. కాస్త యీ కోణం నుంచి ఆలోచించగల్గితే మనకు కొన్ని రహస్యాలు అర్థమవుతాయి. మామూలు మనుషులమైన మనమే ఎవరైనా కష్టాల్లో ఉంటే, బాధపడుతుంటే చూడలేము కదా; మరి దయాసాగరులు, కరుణాసముద్రులు లాంటి బిరుదులు కలిగిన సద్గురువులు ఎవరైనా కష్టాల్లో ఉంటే, రోగాలతో ఉంటే చూస్తూ ఊరుకోగలరా ? ఖచ్చితంగా ఊరుకోలేరు.

ఓసారి మాస్టర్ మారెళ్ళ శ్రీరామకృష్ణ సద్గురుదేవులు చాలా స్పష్టంగా ఓ రహస్యాన్ని తెలియజేశారు. ఒకప్పుడు టి.బి. మహాప్రాణాంతకమైన వ్యాధి. ఇంక టి.బి. వచ్చిందంటే అతని జీవితం ముగిసిపోయినట్టే. అలాంటి మహమ్మారి క్షయ వ్యాధితో షిరిడీ బాబావారు బాధపడటం వల్ల అటుపై ఇక టి.బి. అనే వ్యాధియొక్క శక్తి నిర్వీర్యమైపోయింది. అదివరకులా ఇప్పుడు టి.బి. అంటే అంతగా భయపడాల్సిన అవసరం లేదు. ఇది బాబాగారి చమత్కారాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు.

హెూమియో కనిపెట్టిన డా॥ హానిమన్ మహాశయుడు ప్రతి మందును, విషాన్ని తన శరీరం మీద ప్రయోగంచేసి చూసుకునేవాడు. అలా తన శరీరాన్ని కష్టపెట్టుకుంటూ రోగగ్రస్తుని ఆరోగ్యంగా తీర్చిదిద్దేందుకై తను కాలిపోతూ రోగుల జీవితాల్లో వెలుగులు చిందించేందుకు పాటుపడ్డ మహనీయుడాయన. అదేవిధంగా అనేకమంది మహనీయులు ఆ బాటనే సాగిపోతున్నారు. రాబోయే రోజుల్లో భూమ్మీద చిత్రవిచిత్రమైన మార్పులు జరుగబోవడాన్ని ఆ భవిష్యత్ ద్రష్టలు చూశారు.



భూమి కుదుపులకు గురౌతుంది. ఉత్తర దక్షిణ ధృవాలు మారిపోతాయి. భూమి కోర్‌లోని అయస్కాంత ధృవాలకు తగినట్టుగా భూమ్మీదున్న పొరలు కూడా కదిలిపోతాయి. దాంతో టెక్టానిక్ ప్లేట్స్ కూడా కదలటం వల్ల పెద్దఎత్తున భూకంపాలు, అగ్నిపర్వతాలు పేలడం, పర్వతాలు ఎత్తుపెరగటం, ఇలాంటివన్నీ సంభవిస్తాయి. ఈ నేపథ్యంలో సూర్యుడు అదృశ్యమై మూడు నుంచి ఐదు రోజులపాటు పెనుచీకట్లో భూగోళం మొత్తం మగ్గిపోతుంది. దాంతో మానవుల నాడీ వ్యవస్థ అతలాకుతలమౌతుంది. కొత్త కొత్త రోగాలు, పిచ్చి పిచ్చి, వింత వింత లక్షణాలు కనబడతాయి. అలాంటి దురవస్థల్నించి మానవజాతిని కాపాడుకునేందుకు మహనీయులంతా తమ తమ శరీరాల్నే ఫణంగా పెట్టి మానవజాతి యొక్క శ్రేయస్సు కోసం వారి శరీరాల్ని బలిపీఠం ఎక్కిస్తున్నారు. ఇది ఆ ప్రేమమయుల అవ్యాజకరుణకు పరాకాష్టగా చెప్పుకోవచ్చు. అంతటి మహోన్నత మహామహులకు మనం ఏమిచ్చి ఋణం తీర్చుకోగలము ? కేవలం శిరసు వంచి పాదాభివందనం చేయడం తప్ప. జై గురుదేవ్ !!!

- అక్కరాజు వెంకటేశ్వరప్రసాద్

సమర్థ సద్గురు వేదపీఠము

## మాష్టారి ఆశీస్సులు

ప్రియమైన ఆత్మబంధువులకు,

ఎలా ఐతే శాలివాహన శకము, విక్రమాదిత్య శకము, క్రీస్తు శకములాంటి వున్నాయో అలాగే ప్రజ్ఞావతార మహాకాల శకము అనేది కూడా ఒకటుంది. పరమ పూజ్య గురుదేవులు శ్రీ పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్యుల వారి రాబోవు జన్మదినంతో ఆ నూతన శకము ఆరంభం కాబోతోంది. 2011-2012 ప్రజ్ఞావతార మహాకాల శకము యొక్క మహారంభ సంవత్సరమది.

పరమ దయామూర్తి, అవ్యాజ కరుణాసాగరుడు అయిన ప్రజ్ఞావతార మహాపురుషుడు శ్రీ పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్య. ఆయన తన జీవితంలో ఓ చిత్ర విచిత్రమైన, పరమాద్భుతమైన, పరమోత్కృష్టమైన, ఎంతో అరుదైన, పరమ కఠోరమైన పంచవీరభద్ర సాధనను చేశారు. మన శాస్త్రాలలో కానీ, పురాణాలలో కానీ ఎక్కడా కూడా ఈ సాధన ఇంతవరకు గతంలో ఎవ్వరూ కూడ చేసిన దాఖలాలు లేవు. అంత గొప్ప సాధన ద్వారా ఆ మహా సాధకుడు మన నుంచి ఏమి ఆశిస్తున్నాడంటే మనమందరం దేవతలగా మారాలనీ, ఏకంగా పృథ్వీ గ్రహమే దేవతా నిలయమై వెలసిల్లాలని. ఆ మహాపురుషుడి యొక్క ఆ మహోన్నత ప్రయత్నం. నభూతో న భవిష్యతిగా చెప్పుకోవచ్చు. ఆ సాధన పూర్తి చేసుకున్న తర్వాత ఆ మహానుభావుడు తన శరీరాన్ని ఇక చాలించదలచుకొని ఆఖరిసారిగా మనల్ని ఉద్దేశించి తన చిట్టచివరి ప్రవచనాన్ని అందిస్తూ "నాయనలారా ! మీలో దైవత్వం వికసింపజేసుకోండి ! కాలనేములు కాకండి !" అంటూ వారి ఆవేదనా పూర్వకమైన ఓ మహా సందేశాన్నందించారు.

ఇంజనీరింగ్ నేర్చుకుంటే రకరకాల కట్టడాలు నిర్మించగలుగుతాము. వైద్య విధానం నేర్చుకుంటే అనేక రోగాలు నయం చేయగలుగుతాము. అలాగే పరమపూజ్య గురుదేవులు చెప్పింది చెప్పినట్టు చేస్తే ప్రారంభం నుంచే మన జీవితంలో పరమాద్భుతమైన మార్పులు సాధించగల్గుతాము. గురుదేవుల యొక్క సంకల్పమైన 'పృథ్వి మీద స్వర్గావతరణ' అనేది ఓ మామూలు సంకల్పం కాదు.



ఓ వైజ్ఞానికమైన ఛాలెంజ్ కూడా. అదెలాగూ జరిగే తీరుతుంది. దాన్ని ఏ శక్తీ ఆపలేదు. సూక్ష్మజగత్తులో యిప్పటికే అది సఫలీకృతమైపోయింది కూడ. ఐతే మన తెలివితక్కువ్వతనం వల్లో, నిర్లక్ష్యం వల్లో మరో కారణం చేతనో మనము ఈ అపూర్వ అవకాశాన్ని కోల్పోతామేమోనని ఆ కరుణమూర్తి యొక్క భయం. "21వ శతాబ్దం ఉజ్జ్వల భవిష్యత్తు' - 'పృథ్వి మీద స్వర్గనిర్మాణం ఖాయం.' ఐతే అందులో నీకు చోటుందో లేదో చూసుకో." అది ఆయన హెచ్చరిక.

రోగరహిత జీవితము, వృద్ధాప్య రహిత జీవితము, మృత్యురహిత జీవితము అనేవి ఒకప్పటి మహనీయుల తీరని కోరిక. అది ఇప్పుడు సఫలీకృతమైంది. త్వరలో విస్మయం కలిగించే అనేక వార్తలు మనం వినబోతున్నాం, చూడబోతున్నాం. గురుదేవులందిస్తోంది గుడ్డి నమ్మకం కాదు. ఓ అత్యద్భుత వైజ్ఞానిక విధానం. సశాస్త్రీయమైనది. సర్వులకు అందుబాటులో వచ్చేసింది. ఈ పుస్తకం ద్వారా ఆ విషయమే తిరిగి గుర్తు చేయబడుతోంది. అనేకమంది మహనీయుల ప్రయత్నం మానవజాతికి అమరత్వ విద్యనందించేందుకేనని తెలియజేయబడుతోంది. ప్రతి ఒక్కరు తప్పక చదవవలసిన పుస్తకమిది. సమర్థ సద్గురు వేద పీఠం ద్వారా ఓ సిలబస్‌గా అందివ్వబడుతోన్న ఈ పుస్తకాలు కుల, మత, జాతి, లింగ, వయో బేధము లేకుండా అందరికీ పనికొచ్చేవిగా ఉన్నాయి. ఈ మహావకాశాన్ని అందరూ ఉపయోగించుకొని రోగాలు లేకుండా ముసలితనం లేకుండా, మృత్యుభయం లేకుండా హాయిగా ఆనందంగా ఐశ్వర్యంతో కలకాలం జీవిస్తూ అందరినీ మన పరిధిలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూండాలని కోరుకుంటూ, మీ అందరికీ నా హృదయ పూర్వక ఆశీస్సులతో పాటు పరమ వందనీయ మాతా భగవతీదేవి - శ్రీ పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్య గురుదేవుల యొక్క అనుగ్రహాశీస్సులు కూడా పుష్కలంగా ఉన్నాయని తెలియజేస్తూ...

మీ

శ్రీరామకృష్ణ

## సమర్థ సద్గురు వేదపీఠము నుండి వెలువడిన మహాగ్రంథాలు

మనం తీసుకుంటున్న యీ శ్వాసలో ఎన్నో అద్భుత రహస్యాలు దాగున్నాయి. మనం జీవించి ఉండటానికి శ్వాస ఎంత అవసరమో ఆధ్యాత్మికతకు కూడా యీ శ్వాస అంతకంటే ఎంతో అవసరం. ప్రతి సమస్యకు రోగానికి, కష్టానికి, దుఃఖానికి శ్వాసతో పరిష్కారం దొరుకుతుంది. అసలు యిన్ని మాటలెందుకు ? శ్వాసతో ఏకంగా అమరత్వాన్నే సాధించుకోవచ్చు అని తెలియజేసిన మన ఋషులకు అసత్యమాడడం రాదు. అతిశయోక్తులు చెప్పడం కూడ చేతగాదు. అలాంటి సత్యవాక్యపరిపాలకులైన మన ఋషులు ఎంతో ఆవేదనగా తెలియజేసిన ఎన్నో విశేషాంశాలు కూడా పొందుపరచబడిన ఆరు భాగాల 'శ్వాసమహావిజ్ఞానం' (వెల రూ. 198/-) తో పాటు సమర్థ సద్గురు వేద పీఠము నుంచి యింకా ఈ క్రింది పుస్తకములు కూడ ప్రచురించబడ్డాయి. ప్రతి ఒక్కరూ తక్షణం చదవవలసినవి మరియు అందరిచేత చదివించవలసినవి కూడ.

రహస్యవాణి (రూ. 42-00) రహస్య కిరణాలు (రూ. 33-00) ఇక విద్యార్థులంతా వివేకానందులే (రూ. 150-00) రహస్యోపాసన (రూ. 33-00) సాయికి నీవు శిష్యుడివా ? భక్తుడివా ? (రూ. 24-00) మహా మహిమోపేత మహా స్తోత్రాలు (రూ. 24-00) శ్రీ విద్యారహస్యనామ లాలిత్యానుగ్రహ దీపిక (రూ. 15-00) కేవలం ఉచ్చరించి చూడు (రూ. 15-00) శబ్దాతీత తరంగం 1 (రూ. 10-00), శబ్దాతీత తరంగం 2 (రూ. 10-00) సాయినాథునికి ఆకలిగా ఉందట ! అన్నం పెట్టగలవా ? (రూ. 5-00) తెలిసి మీల్చుకో - తెలివి తెచ్చుకో (రూ. 5-00) నిశ్శబ్దవాహిని (రూ. 5-00) ఆంధ్రులు కారణజన్ములేమరి (రూ. 5-00) ప్రదక్షిణల మహత్యం (వైజ్ఞానిక రహస్యాలు) (రూ. 24-00), ఓ మహాగురుని యొక్క రహస్యమయ హెచ్చరిక (రూ. 15-00), కరిష్యే వచనం తవ ('చెప్పు'లోని రహస్యము) (రూ. 24-00).


ప్రతులకు

**సమర్థ సద్గురు వేదపీఠము**

బి 135 – అమరావతి ప్లాట్స్, తెనాలి.

**☎ : 08644 - 225947, 255287**




# నీకిక మరణం లేదు

## (కఠోపనిషత్‌లోని రహస్యప్రకాశము)

కాఠకులనే ఋషిగణాలు అందించిన కాఠకోపనిషత్‌నే కఠోపనిషత్ అని కూడా అంటారు. ఈ కఠశాఖలో ఉన్నటువంటి ప్రత్యేకత ఏమిటంటే వాళ్ళు కొన్ని రహస్యాలను సంకేతాలుగా అందిస్తారు. అందుచేత గురుదేవులు ప్రత్యేకంగా చేస్తున్న సూచనేమంటే 'వేదంలో ఎక్కడైనా కాఠకులకు సంబంధించినవి ఏవైనా ఉంటే వాటిలోని సంకేతాల్ని కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.' అంటుంటారు. ఇక్కడ మనం చదువుకుంటోన్న కఠోపనిషత్ / కాఠకోపనిషత్‌లో అమరత్వ విద్యకు సంబంధించిన అనేక సంకేతాలు అందించబడ్డాయి. మృత్యుభయాన్ని పోగొట్టేందుకు కావల్సిన అమృతతుల్యమైన సమాచారం ఉన్నది. కాబట్టి దీన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోగల్గితే చాలు. మనం మృత్యువుని అధిగమించడమే కాకుండా మనతోటివారిని, సాటివారినీ కూడా అమరులుగా తీర్చిదిద్దగల్గుతాం. నేడు ఋషులు మన నుండి ఆశిస్తోంది అదే అని ప్రత్యేకంగా తెలియజేయబడుతోంది.

ఈ ఉపనిషత్‌లో ప్రధానంగా నచికేతాగ్ని విద్యను గురించి దాని శక్తిని గురించి ప్రస్తావించబడింది. నేడు మనలో చాలామంది సాధకులకు ఈ అగ్ని గురించి తెలుసు. ఐతే వాళ్ళకు అదే ఇదని మాత్రం తెలిసుండక పోవచ్చు. కనుక దీన్ని మనం శ్రద్ధతో అవగాహన చేసుకునేందుకు బాగా ప్రయత్నించాల్సి ఉన్నది.

**కఠోపనిషత్‌లోని కథాసారాంశం గురించి తెలుసుకుందాం.**

ఒకానొక్కప్పుడు ఒక ఋషి ఓ యాగాన్ని తలపెట్టాడు. విశ్వజిత్‌యాగమది. ఆ ఋషి పేరు వాజశ్రవసుడు. ఆయన ఆ యాగాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేశాడు. యాగానంతరం తన సర్వస్వాన్నీ దానం చేసే ప్రయత్నంలో ఋత్విక్కులకు, బ్రాహ్మణులకు దక్షిణరూపంగా గోవులను, ధనాన్నీ యిచ్చేస్తున్నాడు.

ఆ ఋషికి ఓ కొడుకున్నాడు. అతని పేరు నచికేతుడు. తొమ్మిదేండ్ల వయస్సున్న అతడు తన తండ్రి దగ్గరే విద్యాభ్యాసం చేస్తున్నాడు. తండ్రి చేసిన

యాగాన్నీ, ఆయన చేస్తోన్న దానాలను చూస్తున్నాడు. కొడుక్కి ఎందుకో అది అంతగా నచ్చలేదు. తండ్రి దానం పేరుతో ఉపయోగపడని వస్తువుల్నీ, వట్టిపోయిన ముసలి ఆవుల్నీ దానం చేస్తున్నాడేమిటా? అని ఆలోచనలో పడ్డాడు. 'తండ్రి చేస్తోన్న ఈ దానాలు అతనికి వున్నత లోకాలకు బదులు అధోలోకాలు ప్రాప్తింపజేస్తాయి. పుణ్యానికి బదులుగా పాపం చుట్టుకుంటుంది. తద్వారా మోక్షము, స్వర్గము వంటివాటికి బదులు నరకము ప్రాప్తిస్తుంది కదా !' అని చింతిస్తూ తండ్రి దగ్గరకు వెళ్ళి "నాన్నా నన్నెవరికి దానమిస్తావు ?" అనడిగాడు. తండ్రి ఆయన పనుల్లో నిమగ్నమై వుండటం వల్ల కొడుకు మాట వినలేదు. నచికేతుడు తండ్రిని తిరిగి తిరిగి యిదే ప్రశ్న వేశాడు. "నాన్నా... నన్నెవరికి దానమిస్తావు ?" అన్న కొడుకు ప్రశ్నలకు విసిగిపోయిన తండ్రి కోపంతో "నిన్ను ఆ యముడికే దానమిస్తున్నా ఫో !" అన్నాడు.

నచికేతుడు తండ్రి మాటకు తిరిగి ఆలోచనలోపడ్డాడు. "పనికిరాని వాటిని దానం చేస్తోన్న తండ్రి తనను కూడా యముడికి దానమివ్వాలనుకోవడం గురించి ఆలోచించసాగాడు. 'నా తండ్రికున్న సంతానంలో నేను పనికిమాలినవాడిని కాదు గదా ? అలాగే శిష్యుల్లో కూడా నేను ప్రథముడిని కాకపోయినా అధముడిని మాత్రం కాదు గదా ? అలాగే గుణాలలో నేను దుర్గుణాలు కలిగినవాణ్ణి కాదే! అలాంటి గుణవంతుడనైన నన్ను యముడికి దానం చేయడం వల్ల నా తండ్రికి ఏం ప్రయోజనం వుంటుంది ? అటు యముడికేం ప్రయోజనం వుంటుంది ? సరే ఎవరికేమి ప్రయోజనం వుంటుందో తరువాతి విషయం. నా తండ్రి మాట వ్యర్థం కాకూడద'నుకొని నచికేతుడు మృత్యుదేవుడైన యముడి దగ్గరకెళ్ళాడు.

నచికేతుడు యమపురికి వెళ్ళిన సమయంలో యముడక్కడ లేడు. అయినా సరే యముడికోసం నచికేతుడు ఎదురు చూస్తూ కూర్చున్నాడు. అతనికి ఆహారం తినాలనికానీ, ఏదైనా తాగాలనికానీ అనిపించలేదు. అలా నిరాహారంగా మూడురోజుల పాటు మృత్యుదేవుని కోసం ఆ తొమ్మిదేళ్ళ బాలుడు ఎదురుచూస్తూ కూర్చున్నాడు. అప్పుడు యమధర్మరాజుగారు యమపురిలో అడుగుపెడుతూ యితని విషయం తెలుసుకొని ఎంతో సంతోషించి నిరాహారంగా తనకోసం మూడు



రోజులు అతిథి రూపంలో విచ్చేసి ఎదురుచూస్తోన్న నచికేతుడిని అర్ఘ్యపాద్యాదులతో పూజించి, అతనికో వున్నతాసనాన్నిచ్చి 'నాయనా నీకు మూడు వరాలిస్తున్నాను కోరుకో'మన్నాడు నచికేతుణ్ణి ఎన్ని రకాలుగా యమధర్మరాజు ప్రలోభపెట్టినాకూడా అతని మాయలో పడలేదు. అప్పుడు యమధర్మరాజు నచికేతునితో ఎంతో సంతోషంతో ఇలా అన్నాడు. "ఓ, నచికేతుడా ఎన్నిమార్లు నిన్ను పరీక్షచేసి చూసినాకూడా నీవు ఏదైతే శ్రేయస్సుని కలుగజేస్తుందో దాన్నే కోరుకుంటున్నావు. ఏది ప్రేయస్సో దాన్ని వదిలిపెడుతున్నావు. నీ పాత్రత నాకు అర్థమవుతోంది. నీవు అర్హుడవని నాకనిపించడం వల్ల నాకు చాలా సంతోషంగా ఉంది.

వేలాది ఏళ్ళ ఆయుర్దాయం, పుత్రపౌత్రులతో హాయిగా సుఖజీవనం, చక్కని పశుసంతాన సమృద్ధి, ఏనుగులు, గుర్రాల వంటి జంతు సంపద, భూములు, దివ్య భవనాలు, మేడలు, మిద్దెలు మొదలైనవి అసంఖ్యాకమైనవిగా ఉండేట్టు ఏది కావాలిస్తే అది కోరుకో'మన్నాడు. 'ఇవికాక ఇంకా మానవులు కోరుకోడానికి దుర్లభమైనవి ఏమైనా ఉంటే అవి ఏమైనా సరే కోరుకో యిచ్చేస్తా'నన్నాడు యమధర్మరాజు. అప్పుడా బాలుడు "అశాశ్వతమైన వాటి గురించి నన్ను ప్రలోభ పెట్టొద్దు. శాశ్వత సనాతన నిత్యనూతనమైన మహాసత్యాన్ని నాకు ఉపదేశించమ"ని సవినయంగా ప్రార్థించాడు.

దాంతో యమధర్మరాజు నచికేతుని పట్ల ఎంతో సంతుష్టి చెంది దివ్యోపదేశాన్ని చేశాడు.

**"శ్రేయోహిధీరో అభిప్రేమ సోవృణీతే, ప్రేయోమందో యోగక్షేమత్ వృణీతే"**

యమధర్మరాజు శ్రేయోమార్గము, ప్రేయో మార్గముల గురించి చెప్తూ "ధీరుడు ఎప్పుడూ శ్రేయోమార్గాన్నే ఎన్నుకుంటాడు. మనిషికి ఎప్పుడూ ఎదురుగా రెండు కనిపిస్తాయి. ఒకటి చేయవలసినది. రెండు చేయదల్చుకున్నది. చేయదల్చుకున్నది కాకుండా చేయాల్సింది చేసేవాడే ధీరుడు. అలాకాకుండా చేయదల్చుకున్నది చేసుకుంటూ వెళ్ళేవాడు ప్రేయో మార్గంలో ప్రయాణిస్తూ పెద్ద పెట్టున నష్టపోతాడు. చివరికి నశించిపోతాడు కూడా. కాబట్టి ధీరుడైనటువంటివాడు ఎప్పుడూ కూడా ప్రేయస్సు కన్నా శ్రేయస్సుకే ప్రాధాన్యత ఇచ్చి తీరుతాడు. మందబుద్ధి కలవాడు

అలాకాకుండా శ్రేయస్సు అని తెల్సినా దాన్ని వదిలేసి ప్రియంగా ఉంటుందని తనకు నచ్చింది, చేయదల్చుకున్నదే చేస్తాడు తప్ప శ్రేయస్సును స్వీకరించడు." అని బోధించాడు.

## ప్రథమః అధ్యాయః - ప్రథమ వల్లీ

మం॥ 1 : ఓం ఉశన్హవై వాజశ్రవసః సర్వవేదసం దదౌ ।
తస్య హ నచికేతా నామ పుత్ర ఆస ॥

మం॥ 2 : తం హ కుమారం సన్తం దక్షినాను ।
నీయమానాను శ్రద్ధాஉ వివేశ సోஉ మన్యత॥

మం॥ 3 : పీతోదకా జగ్ధతృణా దుగ్ధ దోహా నిరిన్ద్రియాః ।
ఆనన్దా నామ తే లోకాః తాన్ స గచ్ఛతి తా దదత్ ॥

మం॥ 4 : స హోవాచ పితరం తత కస్మై మాం దాస్యసీతి ।
ద్వితీయం తృతీయం తగ్ం హోవాచ మృత్యవే త్వా దదామీతి ॥

మం॥ 5 : బహూనామేమి ప్రథమో బహూనామేమి మధ్యమః ।
కిం స్విద్యమస్య కర్తవ్యం యన్మయాద్య కరిష్యతి ॥

మం॥ 6 : అనుపస్య యథాపూర్వే ప్రతిపశ్య తథాపరే ।
సస్యమివ మర్త్యః పచ్యతే సస్యమివా జాయతే పునః ॥

మం॥ 7 : వైశ్వానరః ప్రవిశత్యతిథిర్బ్రాహ్మణో గృహాన్ ।
తస్యైతాం శాన్తిం కుర్వన్తి హర వైవస్వతోదకమ్ ॥

మం॥ 8 : ఆశాప్రతీక్షే సఙ్గతం సూనృతాం చ ఇష్టాపూర్తే పుత్రపశూఇశ్చ సర్వాన్।
ఏ త ద్వృఙ్క్తే పురుషస్యాల్పమేధసో యస్యానశ్న న్వసతి బ్రాహ్మణో గృహే ॥

మం॥ 9 : తిస్రో రాత్రీ ర్యదవాత్సీర్గృహే మేஉ స్తు తస్మాత్ప్రతి త్రీ న్వరా న్వృణీష్వ।
సమస్తే2స్తు బ్రహ్మన్ స్వస్తి మేஉ స్తు తస్మాత్ప్రతి త్రీ స్వరా స్వృణీష్వ॥

మం॥ 10 : శాన్త సఙ్కల్పః సుమనా యథాస్యాత్ వీతమన్యు ర్గౌతమో మాభి మృత్యో ।
త్వత్ప్రసృష్టం మాభివదే త్ప్రతీత ఏతత్త్రయాణాం ప్రథమం వరం వృణే॥

మం॥ 11 : యథా పురస్తా ద్భవితా ప్రతీత ఔద్దాలకి రారుణి ర్మత్ప సృష్టః।
సుఖం రాత్రీః శయితా వీతమన్యుః త్వాన్ద దృశివా న్మృత్యుముఖాత్ప్ర ముక్తమ్॥



మం॥ 12 : స్వర్గేలోకే న భయం కిఞ్చనాస్తి న తత్ర త్వం న జరయా బిభేతి ।
ఉభేతీర్త్వాశనాయా పిపాసే శోకాతిగో మోదతే స్వర్గలోకే ॥

మం॥ 13 : స త్వమగ్నిం స్వర్గమధ్యేషి మృత్యో ప్రబ్రూహి తం శ్రద్ధధానాయ మహ్యమ్।
స్వర్గలోకా అమృతత్వం భజన్త ఏతద్ ద్వితీయేన వృణే వరేణ ॥

మం॥ 14 : ప్రతే బ్రవీమి తదుమే నిబోధ స్వర్గ్యమగ్నిం నచికేతః ప్రజానన్ ।
అనన్తలోకాప్తి మథో ప్రతిష్ఠాం విద్ధి త్వ మేతం నిహితం గుహాయామ్॥

మం॥ 15 : లోకాదిమగ్నిస్తమువాచ తస్మై యా ఇష్టకా యావతీర్వా యథా వా॥
స చాపి తత్ప్రత్యవద ద్యథోక్తం అథాస్య మృత్యుః పునరేవా హ తుష్టః॥

మం॥ 16 : తమబ్రవీత్ప్రీయమాణో మహాత్మా వరం తవే హాద్య దదామి భూయః ।
తవైవ నామ్నా భవితాయ మగ్నిః సృఙ్కాం చేమా మనేక రూపాం గృహాణ॥

మం॥ 17 : త్రిణాచికేత స్త్రి భిరేత్య సన్ధిం త్రికర్మకృత్తరతి జన్మ మృత్యూ ।
బ్రహ్మయజ్ఞం దేవ మీడ్యం విదిత్వా నిచాయ్యే మాం శాన్తి మత్యన్తమేతి ॥

మం॥ 18 : త్రిణాచికేత స్త్ర యమేత ద్విదిత్వా య ఏవం విద్వాన్ చినుతే నాచికేతమ్।
స మృత్యుపాశాన్పురతః ప్రణోద్య శోకాతిగో మోదతే స్వర్గలోకే ॥

మం॥ 19 : ఏషతేஉ గ్ని ర్నచికేతః స్వర్గ్యో యమవృణీథా ద్వితీయేన వరేణ ।
ఏతమగ్నిం తవైవ ప్రవక్ష్యన్తి జనాస స్తృతీయం వరం నచికేతో వృణీష్వ॥

మం॥ 20 : యేయం ప్రేతే విచికిత్సా మనుష్యేஉ స్తీత్యేకే నాయమస్తీతి చైకే ।
ఏ తద్విద్యా మను శిష్టస్త్వయాహం వరాణా మేష వరస్తృతీయః ॥

మం॥ 21 : దేవై రత్రాపి విచికిత్సి తం పురా నహి సుజ్ఞేయ మణు రేష ధర్మః ।
అన్యం వరం నచికేతో వృణీష్వ మమోపరోత్సీరతి మా సృజైనమ్ ॥

మం॥ 22 : దేవై రత్రాపి విచికిత్సి తం కిల త్వం చ మృత్యో యన్న సుజ్ఞేయ మాత్థ ।
వక్తా చాస్య త్వాదృగన్యో న లభ్యో నాన్యో వరస్తుల్య ఏతస్య కశ్చిత్ ॥

మం॥ 23 : శతాయుషః పుత్రపౌత్రా న్వృణీష్వ బహూన్ పశూన్హస్తి హిరణ్య మశ్వాన్ ।
భూమే ర్మహదాయతనం వృణీష్వ స్వయం చ జీవ శరదో యావదిచ్ఛసి॥

మం॥ 24 : ఏ తత్తుల్యం యది మనస్య సే వరం వృణీష్వ విత్తం చిరజీవికాం చ ।
మహా భూమౌ నచికేత స్త్వమేధి కామానాం త్వాం కామభాజం కరోమి ॥

మం॥ 25 : యేయే కామా దుర్లభా మర్త్యలోకే సర్వాన్ కామాన్ ఛన్దతః ప్రార్థయస్వ ।
ఇమా రామాః సరథాః సతూర్యా న హీ దృశా లమ్భనీయా మనుష్యైః॥

మం॥ 26 : శ్వోభావా మర్త్యస్య యదన్తకైత త్సర్వేన్ద్రియాణాం జరయన్తి తేజః ।
అపి సర్వం జీవిత మల్పమేవ తవైవ వాహాస్తవ నృత్యగీతే ॥

మం॥ 27 : న విత్తే న తర్పణీయో మనుష్యో లప్స్యామహే విత్తమద్రాక్ష్మ చేత్త్వా ।
జీవిష్యామో యావదీశిష్యసి త్వం వరస్తు మే వరణీయః స ఏవ ॥

మం॥ 28 : అజీర్యతా మమృతానా ముపేత్య జీర్యన్మర్త్యః క్వధఃస్థః ప్రజానన్ ।
అభిధ్యాయ స్వర్ణ రతి ప్రమోదా నతి దీర్ఘే జీవితే కో రమేత ॥

మం॥ 29 : యస్మిన్నిదం విచికిత్సన్తి మృత్యో యత్సామ్పరాయే మహతి బ్రూహినస్తత్ ।
యో2 యంవరో గూఢమను ప్రవిష్టో నాన్యం తస్మాన్నచికేతా వృణీతే ॥

## ప్రథమః అధ్యాయః - ద్వితీయ వల్లీః

మం॥ 1 : అన్యచ్ఛ్రేయోఽ న్యదుతైవ ప్రేయస్తే ఉభే నానార్థే పురుషం సినీతః ।
తయోః శ్రేయః ఆదదానస్య సాధు భవతి హీయతేఽ ర్థాద్య ఉప్రేయో వృణీతే॥

మం॥ 2 : శ్రేయశ్చ ప్రేయశ్చ మనుష్యమేత స్తౌ సమ్పరీత్య వివినక్తి ధీరః ।
శ్రేయోహి ధీరో(భి)ప్రేయసో వృణీతే । పేయో మన్దో యోగక్షేమా ద్వృణీతే॥

మం॥ 3 : సత్వం ప్రియాన్ప్రియ రూపాంశ్చ కామా నభిద్యాయ న్నచికేతోఽ త్ర్యస్రాక్షీః
నైతాం సృజ్కాం విత్తమయీ మవాప్తో యస్యాం మజ్జన్తి బహవో మనుష్యాః॥

మం॥ 4 : దూరమేతే విపరీతే విషూచీ అవిద్యా యా చ విద్యేతి జ్ఞాతా ।
విద్యాభీప్సినం నచికేతనం మన్యే న త్వా కామా బహవోఽ లోలుపన్త ॥

మం॥ 5 : అవిద్యాయామన్తరే వర్తమానాః స్వయం ధీరాః పణ్డితం మన్యమానాః ॥
దన్ద్రమ్యమాణాః పరియన్తి మూఢా అన్ధనైవ నీయమానా యథాన్ధా ॥

మం॥ 6 : న సామ్పరాయః ప్రతిభాతి బాలం ప్రమాద్యన్తం విత్తమోహేన మూఢమ్।
అయం లోకోనాస్తి పర ఇతి మానీ పునః పునర్వశ మాపద్యతే మే ॥

మం॥ 7 : శ్రవణాయాపి బహుభిర్యో న లభ్యః శృణ్వన్తోఽ పి బహవో యం న విద్యుః
ఆశ్చర్యో వక్తా కుశలోఽ స్య లబ్ధాఽ శ్చర్యో జ్ఞాతా కుశలాను శిష్టః ॥



మం॥ 8 : న నరేణావరేణ ప్రోక్త ఏష సు విజ్ఞేయో బహుధా చిన్త్యమానః ।
అనన్యప్రోక్తే గతిరత్ర నాస్తి అణీయ న్హ్య తర్క్య మణుప్రమాణాత్ ॥

మం॥ 9 : నైషా తర్కేణ మతిరాపనేయా ప్రోక్తాన్యేనైవ సుజ్ఞానాయ ప్రేష్ఠ ।
యాం*త్వమాపః సత్యధృతిర్బతాసి త్వాదృజ్నో భూయాన్నచికేతః ప్రష్టా॥

మం॥ 10 : జానామ్యహం శేవధి రిత్యనిత్యం నహ్యధ్రువైః ప్రాప్యతే హి ధ్రువం తత్।
తతో మయా నాచికేత శ్చితోఽ గ్ని రనిత్యైర్ద్రవ్యైః ప్రాప్తవానస్మి నిత్యమ్ ॥

మం॥ 11 : కామస్యాప్తిం జగతః ప్రతిష్ఠాం క్రతోరానన్త్యమభయస్య పారమ్ ।
స్తోమం మహదురుగాయం ప్రతిష్ఠాం దృష్ట్వా ధృత్వా దీరో నచికేతోఽ త్యస్రాక్షీః॥

మం॥ 12 : తం దుర్దర్శం గూఢ మనుప్రవిష్టం గుహాహితం గహ్వరేష్ఠం పురాణమ్ ।
అధ్యాత్మ యోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి ॥

మం॥ 13 : ఏతచ్ఛృత్వా సమర్పిగృహ్య మర్త్యః ప్రవృహ్య ధర్మ్యమణుమేత మాప్య ।
సమోదతే మోదనీయం హి లబ్ధ్వా వివృతం సద్మ నచికేతనం మన్యే ॥

మం॥ 14 : అన్యత్ర ధర్మాదన్యత్రా ధర్మా దన్యత్రస్మా త్కృతాకృతాత్ ।
అన్యత్ర భూతాచ్చ భవ్యాచ్చ యత్తత్పశ్యసి తద్వద ॥

మం॥ 15 : సర్వే వేదా యత్పద మామనన్తి తపాంసి సర్వాణి చ యద్వదన్తి ।
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి తత్తేపదం సఙ్గ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్ ॥

మం॥ 16 : ఏ తద్ధ్యే వాక్షరం బ్రహ్మ ఏ తద్ధ్యే వాక్షరం పరమ్ ।
ఏ తద్ధ్యే వాక్షరం జ్ఞాత్వా యో యదిచ్ఛతి తస్య తత్ ॥

మం॥ 17 : ఏత దాల్మనం శ్రేష్ట మేత దాలమ్బనం పరమ్ ।
ఏత దాలమ్బనం జ్ఞాత్వా బ్రహ్మలోకే మహీయతే ॥

మం॥ 18 : నజాయతే మ్రియతయే వా విపశ్చి న్నాయం కుతశ్చిన్న బభూవ కుతశ్చిత్ ।
అజోనిత్యః శాశ్వతోఽ యం పురాణో న హన్యతే హన్యమానే శరీరే ॥

మం॥19 : హన్తా చేన్మన్యతే హన్తుం హతశ్చే న్మన్యతే హతమ్ ।
ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే ॥

మం॥ 20 : అణోరణీయా న్మహతో మహీయా నాత్మాస్య జన్తోర్నిహితో గుహాయామ్ ।
తమక్రతుః పశ్యతి వీతశోకో ధాతుప్రసాదా న్మహిమాన మాత్మనః ॥

మం॥ 21 : ఆసీనో దూరం వ్రజతి శయానో యాతి సర్వతః ।
కస్తం మదామదం దేవం మదన్యో జ్ఞాతు మర్హతి ॥

మం॥ 22 : అశరీరం శరీరేష్వనవస్థేష్వ వస్థితమ్ ।
మహాన్తం విభుమాత్మనం మత్వా ధీరో న శోచతి ॥

మం॥ 23 : నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రేతేన ।
యమేవైష వృణుతే తేన లభ్య స్తస్యైష ఆత్మా వివృణుతే తనూంస్వామ్ ॥

మం॥ 24 : నా విరతో దుశ్చరితాన్నాశాన్తో నా సమాహితః ।
నాశాన్తమానసో వాపి ప్రజ్ఞానేనైన మాప్నుయాత్ ॥

మం॥ 25 : యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవతః ఓదనః ।
మృత్యుర్యస్యోపసేచనం క ఇత్థా వేద యత్ర సః॥

## ప్రథమః అధ్యాయః - తృతీయా వల్లీ

మం॥ 1 : ఋతం పిబన్తౌ సుకృతస్య లోకే గుహ ప్రవిష్టౌ పరమే పరార్ధే ।
ఛాయాతపౌ బ్రహ్మవిదో వదన్తి పఞ్చాగ్నయో యే చ త్రిణాచికేతాః ॥

మం॥ 2 : యః సేతురీజానానామక్షరం బ్రహ్మ యత్పరమ్ ।
అభయన్తి తితీర్ష తాం పారం నాచికేతం శకేమహి ॥

మం॥ 3 : ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవతు ।
బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ ॥

మం॥ 4 : ఇన్ద్రియాణి హయానాహు ర్విషయాంస్తేషు గోచరాన్ ।
ఆత్మేన్ద్రియ మనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః ॥

మం॥ 5 : యస్త్వవిజ్ఞాన వాన్భవత్య యుక్తేన మనసా సదా ।
తస్యేన్ద్రియాణ్యవశ్యాని దుష్టాశ్వా ఇవ సారథేః ॥

మం॥ 6 : యస్తు విజ్ఞానబాన్భవతి యుక్తేన మనసా సదా ।
తస్యేన్ద్రియాణి వశ్యాని సదశ్వా ఇవ సారథేః ॥

మం॥ 7 : యస్త్వ విజ్ఞాన వాన్భవత్య మనస్కః సదాఽ శుచిః ।
న స తత్పద మాప్నోతి సంసారం చాధిగచ్ఛతి ॥

మం॥ 8 : యస్తు విజ్ఞానవాన్ భవతి నమనస్కః సదా శుచిః ।
స తు తత్పదమాప్నోతి యస్మాద్ భూయో న జాయతే ॥



మం॥ 9 : విజ్ఞానసారథిర్యస్తు మనఃప్రగ్రహవాన్ నరః ।
సోఽ ధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్ ॥

మం॥ 10 : ఇన్ద్రియేభ్యః పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః ।
మనసస్తు పరా బుద్ధిర్బుద్ధేరాత్మా మహాన్ పరః ॥

మం॥ 11 : మహతః పరమవ్యక్తమవ్యక్తాత్ పురుషః పరః ।
పురుషాన్నపరం కిఞ్చిత్ సా కాష్ఠా సా పరాగతిః ॥

మం॥ 12 : ఏషసర్వేషు భూతేషు గూఢోఽ త్మా న ప్రకాశతే ।
దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్వా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః ।

మం॥ 13 : యచ్ఛేద్ వాఙ్ మనసీ ప్రాజ్ఞస్తద్యచ్ఛేద్ జ్ఞాన ఆత్మని ।
జ్ఞానమాత్మని మహతి నియచ్ఛేత్ తద్యచ్ఛేచ్ఛాన్త ఆత్మని ॥

మం॥ 14 : ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్యవరాన్ నిబోధతః ।
క్షురస్యధారా నిశతౌ దురత్యయా దుర్గం పథస్తత్ కవయో వదన్తి ॥

మం॥ 15 : అశబ్ద మస్పర్శ మరూపమవ్యయం తథారసం నిత్యమగన్ధ వచ్చయత్ ।
అనాద్యనన్తం మహతః పరంధ్రువం నిచాయ్య తన్మృత్యు ముఖాత్ ప్రముచ్యతే॥

మం॥ 16 : నాచికేత ముపాఖ్యానం మృత్యుప్రోక్తం సనాతనమ్ ।
ఉక్త్వా శ్రుత్వా చ మేధావీ బ్రహ్మలోకే మహీయతే ॥

మం॥ 17 : య ఇమం పరమం గుహ్యం శ్రావయేత్ బ్రహ్మ సంసది ।
ప్రయతః శ్రాద్ధకాలే వా తదానన్త్యాయ కల్పతే ॥

## ద్వితీయః అధ్యాయః - ప్రథమా వల్లీ

మం॥ 1 : పరాఞ్చి ఖాని వ్యతృణ త్స్వయమ్భూ స్తస్మా త్పరా ఙ్పశ్యతి నాన్తరాత్మన్ ।
కశ్చిద్ధీరః ప్రత్యగాత్మాన మైక్ష దావృత్త చక్షు రమృతత్వ మిచ్ఛన్ ॥

మం॥ 2 : పరాచః కామాననుయన్తి బాలా స్తే మృత్యోర్యన్తి వితతస్య పాశమ్ ।
అథ ధీరా అమృతత్వం విదిత్వా ధ్రువ మధ్రువేష్విహ న ప్రార్థయన్తే ॥

మం॥ 3 : యేన రూపం రసం గన్ధం శబ్దాన్స్పర్శాంశ్చ మైథునాన్ ।
ఏతేనైవ విజానాతి కిమత్ర పరిశిష్యతే ఏతద్వై తత్ ॥

మం॥ 4 : స్వప్నాన్తం జాగరితాన్తం చో భౌ యేనానుపశ్యతి ।
మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి ॥

మం॥ 5 : య ఇమం మధ్వదం వేద ఆత్మానం జీవమన్తికాత్ ।
ఈశానం భూత భవ్యస్య న తతో విజుగుప్సతే ఏతద్వై తత్ ॥

మం॥ 6 : యః పూర్వం తపసో జాత మద్భ్యః పూర్వ మజాయత ।
గుహాం ప్రవిశ్య తిష్ఠన్తం యోభూతేభిర్వ్యపశ్యత ఏతద్వై తత్ ॥

మం॥ 7 : యా ప్రాణేన సమ్భవత్యదితిర్దేవతా మయీ ।
గుహాం ప్రవిశ్య తిష్ఠన్తీం యా భూతే భిర్వ్యజాయత ఏతద్వై తత్ ॥

మం॥ 8 : అరణ్యోర్నిహితో జాతవేదా గర్భ ఇవ సుభృతో గర్భిణీభిః ।
దివే దివ ఈడ్యో జాగృవద్భిర్హ విష్మద్భిర్మనుష్యేభిరగ్నిః ఏతద్వై తత్ ॥

మం॥ 9 : యతశ్చోదేతి సూర్యోఽ స్తం యత్రచ గచ్ఛతి ।
తం దేవాః సర్వేఽ ర్పితాస్తమ నాత్యేతి కశ్చన ఏతద్వై తత్ ॥

మం॥ 10 : యదేవేహ తదముత్ర యదముత్ర తదన్విహ ।
మృత్యోః సః మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి ॥

మం॥ 11 : మనసైవేదమాప్తవ్యం నేహ నానాస్తి కిఞ్చన ।
మృత్యోః స మృత్యుం గచ్ఛతి య ఇహ నానేవ పశ్యతి ॥

మం॥ 12 : అఙ్గుష్ఠమాత్రః పురుషోమధ్య ఆత్మని తిష్ఠతి ।
ఈశానో భూత భవ్యస్య న తతో విజుగుప్సతే ఏతద్వై తత్ ॥

మం॥ 13 : అఙ్గుష్ఠమాత్రః పురుషో జ్యోతిరివాధూమకః ।
ఈశానో భూతభవ్యస్య న ఏవాద్య స ఉ శ్వః ఏతద్వై తత్ ॥

మం॥ 14 : యథోదకం దుర్గేవృష్టం పర్వతేషు విధావతి ।
ఏవం ధర్మాన్ పృథక్ పశ్యన్ తానేవాను విధావతి ॥

మం॥ 15 : యథోదకం శుద్ధే శుద్ధమాసిక్తం తాదృగేవ భవతి ।
ఏవం మునేర్విజానత ఆత్మాభవతి గౌతమ ॥



## ద్వితీయః అధ్యాయః - ద్వితీయా వల్లీ

మం॥ 1 : పుర మేకాదశ ద్వారమజస్యావక్ర చేతసః ।
అనుష్ఠాయ న శోచతి విముక్తశ్చ విముచ్యతే ఏతద్వై తత్ ॥

మం॥ 2 : హంసః శుచిషద్వసురన్తరిక్ష సద్ధోతా వేదిష దతిథిర్దు రోణసత్ ।
నృషద్వ రసదృ తసద్వ్యోమ సదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్॥

మం॥ 3 : ఊర్ధ్వం ప్రాణమున్న యత్యపానం ప్రత్యగస్యతి ।
మధ్యే వామన మాసీనం విశ్వేదేవా ఉపాసతే ॥

మం॥ 4 : అస్య విస్రం సమానస్య శరీరస్థస్య దేహినః ।
దేహా ద్విముచ్యమానస్య కిమత్ర పరిశిష్యతే ఏతద్వై తత్ ॥

మం॥ 5 : న ప్రాణేణ నాపానేన మర్త్యో జీవతి కశ్చన ।
ఇతరేణతు జీవన్తి యస్మిన్నేతా వుపాశ్రితౌ ॥

మం॥ 6 : హన్త త ఇదం ప్రవక్ష్యామి గుహ్యం బ్రహ్మ సనాతనమ్ ।
యథా చ మరణం ప్రాప్య ఆత్మా భవతి గౌతమ ॥

మం॥ 7 : యోనిమన్యే ప్రపద్యన్తే శరీరత్వాయ దేహినః ।
స్థాణుమన్యేఽ ను సంయన్తి యథాకర్మ యథాశ్రుతమ్ ॥

మం॥ 8 : య ఏష సుప్తేషు, జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః ।
తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృత ముచ్యతే ।
తస్మింల్లోకాః శ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన, ఏతద్వై తత్ ॥

మం॥ 9 : అగ్ని ర్యథైకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపో బభూవ ।
ఏకస్తథా సర్వ భూతాన్తరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ ॥

మం॥ 10 : వాయుర్యథైకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపో బభూవ ।
ఏకస్తథా సర్వ భూతాన్తరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ ॥

మం॥ 11 : సూర్యో యథా సర్వలోకస్య చక్షు ర్న లిప్యతే చాక్షుషైర్బాహ్య దోషైః
ఏకస్తథా సర్వ భూతాన్తరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ ॥

మం॥ 12 : ఏకోవశీ సర్వభూతాన్తరాత్మా ఏకం రూపం బహుధా యః కరోతి ।
తమాత్మస్థం యేఽ ను పశ్యన్తి ధీరా స్తేషాం సుఖం శాశ్వతం నేతరేషామ్ ॥

మం॥ 13 : నిత్యోఽ నిత్యానాం చేతనశ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్।
తమాత్మస్థం యోఽ నుపశ్యన్తి ధీరా స్తేషాం శాన్తిః శాశ్వతీ నేతరేషామ్ ॥

మం॥ 14 : తదేతదితి మన్యన్తేఽ నిర్దేశ్యం పరమం సుఖమ్ ।
కథం ను తద్విజానీయాం కిము భాతి విభాతి వా॥

మం॥ 15 : న తత్ర సూర్యో భాతి న చన్ద్రతారకం నేమా విద్యుతో భాన్తి కుతోఽ యమగ్నిః।
తమేవ భాన్త మనుభాతి సర్వం తస్య భాసా సర్వ మిదం విభాతి ॥

## ద్వితీయః అధ్యాయః - తృతీయా వల్లీ

మం॥ 1 : ఊర్ధ్వమూలోఽ వాక్శాఖ ఏషోఽ శ్వత్థః సనాతనః ।
తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృత ముచ్యతే ।
తస్మింల్లోకాః శ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన ఏతద్వై తత్ ॥

మం॥ 2 : యదిదం కిఞ్చ జగత్సర్వం ప్రాణ ఏజతి నిఃసృతమ్ ।
మహద్భయం వజ్రముద్యతం య ఏతద్విదురమృతాస్తే భవన్తి ॥

మం॥ 3 : భయాదస్యాగ్ని స్తపతి భయాత్తపతి సూర్యః ।
భయాదిన్ద్రశ్చ వాయుశ్చ మృత్యుర్ధావతి పఞ్చమః ॥

మం॥ 4 : ఇహ చేదశకద్ బోద్ధుం ప్రాక్ శరీరస్య విస్రసః ।
తతః సర్గేషు లోకేషు శరీరత్వాయ కల్పతే ॥

మం॥ 5 : యథాదర్శే తథాత్మని తథా స్వప్నే తథా పితృలోకే ।
యథాప్సు పరీవ దదృశే తథా గన్ధర్వలోకే ఛాయాతపయోరివ బ్రహ్మలోకే॥

మం॥ 6 : ఇన్ద్రియాణాం పృథగ్భావముదయాస్తమయౌ చ యత్ ।
పృతగుత్పద్యమానానం మత్వా ధీరో న శోచతి ॥

మం॥ 7 : ఇన్ద్రియేభ్యః పరం మనో మనసః సత్త్వముత్తమమ్ ।
సత్త్వాదధి మహానాత్మా మహతోఽ వ్యక్తముత్తమమ్ ॥

మం॥ 8 : అవ్యక్తాత్తు పరః పురుషః వ్యాపకోఽ లిఙ్గ ఏవ చ ।
యం జ్ఞాత్వా ముచ్యతే జన్తురమృతత్వం చ గచ్ఛతి ॥

మం॥ 9 : న సందృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చనైనమ్ ।
హృదా మనీషా మనసాభిక్లుప్తో య ఏ తద్విదు రమృతాస్తే భవన్తి ॥



మం॥ 10 : యదా పఞ్చావ తిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ ।
బుద్ధిశ్చ న విచేష్టతి తామాహుః పరమాం గతిమ్ ॥

మం॥ 11 : తాం యోగ మితి మన్యన్తే స్థిరా మిన్ద్రియ ధారణామ్ ।
అప్రమత్త స్తదా భవతి యోగోహి ప్రభవాప్యయౌ ॥

మం॥ 12 : నైవ వాచా న మనసా ప్రాప్తుం శక్యో న చక్షుషా।
అస్తీతి బ్రువతోఽ న్యత్ర కథం తదుపలభ్యతే ॥

మం॥ 13 : అస్తీత్యేవో పలబ్ధవ్యస్తత్త్వభావనే చోభయో ।
అస్తీత్యేవోపలబ్ధస్య తత్త్వభావః ప్రసీదతి ॥

మం॥ 14 : యదా సర్వే ప్రముచ్యన్తే కామాయేఽ స్య హృది శ్రితాః ।
అథ మర్త్యోఽ మృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే ॥

మం॥ 15 : యదా సర్వే ప్రభిద్యన్తే హృదయ స్యేహ గ్రన్థయః ।
అథమర్త్యోఽ మృతో భవత్యేతావద్ధ్యనుశాసనమ్ ॥

మం॥ 16 : శతం చైకా చ హృదయస్య నాడ్య స్తాసాం మూర్ధాన మభినిః సృతైకా ।
తయోర్ధ్వ మాయ న్న మృతత్వ మేతి విష్వఙ్ఙనా ఉత్క్రమణే భవన్తి ॥

మం॥ 17 : అఙ్గుష్ఠమాత్రః పురుషోఽ న్తరాత్మా సదా జనానాం హృదయే సన్నివిష్టః ।
త్వం స్వాచ్ఛరీరా త్ప్రవృహేన్ముంజాది వేషీకాం ధైర్యేణ
తం విద్యాత్ శుక్ర మమృతం తం విద్యాత్ శుక్రమమృత మితి ॥

మం॥ 18 : మృత్యుప్రోక్తాం నచికేతోఽ థలబ్ధ్వా విద్యామేతాం యోగవిధిం చ కృత్స్నమ్।
బ్రహ్మ ప్రాప్తో విరజోఽ భూద్వి మృత్యు రన్యోఽ ప్యేవం యో విదధ్యాత్మ మేవ॥

# నీకిక మరణం లేదు

**(మనల్ని చిరంజీవులుగా తీర్చిదిద్దేందుకు పడుతోన్న దివ్యాత్మల ఆరాటం)**

'అతి ముఖ్యమైన మహాత్ముల కూటమి' ఓ అత్యద్భుతమైన సంకల్పాన్ని తీసుకొంది. దానికి మహాకాలుని అనుగ్రహాశీస్సులు కూడా పరిపూర్ణంగా పొందింది. నేడు మానవజాతి ఓ విచిత్రమైన పరిస్థితుల్లో నడుస్తోంది. ఇటీవలనే ఓ కొత్త

మలుపు కూడా తీసుకుంది. 84 లక్షల జీవరాశులతోపాటు యీ మొత్తం భూగ్రహాన్ని అమరత్వ స్థాయికి తీసుకునిపోయి, దీనిని ఓ పరమ పవిత్రమైన గ్రహముగానే కాకుండా, యీ భూమి ఏకంగా స్వర్గంగా మార్చివేయబడగలిగేందుకు అవసరమైన మహాసన్నాహాలు అతి గోప్యాతిగోప్యంగా, అత్యంత రహస్యమయంగా మన మధ్యనే అతి సాధారణమైనవిగా, అత్యంత సహజమైనవిగా జరిగిపోతున్నాయి. ఈ అమరత్వ సిద్ధికి సంబంధించిన ఓ విద్యనే 'సంజీవని విద్య' అని అంటారని మనలో చాలా మందికి తెలుసు. భూమ్మీద ప్రతి ఒక్కడూ అమరుడై వెలుగొందాలని సంకల్పించిన అతి ముఖ్య మహాత్ముల కూటమి యొక్క సంకల్పానికి యీ సంజీవని విద్య యొక్క విద్యానాధుడైన శుక్రుని యొక్క అంగీకారం కూడా వచ్చేసింది. ఆ విషయాన్ని శ్రీ అరవిందులవారు ధృవీకరిస్తూ 'భూమ్మీద ఆ జ్యోతి యొక్క కిరణాల జల్లులు వర్షిస్తున్నాయ'న్నారు. సరిగ్గా అప్పుడే శ్రీ సత్యసాయి అవతరణ కూడా జరగడం ఓ మహా విశేషంగా పేర్కొన తగ్గది.

పూర్వం పరిణామక్రమం యొక్క జ్ఞానాన్ని ఆర్జించాలంటే ఎన్నో ఏళ్ళు పట్టేది. ఇప్పుడలాకాదు. ఉదాహరణకి అదివరకు ఏ అమెరికా నుంచో సమాచారం రావాలంటే చాలాకాలం పట్టేది. ఇప్పుడలా కాదు. ఇ-మెయిల్‌లో తక్షణం వచ్చేస్తోంది. అదివరకు కాశీకి ప్రయాణమైతే తిరిగి వచ్చేప్పటికి చాలాకాలం పట్టేది. దాదాపు తిరిగి సశరీరంగా రారనుకునే వెళ్ళేవారు. ఇప్పుడలా కాదు. అనేక రవాణా, వార్తల వంటి సౌకర్యాల్లో అభివృద్ధి సాధించిన మానవజాతి తక్కువ సమయంలో ఎక్కువ పనిచేయగల్గుతోంది. మానవుడు తెలివైనవాడే. అందుకే భగవంతుడికే వారసుడవగలిగాడు. అలాగే ఆత్మజ్ఞానము వంటి మహాజ్ఞానం ఏ కొద్దిమందో సాధించగలిగేవారానాడు. **నేడు యిక అలా కాదు. అందరికీ అందుబాటులో అద్భుతమైన జ్ఞానసంపద అందిపుచ్చుకునేంతగా చేరువయింది. యిక మిగిలింది మన స్వల్ప ప్రయత్నమేనంటూ ఎంతో ఆతృతతో యీ మహాసమాచారాన్ని, రహస్యమయ అమృతాంశాన్ని వెలుగులోకి తెస్తున్నారు. దీన్ని అత్యంత శ్రద్ధగా అధ్యయనం చేయుండని మనల్ని ప్రాధేయపడి అడుగుతున్నారు.**



కొన్ని లక్షల సంవత్సరాల క్రితం ఓ మరపురాని సంఘటన జరిగింది. ఆనాడు ఈ. తెలివిగల మానవుడే ఓ తెలివి తక్కువ కోరిక కోరాడు. (నిజానికలా ఇప్పటికీ జరుగుతోంది. అది వేరు సంగతి.) మనిషి మనసులోని సంకుచితత్వం వల్ల స్వేచ్ఛ కావాలని కోరుకున్నాడు. ముక్తి – మోక్షం అంటూ ఇప్పుడు మనం వాడుతున్న మాటలే అప్పటి మనిషీ వాడాడు. 'దానివల్ల బాధ్యతారహితమైనటువంటి పరిస్థితులేర్పడతాయి. నియమరహితమైనటువంటి ఆ కోరిక వల్ల అసంతులనం ఏర్పడుతుంది. ఈ సంపూర్ణ సృష్టిలో మీరు కోరుకుంటోన్న స్వేచ్ఛ 84 లక్షల జీవరాశుల్లో దేనికీ లేదు. అంతే కాదు. ఖనిజ జగత్తులోని ఏ ఖనిజానికీ, వృక్ష జగత్తులోని ఏ చెట్టుకూ, జంతు జగత్తులోని ఏ పశువుకూ కూడా లేని స్వేచ్ఛను మీరు కోరుకోవడం సరికాద'ని గురువులు పరిపరి విధాల తెలియజెప్పారు. యింకా యిలా చెప్పారు.

మనిషికంటే క్రింది స్థాయిలో ఉన్నవాటికే కాకుండా పై స్థాయిలో ఉన్న దేవతాశక్తులకు కూడా స్వేచ్ఛ అనేది లేనేలేదు. ఓ నిర్దిష్ట నియమానుసారం ప్రవర్తించాల్సిందే. అలాగ జీవించాల్సిందే. ఏయే పరిస్థితుల్లో ఏయే విధంగా ప్రవర్తించాలో సరిగ్గా అలానే ప్రవర్తించి తీరాలి తప్ప ఈ సృష్టిలో స్వేచ్ఛ అనేది లేనే లేదు. అలాంటి వికృతమైన కోరిక కోరడం సమంజసం కాద'న్నారు. 'ప్రకృతి విరుద్ధం' అన్నారు. 'ప్రమాదకర హేతువ'న్నారు. ఆఖరికి 'అది నాశనానికి దారి తీసే అత్యంత ప్రమాదకరమైన కోరిక. మీరు దాన్ని కోరుకోకండ"ని పరిపరి విధాల గురువులంతా నచ్చజెప్పారు.

అప్పటి మనిషి ససేమిరా అన్నాడు. 'స్వేచ్ఛ కావల్సిందే' అని కోరుకున్న ఆ కోరికను తీవ్రతరం చేసుకున్నాడు. దానికై తపించాడు. తపస్సు చేశాడు. మొండికెత్తాడు. మొరపెట్టుకున్నాడు. విసిగించాడు. విసుగెత్తక పదే పదే అదే అడిగాడు. చివరికి వీడి ప్రయాస ఫలించింది. స్వేచ్ఛ అని వీడుకోరుకుంటున్నది ఎట్టకేలకు లభించింది. దాని ప్రభావం వల్ల అప్పట్నించి ఇప్పటికీ మనిషి మనిషిలా ఉండలేకపోతున్నాడు.

ఆఖరికి ఖనిజాలలో ఇనుము ఇనుములానే ప్రవర్తిస్తుంది. బంగారం బంగారంలానే ప్రవర్తిస్తుంది దానికి నచ్చినా నచ్చకపోయినా. ఐతే మనిషో... కోపంలో పశువులా ప్రవర్తిస్తాడు. ఆనందంలో ఒకలా ప్రవర్తిస్తాడు. ఏదైనా ఆదర్శానికి లొంగినపుడు ఇంకోలా ప్రవర్తిస్తాడు. ఏ మర్రిచెట్టో మరో మామిడి చెట్టులాగా పూత పూస్తాను, కాయనిస్తాను అని తన ఇష్టానికి ప్రవర్తించదు. మరి మనిషో... ఓ పిచ్చి కోరిక కోరి సుమారు కోటి 84 లక్షల ఏళ్ళ క్రితం స్వేచ్ఛకోసం వెంపర్లాడి, ఏడ్చిపోతూ ఎలాగొలా దాన్ని సాధించాడు. దాని తర్వాతి కాలంలో **దాని ప్రభావం వల్ల గురువుల పట్ల నిర్లక్ష్య వైఖరితో ప్రవర్తించసాగాడు.** దాంతో మనిషికి మొత్తం గురుపరంపర క్రమక్రమంగా దూరమౌతూ వచ్చింది. "ఓ మనిషీ ! నీవు కోరుకున్న యీ స్వేచ్ఛ అనే కోరిక ఎప్పటికోప్పటికి నీకు హానికరంగా తయారవుతుంది. ఇప్పటి యీ చిన్ని నిప్పురవ్వే క్రమంగా నిప్పు కణికై, పొగలు గ్రక్కుతూ అక్కడక్కడా మంటలు రేపుతూ సెగలై చిమ్ముతూ నీవు భరించలేనంతగా తయారవుతుంది. అప్పుడు నీవు ఖచ్చితంగా మా కోసం చూస్తావు, అంతటా వెతుకుతావు. గట్టిగా పిలుస్తావు. అప్పటికే నీవు ఎన్నో జటిల సమస్యల్లో బాగా ఇరుక్కుపోయి ఉంటావు. మోహాలు, బంధాలు, బంధుత్వాలు అనే ఉచ్చులో కూరుకుపోయి వుంటావు. అప్పుడు ఆర్తితో అరుస్తావు. చుట్టూ వెతుకుతావు. మా కోసం తీవ్రంగా తపిస్తావు. అప్పుడు వస్తాంలే" అని వారంతా వెళ్ళిపోయారు. గీతలో గీతాచార్యుడు కూడా దీని గురించే చెప్పాడు.

**శ్లో॥ యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।**
**అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం ॥** (గీత 4 అ. 7వ శ్లో॥)

ఐతే ఇక్కడ ఓ చిత్ర విచిత్రమైనటువంటి మార్పు జరిగింది. దీనిని మనం చక్కగ అర్థం చేసుకుని మన తోటివారికీ, సాటివారికీ త్వరత్వరగా అందించగలిగితే ఋషుల ఆవేదనలో మనమూ భాగం పంచుకున్నట్లవుతుందని మరీ మరీ తెలియజేయబడుతోంది.

కర్మ సిద్ధాంతం ప్రకారం మనిషి చస్తూ బతుకుతూ – పుడుతూ గిడుతూ – ముందుకు వెనక్కు వస్తూ పోతూ ఉన్నాడు. పైకి పాకుతున్నాడు, కిందికి



జారుతున్నాడు. నానా అవస్థలు పడుతున్నాడు. అదలా ఉంచితే ఖనిజ వృక్ష జంతు జగత్తులలో ఉన్నటువంటి ప్రతి కణంలో చక్కటి క్రమబద్ధమైనటువంటి నియమ పాలన జరుగుతూ ప్రతి అణువణువూ ముందుకు సాగిపోతూ సాగిపోతూ పరిణామక్రమంలో ముందుముందుకు వచ్చేశాయి. అటు దేవతాశక్తులు కూడా మనిషికంటే పై స్థాయిలో ఉంటూ పరిణామక్రమాన్ని గబగబా పూర్తి చేసేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో యీ మనిషి స్వేచ్ఛ అనే అత్యంత ప్రమాదకరమైన ఆయుధంతో ఖనిజ జగత్తుకి ముప్పు తెచ్చాడు: వృక్షజగత్తుకు ముప్పు తెచ్చాడు. జంతు జగత్తుకు ముప్పు తెచ్చాడు. భూమి లోపలి ఖనిజాలన్నీ తవ్వేశాడు. భూమి పై ఉన్న అడవులన్నీ నరికేశాడు. భూమిని డొల్ల చేశాడు. అడవుల్ని శూన్యం చేశాడు. జంతువుల్ని వధించాడు. 84 లక్షల జీవరాశుల్లో తనూ ఒక జీవరాశిననీ, **తనుకూడ ఒక జీవరాశిని మాత్రమేననీ,** మిగతా 83 లక్షల 99 వేల 999 జీవరాశులు తన మాదిరిగానే జీవించాలనుకుంటాయనీ, వాటికీ ఆహారము, నిద్ర, అభయము, కాస్తంత స్వేచ్ఛ ఉండాలనే సహజమైన కోరిక వాటిక్కూడా ఉంటుందనీ యీ స్వేచ్ఛాయుత మనిషికి తట్టలేదు.

గీతలో గీతాచార్యుడు చెప్పినట్టు

**శ్లో॥ సహయజ్ఞా ప్రజా సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః**
**అనేన ప్రసవిష్యధ్వం ఏషవో2 స్త్విష్ట కామధుక్** (గీత అ॥ 3. శ్లో॥ 10)

"మనిషితో పాటు భగవంతుడు యజ్ఞాన్ని కూడా సృష్టించాడు. యజ్ఞం ద్వారా దేవతలకు ఆహారం అందించి వారిని సంతృప్తిపరచి, నీ సమస్త కోరికలూ నెరవేర్చుకుంటూ పరస్పరం ఒకరికొకరు సహకరించుకోండి." అన్న వాక్యాన్ని కూడా విస్మరిస్తూ వస్తున్న మనిషి సొంతం అధోగతి పాలయ్యాడు. యజ్ఞం యొక్క ప్రాధాన్యతే మర్చిపోయాడు. యజ్ఞం ద్వారా మాత్రమే దేవతా శక్తులను ఉపయోగించు కోవచ్చుననే అతి సామాన్యమైన విషయాన్నే మర్చిపోయాడు. ఇలాంటి పరిస్థితుల్లో జగద్గురువుగా తానేం చేయబోతాడో కూడా గీతాచార్యుడు చెప్పాడు.

**శ్లో॥ తానహం ద్విషతః క్రూరాన్సం సారేషు నరాధమాన్ ।**
**క్షిపామ్యజస్రం అశుభానాసురీష్వేవ యోనిషు ॥** (గీత అ॥ 16. శ్లో॥ 19)

ప్రకృతి విరుద్ధంగా ఆలోచించినా, జీవించినా అత్యంతహీనమైన స్థితిలోకి విసిరివేయబడతారని చెప్పాడాయన.

ఈ సందర్భంగా హిమాలయన్ మాస్టర్స్ మనకు కొన్ని రహస్యమయ నగ్నసత్యాలను అందిస్తున్నారు. నిజానికి 1625లోనే మానవజాతి యావత్తూ అంతరించిపోయి ఉండేది. ఈ సంపూర్ణ గురు పరంపరలో అత్యంత ప్రేమస్వరూపులైన ఇద్దరు మహామహుల అవ్యాజ కరుణ, మాటలకందని వారి మాతృ హృదయత వల్ల, యీ మానవజాతి పట్ల ఏ మూలలో వారికున్న సానుభూతో లేక విశ్వాసమో ఆ ఇద్దరు గురువుల యొక్క సంపూర్ణ బాధ్యత ఇంకా ఇప్పటికి కూడా మనల్నిలా ఉంచింది. ఆనాటి నుంచి ప్రతి వంద సంవత్సరాలకూ యీ పృథ్వి గ్రహం మీద వారెన్నో చిత్ర విచిత్రమైన మార్పులు తెస్తున్నారు. అంతేకాదు ఎన్నో ప్రాకృతికమైన రహస్యాల్ని విడుదల చేస్తున్నారు. 1625 - 1725 - 1825 - 1925 యిలా ప్రతీ 100 సం॥కు వైజ్ఞానిక రంగంలో, రాజకీయరంగంలో, ఆర్థిక రంగంలో అలానే యింకా మిగతా రంగాల్లో కూడా అత్యద్భుతమైన, మరింత ఆశ్చర్యకరమైన మార్పులు, చిత్ర విచిత్రమైన సంఘటనలు జరుపుకుంటూ వస్తున్నారు. ఆయా సంవత్సరాల్లో ఎన్నెన్ని వింతలూ విశేషాలూ జరిగాయో చరిత్రకారులకు మనకంటే బాగా తెలుస్తుంది. అయితే వారికి అవి ఎందుకు అలా జరుగుతున్నాయో, ఎవరి ప్రేరణ వల్ల అలా సంభవిస్తున్నాయో మాత్రం తెలీదు. (ఆసక్తి ఉన్నవారు అందుబాటులో వున్న వారినడిగి తెల్సుకోవచ్చు.)

అలాగే ఇక రాబోయే 2025వ సం॥లో జరుగబోయే చిత్ర విచిత్రమైన సంఘటనలు మహా మేధావులు కూడా ఊహించలేరన్నారు. మొత్తం పృథ్వీగ్రహ చరిత్రలోనే పరమాద్భుతమైన మార్పులు చోటుచేసుకోబోతున్నాయన్నారు. '21వ శతాబ్దం - ఉజ్వల భవిష్యత్ అని ఎలుగెత్తి చాటండి' అన్నారు. పృథ్వి మీద స్వర్గం ఏర్పడబోతుందన్నారు. ఇలాంటివన్నీ తెలుసుకున్నాక 'ఓహో ఐతే ఇంకేం' అని చంకలెగరేయడం కాదు చేయవలసింది' అన్నారు. 'పై విషయాల్ని చక్కగా లోతుగా ఆలోచించాల్సి ఉన్నది.' అన్నారు. ఉదాహరణకి భూమ్మీద స్వర్గం ఏర్పడబోతోందంటే సాధారణంగా 'ఓహో ఐతే ఇహనేం...' అనుకుంటాం. కాని కాస్త దీన్ని లోతుగా అవగాహన చేసుకోవాలి. రాబోయే రోజుల్లో భూమ్మీద మనుషులుండబోరు. ఉన్న మనుషులే దేవతలుగా తీర్చిదిద్దబడబోతున్నారు. అక్కడక్కడ కొందరు మనుష్యులు మనుష్యులుగా ప్రవర్తించకపోయినా లేక దేవతలుగా తీర్చిదిద్దబడేందుకు అయిష్టత చూపించినా, అర్హత కోల్పోయినా యీ భూమ్మీద మనుగడ సాగించేందుకు అలాంటివారు అవకాశం పోగొట్టుకుంటారని తెలియజేయబడింది. జంతూనాం నరజన్మ దుర్లభం అని కదా ఆర్యోక్తి. 'జంతువుల్లో ఉన్నతస్థాయికి చెందిన యీ జీవి 'మనిషిని' అని చెప్పుకుంటున్నాడు. ఇతనిలో జంతుత్వ లక్షణాలే ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి తప్ప మానవత్వపు ఛాయలు ఇంకా ఉదయించ లేదనిపిస్తోందంటూ ఆవేదనగా తెలియజేయబడుతోంది' అని కూడా అన్నారు.



ఈ సందర్భంగా పరమపూజ్య గురుదేవులు శ్రీ పండిత శ్రీశ్రీరామశర్మ ఆచార్యులు మనల్ని ఉద్దేశ్యించి కళ్ళనీళ్ళ పర్యంతంగా ప్రాధేయపడి వేడుకుంటున్న మహాసత్యాలను ఒక్క క్షణం గుర్తు చేసుకుందాం. సాధారణంగా మనిషే గురువుల వెంట, భగవంతుని వెంటపడుతూ 'నాకదికావాలి ! ఇది కావాలి !' అని అడుగుతుంటాడు. ఐతే ఇప్పుడు అది తిరగబడింది. 'ఓ మనిషీ ! ఈ స్వర్ణిమకాలం యొక్క ప్రభావం చేత భగవంతుడే నీ వెంట పడుతూ యీ అపూర్వ అవకాశాన్ని జారవిడుచుకోక'ని అభ్యర్థిస్తున్నాడు. 'ఓ మనిషీ ! గతంలో నీవెలాంటి వాడవో మా పరిగణనలోకి తీసుకోబడదు. నీవెంతటి హీనుడవైనా అయి ఉండవచ్చు. ఇప్పుడు కేవలం నీ మానసిక స్థితిని బట్టి నీవు మనీషిగా, మహామానవుడుగా, దేవ మానవుడుగా కీర్తింపబడబోతున్నావు. ఇలాంటి అమూల్య అవకాశము గతంలో నీ తాత ముత్తాతలకి కూడా రాలేదు. నీ భాగ్యవశాన ఈ స్వర్ణిమ కాలంలో నీ పుట్టుకవల్ల నీకు సంక్రమించింది. మరి యిలాంటి అమోఘప్రద అవకాశాన్ని కేవలం బద్ధకంతోనో, నిర్లక్ష్యంతోనో జారవిడుచుకోవద్దు. కోట్ల కోట్ల సంవత్సరాలు పశ్చాత్తాపంతో కుమిలిపోతూ గడపొద్దు." అంటూ ఎంతో ఆతృతతో తెలియజేయడం జరిగింది.

ఇంతకుముందు చెప్పుకున్నట్టు యీ మానవజాతి కోరుకున్న స్వేచ్ఛ అనే పిచ్చి కోరిక వల్ల ఓ చిత్రమైన మార్పు మన **శరీరాల్లో సంభవించింది. మన శరీరాలను ఓ అద్భుతమైన వరం వరించింది. నిజానికిది మామూలు మార్పు కాదు** పెద్దపెట్టున మానవ శరీరాలన్నిట్లో జరిగినటువంటి అత్యంత అరుదైన, మరెంతో అపురూపమైన మార్పు ఓ వరదానంగా లభించింది. స్వేచ్ఛను కోరుకున్న మనిషి పరిణామక్రమంలో వెనక్కి ముందుకు డ్యాన్స్ చేస్తున్నాడు సరే. మిగతా ఖనిజాలన్నీ ప్రకృతికి అనుగుణ్యంగా పరిణామ క్రమంలో ముమ్ముందుకు సాగిపోతూ, శుద్ధి చేయబడుతూ, పవిత్రత పొందుతూ వస్తున్నాయి. ఐరన్, కాల్షియం, కార్బన్, జింక్ ఇలా ఎన్నో ఖనిజాలున్నాయి కదా. అవన్నీ మన శరీరంలో కూడా ఉన్నాయి కదా. ప్రతి ఖనిజమూ పవిత్రత పొందటం వల్ల **సహజంగానే క్రమక్రమంగా మన శరీరాలన్నీ అణువణువునా శుద్ధి చేయబడ్డాయి. పవిత్రత పొందాయి.** ఈ విశేషమైన మార్పు ఏ ఒక్క ప్రాంతానికో సంబంధించింది కాదు. ఏ ఆఫ్రికా అడవుల్లోనో లేదా మరో మారుమూలనో ఉన్న ఆటవిక జాతికి సంబంధించిన అనాగరికులైన వారందరి శరీరాలూ కూడా పవిత్రమైపోయాయి. ఆఖరికి హిమాలయాల్లో వేల వేల సం॥ల నుంచి సశరీరంగా ఉన్న అనేకమంది శరీరధారుల యొక్క అందరి శరీరాల్లో యీ మార్పు సంభవించింది. **అంతేకాదు యీ భూమ్మీద ఉన్న ప్రతి అణువు అణువు మార్పు చెందింది.** పంచతత్వాలతో నిర్మింపబడ్డ ఈ మన శరీరాలు ఇక పరమ పవిత్రమైన స్థితికి చేరుకున్నాయి. కాబట్టి ఇక మడి మైలలంటూ సమయాన్ని వృధా చేసుకోకండి.' అంటూ యీ సందర్భంగా ప్రత్యేకంగా తెలియజేయబడుతోంది.

ఈ సందర్భంగా ఈ మహావాక్యాలు చెప్తున్నటువంటి సత్యవాక్పరిపాలకులైన హిమాలయన్ మాస్టర్స్ అనబడే మహోన్నతాత్మలతో నేరుగా సంపర్కం కలిగినటువంటి సమర్థ సద్గురు **శ్రీ మారెళ్ళ శ్రీ రామకృష్ణ** M.Sc., Ph.d. **గారు** యిదంతా చెప్తూ యింకా ఇలా అన్నారు. రష్యన్ యోగిని ఐన మేడమ్ బ్లావెట్స్కీ జ్వాలాకుల్ మహర్షి, శ్రీ అరవిందో పైన పేర్కొన్న మహా సత్యాల్ని చాలా స్పష్టంగా అందించారన్నారు. శ్రీ మాతా భగవతీదేవి, శ్రీ పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్యుల



మానసపుత్రుడైన **శ్రీ మారెళ్ళ శ్రీశ్రీరామకృష్ణ** గురుదేవులు సుమారు పాతికేళ్ళ బట్టీ ఎంతో తపనపడుతూ ఆరాటంగా తెలియజేస్తోందేమంటే **"అమరత్వ విద్య - అది అందరి హక్కు". కుల, మత, జాతి, లింగ, వయో బేధాల్లేకుండా ఈ విద్య నేర్చుకునేందుకు అందరూ అర్హులే.** నిజానికిది పరమపూజ్య గురుదేవుల అనుంగు శిష్యులైన మాస్టర్ మారెళ్ళవారి ఆవేదనాత్మక ప్రకటన ఐనప్పటికీ ఈ భూమ్మీద చావులేని మనిషిని శాంతి, సుఖము, సమృద్ధితో చూడాలన్న హిమాలయన్ మాస్టర్స్ యొక్క కోరిక కూడా అని తెలియజేయబడుతోంది. పై వారి కోరిక త్వరలో తీరబోతోందనీ, మనిషి శాంతిగా, సుఖంగా, ఐశ్వర్యంతో మృత్యువు అనేదే లేకుండా హాయిగా జీవించబోవడం ఇక సంభవమే. సంభవమే. సంభవమేనని తెలియజేయబడింది.

శ్రీ కృష్ణుడు చాలా అందంగా ఉండేవాడు. పసితనం నుంచి చిన్న-పెద్ద, ఆడ – మగ తేడా లేకుండా అందరూ ఆయన పట్ల ఆకర్షితులయ్యేవారు. అనేకమంది మహర్షులు కూడా శ్రీకృష్ణుణ్ణి చూసి సమ్మోహితులయ్యేవారు. దూర్వాస మహర్షికి కూడా ఇలాంటి అనుభవమే జరిగింది. దాంతో ఆ మహర్షికి ఓ ఆలోచన వచ్చింది. 'ఇంతటి ఆకర్షణీయమైన శరీరం కలిగిన ఇతన్ని సశరీరంగా యిలాగే యీ భూమ్మీద శాశ్వతంగా ఉండిపోయేలా చేస్తే బాగుండు' అనిపించింది. సాధారణంగా ధుమధుమలాడుతూ ఉండే దూర్వాసుడు లాంటి మహర్షులకి అలాంటి ఆలోచన వచ్చిందంటే నిజంగా ఆ నల్లనయ్య ఎంత అందంగా ఉండేవాడో ఊహించుకోవచ్చు. వచ్చిన ఆలోచనను ఆచరణలో పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నాలు సాగించాడు దూర్వాసులవారు. చివరికి ఒక అద్భుతమైన ఉపాయం తట్టిందాయనకు. హిమాలయాలనుంచి ఏవో రకరకాల మూలికలూ అవీ తెప్పించాడాయన. అవన్నీ శ్రీకృష్ణుడి భార్యలకు యిచ్చి 'వీటితో ఫలానా విధంగా చేయండీ' అంటూ ఓ లేహ్యాన్ని తయారుచేయించాడు. దూర్వాసుడి ఆజ్ఞను అనుసరించి వారు ఆయన చెప్పినట్టు చేశారు. అప్పుడా మహర్షి 'ఆ లేహ్యాన్ని శ్రీకృష్ణుడి శరీరమంతా పూయండి' అని చెప్పాడు. అలా పూస్తున్నప్పుడు శరీరంలో ఏ భాగాన్నీ వదలకూడదని మరీ మరీ చెప్పి తను అనుకున్నట్లు వాళ్ళచేత అన్నీ

చేయించాడు. అప్పుడు శ్రీకృష్ణుడితో ఓ చిన్న కోరిక కోరాడు. తనను రథం మీద ఎక్కించుకుని ఎండలో నగర వీధుల్లో అలా అలా తిప్పాలని చెప్పాడు. అసలే వంటి నిండా పాయసం పూశారు. బయట తీవ్రమైన ఎండ కాస్తోంది. కష్టమైనదైనప్పటికీ శ్రీకృష్ణుడికి దూర్వాస మహర్షి యొక్క కోరిక తీర్చక తప్పింది కాదు. మహర్షి చెప్పినట్టు నగరంలో నాలుగు వీధులు అలా అలా తిరిగి రాజభవనానికి వచ్చారు. శ్రీకృష్ణుడి వళ్ళంతా చమటలు పట్టింది. 'కృష్ణా ! ఇక నీవు పోయి స్నానం చేసిరా' అని చెప్పాడు మహర్షి. ఆయన స్నానానికెళ్ళాడు. ఆయన అటు వెళ్ళాక శ్రీకృష్ణుని భార్యలనడిగాడు దుర్వాసుడు. "నేను చెప్పినట్టు లేహ్యాన్ని శ్రీకృష్ణుడి వళ్ళంతా పట్టించారా" అని. దానికి వారు "అయ్యా తమరు చెప్పినట్టుగానే చేశాము. ఐతే అరికాళ్ళలో మాత్రం శ్రీకృష్ణులవారు రాయనివ్వలేదు. 'పవిత్రమైన హిమాలయాలనుంచి తెచ్చిన మూలికలతో చేసిన లేహ్యం కాళ్ళకి రాసుకోవచ్చా తప్పుకదా' అని మమ్మల్ని వారించాడు. దాంతో మేము ఆయన మాట కాదనలేకపోయాము." అన్నారు వారు. వారి మాటలకు మహర్షి నిశ్చేష్టుడయ్యాడు. తనెంతో ఆశించినట్టుగా శ్రీకృష్ణుణ్ణి అలాగే సశరీరంగా ఉంచేద్దామనుకున్న అతని కోరిక సఫలం అవకపోవడం వల్ల మహర్షి నిరుత్సాహంగా "యింకా కాలము ఆసన్నమవలేదు" అని దిగులుగా అన్నాడు. మహర్షి అలా ఎందుకు అన్నారో అక్కడి వారికి ఏమీ అర్థమవలేదు.

ఇదొక సంఘటన.

మానవజాతికి అమరత్వాన్ని అందించే శుభగడియలు ఇంకా రాలేదని అప్పుడు ఆ మహర్షి ద్వారా వ్యక్తమైంది. మళ్ళీ మళ్ళీ ఆ ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. శ్రీ రమణ మహర్షి యొక్క ప్రియశిష్యుడైన పాల్‌బ్రంటన్ జీవితంలోకూడా ఇలాంటిదే ఒకసారి జరిగింది. (ద సీక్రెట్ పవర్ ఆఫ్ పిరమిడ్, ప్లైయింగ్ విత్ పిరమిడ్, ఎ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఈజిప్ట్ అనే పుస్తకాల్లో చాలా వివరాలు దొరుకుతాయి.) పాల్‌బ్రంటన్ పిరమిడ్స్ గురించి ఎన్నో రహస్యాలు తెలుసుకున్నాడు. ఓసారి అతనికో విచిత్రమైన ఆలోచన వచ్చింది. ఓ పిరమిడ్‌లోకి వెళ్ళిపోయి ఓ రాత్రంతా అందులో గడిపి రావాలనుకున్నాడు. ప్రభుత్వం యొక్క అనుమతి కూడా



తీసుకున్నాడు. వారు ముందు ఒప్పుకోలేదు. 'ఇంతకుముందు ఇలాగే కొంతమంది ఇలాంటి ప్రయత్నాలే చేసి మతిస్థిమితం కోల్పోయి పిచ్చాసుపత్రి పాలయ్యార'ని వారి ద్వారా తెలుసుకున్న పాల్‌బ్రంటన్ 'తనకలా కాదనీ, ఏది ఏమైనా తన బాధ్యత తానే వహిస్తాననీ, తనెవ్వరికి ఎలాంటి అపవాదు రాకుండా చూసుకుంటాను.' అని చెప్పాక ప్రభుత్వం వారు సరేనన్నారు. మూడు రోజుల పాటు కేవలం తులసి నీళ్ళు మాత్రమే తాగుతూ ఓ మంచి అవగాహనతో పిరమిడ్‌లోకి వెళ్ళాడు పాల్‌బ్రంటన్. పిరమిడ్‌లో కింగ్స్ ఛాంబర్ అని, క్వీన్స్ ఛాంబర్ అని రెండుంటాయి. వాటిలో టార్చిలైట్ సాయంతో కింగ్స్ ఛాంబర్‌లోకి ప్రవేశించాడు. టైం గడుస్తోన్న కొద్దీ అతనికి భయమెయ్యసాగింది. అర్ధరాత్రి అయ్యేప్పటికి అతను విపరీతమైన భయానికి లోనయ్యాడు. చచ్చిపోతానేమోనని అతనికనిపించింది. అక్కడొక ఫ్లాట్‌ఫారంలాంటిదివుంటే దానిమీద వెల్లకిలా పడుకున్నాడు. హఠాత్తుగా అయనకి రమణ మహర్షి గుర్తొచ్చారట. సరిగ్గా ఆ సమయంలో రమణ మహర్షి చేసిన సాధనే చేసుకున్నాట్ట. 'నేనెవర్ని' అని ఆలోచిస్తూ అలా ఉండిపోయాడు. సరిగ్గా అర్ధరాత్రి 12 గం.ల గడియారం మోత వినిపించేసరికి మరింత భయమేసిందాయనకు. ఆ క్షణం నుంచీ వాతావరణంలో ఏదో తెలీని మార్పు వచ్చేసింది. చూస్తుండగా చీకటి గుయ్యారంలాంటి ఆ పిరమిడ్‌లో క్రమక్రమంగా వెలుగురేఖలు కమ్ముకున్నాయి. చిన్నగా కళ్ళు తెరచి చూశాడతను. అక్కడొక చిన్న పిరమిడ్‌లోంచి ఓ వ్యక్తి లేచి తనవైపొచ్చాడు, అతనికి ఇంకోవైపున తటాలున ఓ ఈజిప్షియన్ ప్రీస్ట్ ప్రత్యక్షమయ్యాడు. ఇప్పుడు ఇద్దరూ కలసి అతన్ని అడిగార్ట. "ఇక్కడికి ఎందుకొచ్చావ్ ?" అని.

అందుకు పాల్‌బ్రంటన్ "బయట ప్రపంచ యుద్ధాలు జరుగుతున్నాయి. వాతావరణమంతా విషపూరితమైపోయింది. మనుషులంతా రోగాలతో, కష్టాలతో దు:ఖిస్తున్నారు. వాళ్ళంతా శాంతిగా, సుఖంగా జీవించడానికి ఏదైనా మార్గం చూపిస్తారేమోనని అడగడానికొచ్చాను" అన్నాడు.

అందుకు వాళ్ళన్నారు "మార్గం ఎందుకు లేదు. ఉంది. అన్నీ వివరంగా చెప్తాం మాతో రాగలరా ?"

'ఓ రాగలన'న్నాడు పాల్ బ్రంటన్.

"ఐతే ఓ కండిషన్ ! నువ్వెట్టి పరిస్థితుల్లో కూడా వెనక్కి తిరిగి చూడకూడదు" అన్నారు వాళ్ళు.

"సరే" అని బయల్దేరాడు పాల్‌బ్రంటన్ వాళ్ళతో.

అలా వాళ్ళ వెనక వెళ్తున్న ఇతనికి శరీరం చాలా తేలికగా ఉందనిపించింది. అది అతని స్థూల శరీరం కాదని, తను అలా వాళ్ళతో పాటు వేగంగా తన సూక్ష్మ శరీరంతో కదులుతున్నట్లు తెలుస్తోంది. అలా చాలాదూరం నడిచివెళ్ళారు. ఎదురుగుండా గోడలో, రాళ్ళో అడ్డం వచ్చినా అలా వాటిలోంచి వాళ్ళు నడుచుకుంటూ వెళ్తున్నట్టుగానే పాల్‌బ్రంటన్ కూడా వాళ్ళతోపాటు సునాయాసంగా గోడల్లోంచీ, వాటిలోంచి వెళ్ళిపోతున్నాడు. అలా వెళ్తున్నవాళ్లు ఓ సొరంగ మార్గంలో ప్రవేశించారు. ఆ మార్గం అత్యంత సుందరంగా ఉంది. అక్కడి వాతావరణం. మరెంతో అద్భుతంగా, హాయిగా అనిపించింది. "ఇంతకీ తనను ఎక్కడికి తీసు కెళ్తున్నారు ?" అన్న ఆలోచన ఒకసారి మనసులో మెదిలింది. ఆలోచన బలపడింది. ఒక్కసారి చుట్టూ చూడాలనిపించింది. "ఈ ప్రదేశం చాలా వింతగా ఉందే" అంటూ ఆశ్చర్యంగా గబుక్కున వెనక్కి తిరిగి చూశాడు. అంతే ఉన్నట్టుండి ఆ క్షణంలోనే పాల్‌బ్రంటన్ ఇంతకుముందు పడుకున్న ప్లాట్‌ఫాం మీదకే తిరిగి చేరుకున్నాడు. తన సూక్ష్మశరీరం మాయమైపోయింది. స్థూలశరీరంతో తను ఇంతకు ముందులాగా ఆ పిరమిడ్‌లో ఉన్న ప్లాట్‌ఫాం మీద అలా పడుకుని ఉన్నాడు. అప్పుడీ మాటలు అతనికి వినిపించాయి' "**ద టైం హాజ్ నాట్ యట్ కమ్**" వారి గొంతులోని ఆవేదనను గుర్తించాడు పాల్‌బ్రంటన్. మనుషుల యొక్క కష్టాలు, రోగాలు, బాధలు, దు:ఖాలు, అశాంతి దూరంచేయగలిగే సమయం అప్పటికింకా రాలేదని వారి భావనలోని వ్యధను గుర్తించాడాయన.

**ఐతే ! . . .**

ఇదంతా గురుదేవులు ఎందుకు చెప్తున్నారంటే **అప్పుడు రాని ఆ విశేష సమయం ఇప్పుడు వచ్చింది.** వాతావరణంలో మార్పు వస్తోంది. అంధకారంలోంచి వెలుగురేఖలొస్తున్నాయి. రోగాల్లేని, ముసలితనంలేని, అసలు మృత్యువేరాని ఓ అద్భుతమైన వరాన్ని మనుషులు సాధించగలిగారు. సాధకులు వాళ్ళ యొక్క



సాధనా బలంతో అసంభవాలను సంభవాలుగా చేసుకోగలిగే శక్తిని సొంతం చేసుకోగల్గుతున్నారు. మనిషికి రోగాలు కలిగించేది రుద్ర గ్రంథి. ముసలితనం కలిగించేది విష్ణుగ్రంథి. కొత్త జన్మ కావాలనుకునేది బ్రహ్మగ్రంథి. యీ గ్రంధి భేదనం జరగాలి. నేడు ఈ విశేషకాల ప్రభావం చేత మనుష్యులు ఈ మూడు ముళ్ళనూ తెంచేసుకోగలిగే స్థాయికి ఎదిగారు. ఇది వారు అందించదలచిన అత్యంత మహాగొప్ప శుభవార్త.

కొన్ని ఆశ్చర్యకరమైన యదార్థాలు తెలియజేస్తూ దివ్యాత్మలు 'ఓ మనిషీ నీవ్వ కోరుకోకుండా ఏ కష్టమూ రాదు. రోగమూ రాదు. అంతెందుకు అసలు మృత్యువే లేని నీవ్వ చావ్వ కోరుకుంటున్నావు కాబట్టే మళ్ళీ మళ్ళీ పుడుతూగిడుతూ చక్రబంధంలో ఇరుక్కుపోయావ్వ. ఈ మహాసత్యాన్ని ఓ మనిషీ నీవ్వ సక్రమంగా అవగాహన చేసుకో." అంటూ పేర్కొన్నారు.

దీన్నే జ్వాలాకుల్ మహర్షి సమర్థిస్తూ 'సహజంగా మనిషికి మృత్యువు లేదు, రాదు. చనిపోవడానికి అలవాటుపడి చస్తున్నాడుగానీ నిజానికతడు అమరుడే' అన్నాడు. గౌతమబుద్ధుడు కూడా దీన్ని యింకా ఎంతో స్పష్టంగా వివరించాడు. ఓసారి అతని సోదరుడు ఆనందుడితో కలిసి దగ్గరలో వున్న ఓ గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యంలో ఆనందుడు ఓ మొక్క దగ్గరికెళ్ళి దాన్ని పెకిలించేందుకు ఆ మొక్క మొదట్లో చెయ్యేసి 'అన్నా ! అందరికీ అన్నీ చెప్తుంటావు కదా ! దీని గురించి కాస్త చెప్పు. ఈ మొక్క భవిష్యత్తేంటి ? బతుకుతుందా ? చస్తుందా ? స్పష్టంగా చెప్పు' అన్నాడు. అందుకు గౌతముడు చిరునవ్వు నవ్వుతూ 'ఆ మొక్కకు బతకాలి అనివుంటే ఏ శక్తీ దాన్ని చంపలేదు. ఇది ప్రకృతి నియమం' అన్నాడు. వెంటనే ఆనందుడు ఆ మొక్కను వేళ్ళతోసహా పీకి అవతలపారేశాడు. పారేశాక అదోలా నవ్వుతూ చేతులు దులుపుకుంటూ అన్నగారిని అనుసరించాడు. వెళ్ళాల్సినచోటికి వెళ్ళి ఆ గ్రామంలో పనిచూసుకొని అదే తోవలో తిరిగివస్తూ అంతకుముందు పీకేసిన మొక్క ఎక్కడకు విసిరివేయబడిందో దానివైపు చేయి చూపించాడు బుద్ధుడు. ఆనందుడికి ఆశ్చర్యం వేసింది. కూకటివేళ్ళతో సహా

పెకిలించి పారేసినా ఆ మొక్క చావలేదు. పడినచోటనే వేళ్ళూనుకొని తిరిగి చిగురించసాగింది.

ఆ మొక్కకు బతకాలనుంది కాబట్టి పీకి అవతల పారేసినా చావలేదు. మనలో చాలామందికి ఒక సందేహం వస్తుంది. మనిషి చనిపోవడం చూస్తూనే వున్నాం. అయితే ఋషులు చెప్పినట్టు చావాలని ఎవరు కోరుకుంటారు ? అన్ని భయాల్లోకి విపరీతమైన భయం మృత్యుభయం. కోరికోరి ఎవరైనా దాన్ని ఆహ్వానిస్తారా? మనిషి ఆరోగ్యంగా వున్నప్పుడు ఎంత తేలిగ్గా వుంటాడో రోగంతో బాధపడుతున్నప్పుడు క్షణమొక యుగంగా గడుపుతుంటాడు. ఎవరైనా త్వరగా రోగం తగ్గితే బాగుండనుకుంటారుగానీ ఏ ఆరోగ్యవంతుడైనా రోగం కావాలని కోరుకుంటాడా ? కష్టాలు కావాలనికోరుకుంటాడా ? యీ విషయంలో ఋషులు అబద్ధం చెప్తున్నారనిపిస్తుంది. కానీ అలా ఎన్నటికీ జరుగదు. సత్యవాక్పరిపాలకులైన ఋషులకు అబద్ధమాడడం చేతకాదు. ఖచ్చితంగా నీవ్వు కోరుకోకుండా ఏదీ రాదు అని ఋషుల యొక్క ఘోషగా తెలియజేయబడుతోంది.

జీసస్ క్రైస్ట్ శరీరం వదిలేశాక మరుజన్మలో ఎడ్గర్‌కేసీగా జన్మించినపుడు మన భారతీయ ఋషులు చెప్పిన కర్మ సిద్ధాంతాన్ని సమర్థిస్తూ అనేక రహస్యాల్ని బయటపెట్టాడాయన. అనేక మందికి వారి వారి పూర్వ జన్మల్ని తెలియపరుస్తూ రకరకాల వ్యాధుల్నీ, బాధల్నీ తొలగించేవాడు. ఆ సమయంలో ఒక విచిత్రమైన పక్షవాత వ్యాధితో బాధపడుతున్న ఒకామెను కేసీ దగ్గరకు తెచ్చారు. ఆ రోగిని పరిశీలించి ఎడ్గర్‌కేసీ 'తల్లీ నీవు నీ పూర్వజన్మలలో చేసుకున్న పాపాల వల్ల ఈ వ్యాధి నీకు రాలేదు. ఈ జన్మలోనో గత జన్మలోనో నీవు కోరుకొని వున్నావు కాబట్టి, నీ కోరిక మేర ఈ వ్యాధి వచ్చింది. కాబట్టి దీన్ని నీవు అక్కరలేదనుకో. వదిలించుకోవాలి అనుకో. పోగొట్టుకోవాలి అనుకో. అంతే తప్ప ఎవరూ ఏమీ చేయలేరు" అని స్పష్టంగా చెప్పాడాయన. దాంతో ఆ రోగికి ఎడ్గర్‌కేసీ మీద విపరీతమైన కోపం వచ్చింది. "మతి వుండే మాట్లాడుతున్నావా ? నీవు మాట్లాడుతున్నది నీకు తెలుస్తోందా ? ఎవరైనా రోగం కావాలని కోరుకుంటారా? ...ందులో నాకు వచ్చిన వ్యాధి చాలా అరుదైందని చెప్తున్నారు. అలాంటి



భయంకరమైన వ్యాధిని నేను కావాలని కోరుకుంటానా?" అంటూ చెడామడా తిట్టిపోసింది. అలా నిష్టూరంగా మాట్లాడుతూ అక్కడినించి వెళ్ళబోయింది. అప్పుడు దివ్యాత్మ స్వరూపుడైన ఎడ్గర్ కేసీ "అమ్మా ! శాంతించు ! నేనన్నదానిలో ఒక్క అక్షరం కూడా అసత్యం లేదు. నీకు వాస్తవం తెలీకపోవడం వల్ల ఇలా బాధపడుతూ మాట్లాడుతున్నావు. సరే నీకు ఈ విషయం పట్ల విశ్వాసం కలిగేందుకు నేనో పనిచేస్తా. ఈ రోగాన్ని ఓ వారంపాటు నేను తీసుకుంటా ! కానీ ఈ లోపుగానే నీవు తిరిగి ఆ వ్యాధిని నా దగ్గరనుంచి లాగేసుకుంటావు. నువ్వే అనుభవించేందుకు సిద్ధమవుతావు" అన్నాడాయన.

ఇదేదో బాగుందనిపించి సరేనందామె. క్షణాల్లో ఆ వ్యాధి ఆమె శరీరంలోంచి మాయమైపోయింది. దాంతో హుషారుగా తిరిగెళ్ళిపోయిందామె. అప్పుడు కేసిగారి పక్కనే వున్న ఓ అనుచరుడు "ఆమె వ్యాధిని తమరు పుచ్చుకొని బాధపడుతుండడం చూడలేన"ని చెప్పాడు. అందుకు ఎడ్గర్‌కేసి చిరునవ్వు నవ్వుతూ "మరేం పర్వాలేదయ్యా ! వారం రోజులని నేను ఎక్కువ సమయం చెప్పాను. ఈలోగానే ఆమె యీ రోగాన్ని తిరిగి ఆహ్వానిస్తుంది. ఆమెకి ఆ మహాసత్యాన్ని తెలియజేసేందుకు ఓ నాలుగు రోజులు శారీరకంగా బాధపడితే మాత్రం ఏముంది" అంటూ తేల్చేశాడాయన. సరిగ్గా ఆయనన్నట్టు నాలుగు రోజుల్లో ఈయనకి వ్యాధి నయమైంది. తిరిగి ఆమెకే అంటుకుంది. ఐదో రోజు మళ్ళీ ఆ రోగిని కొందరు మోసుకొచ్చారు 'రోగం మళ్ళీ తిరగబెట్టింద'ంటూ.

నిజానికి జరిగిందేంటంటే ఆమె హాయిగా ఆరోగ్యంగా వుంటూ, కావాల్సింది తింటూవుండగా ఓ రోజు ఏదో అవసరమై అలవాటు చొప్పున తనకింతకు ముందు రోగిగా వున్నప్పుడు సపర్యలు చేసినవారిని పిలించింది. అప్పుడు వాళ్ళెవరూ పలకలేదు. దాంతో ఆమెకి బాగా కోపమొచ్చింది. అలా ఆమెకు కోపం వచ్చి పనివాళ్ళను, అందర్నీ చెడామడా తిట్టిపోసింది 'రోగిష్టి దాన్నిలా వదిలేసి యీ వెధవ పనివాళ్ళంతా ఎటో ఉడాయించారు. ఆ రోగం వున్నప్పుడే నయంగా వుండేది. దరిద్రపుగొట్టు వెధవలు' అని తిట్టసాగింది. రోగంతో బాధపడుతున్నప్పుడు మూలుగుతూ పనివాళ్ళను, సపర్యలు చేసేవాళ్ళని ఎలా కీచుగొంతుతో నీరసంగా

పిలిచేదో అలా నటించేందుకు ప్రయత్నించింది. అంతే ఆమె చేసింది. ఆ నటనే నిజమైంది. ఆమెను వదలిన ఆ పాత రోగమే తిరిగి ఆమెను చేరింది.

అతి పురాతన కాలం నుంచి భారతదేశానికి ఓ ప్రత్యేక స్థానముంది. మన భారతీయ ఋషులు భౌతిక జగత్తు కన్నా కూడా అంతర్జగత్తుకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తూ వచ్చారు. అంతర్ యాత్ర యొక్క విశిష్టత తెల్సుకుని అంతర్ముఖం అవడానికి విశేష ప్రయత్నాలు చేశారు. వారి అంతర్యాత్రలో అనేక రహస్యాలను శోధించారు. వారి శోధనా ఫలితాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచానికందిస్తూ వచ్చారు. నేడు ప్రపంచంలోని ఏ ఆధ్యాత్మిక సంస్థలోనైనా వారు నేర్పదలుచుకున్నది మూడే మూడు విషయాలకు సంబంధించినదై ఉంటుంది. 1. రోగాలు రొష్టులు లేనటువంటి జీవితం ఎలా జీవించాలో నేర్పిస్తారు. 2. ముసలితనం యొక్క బారిన పడకుండా ఎప్పుడూ యువక రక్తంతో ఉత్సాహంగా ఉరకలు వేస్తూ జీవించడం ఎలాగో నేర్పిస్తారు. 3. మృత్యువంటే భయంలేకుండా, అసలు మృత్యువే రాకుండా ఆత్మవలె జీవించడం ఎలాగో నేర్పిస్తారు. నేడు ప్రపంచంలో ఉన్న 300 మతాలకు సంబంధించిన ఏ ఆధ్యాత్మిక సంస్థలోనైనా పై మూడింటిలో ఏదైనా ఒకదాన్నో లేక ఏ రెండింటినో లేదా మూడింటినో నేర్పేందుకే ప్రయత్నాలు జరుగుతుంటాయి. పూర్వకాలపు ఋషి పరంపరకు పరాకాష్టగా నిలిచిన దధీచి మహర్షి నుంచి, నేడు మన మధ్య జీవించి ఉన్న అనేకమంది సమర్థ సద్గురువుల వరకు వారి లక్ష్యము ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భూమ్మీద స్వర్గాన్ని నిర్మించడం కోసమే. మనిషిని దేవతగా తీర్చిదిద్దేందుకేనని మనకు ఎంత స్పష్టంగా అవగాహన అవుతే మనం అంతగా ముందుకు వెళ్ళగలుగుతాం.

1914-1916 సం॥ల్లో శ్రీ షిరిడీ బాబా మూడు రోజులు తన శరీరాన్ని వదిలేసి ఓ రహస్య సమావేశంలో పాల్గొన్నారు. ఆ మహా సమావేశంలో జరిగిన ప్రధానాంశము గురించి చాలామందికి తెలీదు. మానవజాతికి మృత్యువు రాకుండా ఉండేందుకు అవసరమైన అద్భుత విద్య సంజీవిని విద్య అని చెప్పారు కదా! ఆ విద్య ఆ సందర్భంగా సూక్ష్మ జగత్తులోకి పూర్తిగా దింపివేయబడింది. సరిగ్గా యిలాంటి ప్రయత్నమే భక్త తుకారాం జీవితంలో కూడా జరిగింది. వీటన్నిటి



కంటే ముందే *1861*లో దాదా గురుదేవులు (బాబాజీ (లేదా) సర్వేశ్వరానంద) లాహిరీ మహాశయుని ద్వారా యీ మానవజాతికి అమరత్వసిద్ధినిచ్చేందుకు కావల్సిన ప్రథమ సోపానాలను ఏర్పాటు చేసేశారు. ఇంతకంటే ముందే 1857 మే నెలలో బాబాజీ, లాహిరీమహాశయ, పరమహంస యోగానంద, యుక్తేశ్వరగిరి, మేడమ్ బ్లావెట్స్కీ, మాస్టర్ మౌర్య, అరవిందో, మాస్టర్ సి.వి.వి. ప్రభాకరశాస్త్రిగారు, మాస్టర్ ఇ.కె., షిర్డిసాయి, సత్యసాయి వారి వారి సమూహాలతో, పృథ్వి మీద **అందరికీ అమరత్వాన్ని అందుకునే హక్కుంది** అని నిర్ద్వందంగా ప్రకటించారు. అమరత్వ సిద్ధికి కావల్సిన మానసిక స్థితి కోసం అందరూ ప్రయత్నించవచ్చనీ, అందుకు అందరూ అర్హులేనని, అడిగినవారందరికీ ఆ విద్యను అందించేందుకు వారంతా తమ తమ మహాసంకల్పాన్ని తీసుకున్నారు. (ఆ సందర్భంగా వార్తాపత్రిక 'ది హిందూలో చనిపోకుండా ఉండదల్చినవారు ఎలా క్రింది నెంబర్లలో సంప్రదించగలరు' అంటూ కొన్ని ఫోన్ నెంబర్లు కూడ పేపర్ ప్రకటన ద్వారా అందించడం జరిగింది. ఇది మనలో చాలామందికి గుర్తుండే వుంటుంది.)

'సరిగ్గా అదే సంవత్సరం భారతీయ స్వాతంత్ర్య సంగ్రామానికి ప్రారంభ సన్నాహాలు జరిగాయి. **దాని తర్వాత జరిగినటువంటి యుద్ధాలన్నీ భూమ్మీద అమరత్వాన్ని తీసుకురావడానికి పరమ గురువులు ఎంతో ప్రణాళికాబద్ధంగా చేస్తున్న ప్రయత్నాలకు చిహ్నాలే.** 1914 నుంచి 18 వరకు జరిగిన మొదటి ప్రపంచ యుద్ధకాలంలో మానవుల యొక్క స్థూల శరీరాల్లోని పరమాణువుల వికేంద్రీకరణ జరిగింది. **పరమ గురువుల విశేష ప్రయత్నాలకనుగుణంగా అప్పట్నుంచి కొత్త శరీర నిర్మాణాలు జరగడం ప్రారంభమయ్యాయి.** దాని వల్ల నూతన యోగాభ్యాసానికి అనువైన శరీరాలు మానవులకు కల్పించబడ్డాయి. ఈ విషయాలన్నీ ప్రపంచానికి యింకా తెలీనే తెలీదు. **ఒకవేళ ఎక్కడో స్వల్పంగా తెలిసినప్పటికీ వాటిని సమంగా అర్థం చేసుకుని జీర్ణించుకోగలిగే స్థాయి మనలో చాలామందికి లేదు.** అలాంటి పరిస్థితుల్లో 1939-45 వరకు జరిగిన రెండో ప్రపంచ యుద్ధంలో సూక్ష్మ జగత్తులో మానవజాతికి అనుకూలమైన ఎన్నెన్ని అద్భుతాలు జరిగాయో, ఎన్నెన్ని మార్పులొచ్చాయో, దాని ప్రభావం వల్ల స్థూల

జగత్తులో ఏమేమి సంఘటనలు జరిగాయో, వాటిని గురించి మనబోటివారికి ఊహలక్కూడా అందవు. ఎవరైనా మహాత్ములు యిది యిలా ఇందుకు జరిగిందని తెలియజెప్పినా నమ్మశక్యంగా అనిపించేవికావు. ఆశ్చర్యంతోపాటు అభూతకల్పన లేమోననిపించేంతగా ఉంటాయి కూడ' అని చెప్పారు.

సాధనా జగత్తులోనే రారాజు స్థాయిలో గొప్పగా కీర్తించబడ్డ సాధన అమరత్వ సిద్ధి కోసం చేసే సాధన. మన ఉపనిషత్తుల్లో ఒకటైన **కఠోపనిషత్తులో మనిషికి చావులేకుండా ఉండాలంటే ఏం చేయాలో చెప్పారు.** నేడు హిమాలయాల్లోని అఖండ గురుసత్తా యావత్తూ, సిద్ధపురుషులు, యోగులు మనల్ని కోరుకుంటోంది ఏమంటే **"మీరు అమరత్వాన్ని పొందండి"** అని. గీతలో శ్రీకృష్ణాచార్యులు చెప్పినట్టు

శ్లో॥ అజోఽపిస న్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపిసన్ ।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మ మాయయా॥ (గీత 4 అ॥ 6 శ్లో)

యీ అమరత్వసిద్ధి సాధనలో గొప్పదనం ఏమంటే దీన్ని త్వరగా మనం సాధించగలగడమే కాదు. మనం కూడా ఆయనలాగా చెప్పగలుగుతాం.

శ్లో॥ ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమ వ్యయమ్ ।
వివస్వాన్మనవే ప్రాహ మను రిక్ష్వాకవేఽ బ్రవీత్ ॥

శ్లో॥ ఏవం పరంపరా ప్రాప్తమిమం రాజర్షయో విదుః ।
సకాలేనేహ మహతా యోగో నష్టః పరంతప ॥ (4 అ. 1 శ్లో)

5 వేల సం॥ క్రితం శ్రీకృష్ణుడు పార్థునితో చెప్పిన మాటలవి. "నేను సూర్యుడికి యోగవిద్య నేర్పించాను, ఆ సూర్యుణ్ణించి మనువుకు, మనువు నుంచి ఇక్ష్వాకు చక్రవర్తికి, అక్కణ్ణించి ఓ పరంపరగా వస్తోన్న యోగవిద్య నేడు మరుగునపడి మాయమైపోయింది." అని ఎంతో బాధపడ్డారాయన. ఆయన ఆ బాధ అప్పటిది. యీ రోజుది కాదు. 5 వేల ఏండ్ల క్రితం నాటిది. 5 వేల సం॥రాల క్రితం చెదిరిపోయిన ఆ యోగము ఇప్పటికి ఇంకెంత భ్రష్టమైపోవాలో కదా. మరలాంటిది 'యోగ' పేరుతో మనం నేర్చుకుంటోన్న ఈ విద్యలో ఎంత నాణ్యత ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. ఐతే ! గీతాచార్యుడు మనకొక



రహస్యమైన కీలకాన్ని అందించాడు. శ్రీకృష్ణుడు తను నేర్పిన యోగవిద్యను అందుకున్నది యీ ఆకాశంలో కనిపిస్తోన్న మనం రోజూ చూస్తొన్న యీ సూర్యుడే. శ్రీ కృష్ణుడి నుంచి మొట్టమొదట నేర్చుకున్న ఆ విద్యార్థి మనకు రోజూ ఆకాశంలో ప్రత్యక్ష దర్శనమిస్తూనే ఉన్నాడు. మనం నిరభ్యంతరంగా, అత్యంత హాయిగా యోగ విద్యను సూర్యుణ్ణించి నేర్చుకోవచ్చు.

పై విషయాలన్నీ తమ ఉపన్యాసాల్లో మానవజాతికందించిన, **సమర్థ సద్గురువు శ్రీ మారెళ్ళ శ్రీ శ్రీరామకృష్ణ** M.Sc., Ph.d. గారు తరచు చెప్పేదేంటంటే ముప్పై మూడు కోట్ల దేవతల్లో ఏ దేవతాసాధన చేసినా ఆ దేవీ దేవతల యొక్క సాక్షాత్కారం మనకు లభించాలంటే ఎంతో కొంత సమయం తీసుకుంటుంది. అయితే యోగవిద్యను నేర్పించే ఆ సూర్యభగవానుడు మాత్రం ఎప్పుడూ ఆకాశంలోనే ఉంటాడు. తల ఎత్తి చూడటమే ఆలస్యం దర్శనమిస్తాడాయన. మరి అలాంటి ప్రత్యక్షదైవమైన ఆ సూర్యభగవానుడి నుంచి యోగవిద్య **నేర్చుకోవాలంటే అత్యంత సులువైన మార్గం ఒకటి, గాయత్రీ మహామంత్ర జపము. రెండు. సంధ్యావందనం** అనే విషయం మనం నిరంతరం గుర్తుంచుకోవాలి సరే... అదలా ఉంచుదాం.

శ్రీకృష్ణుడితో అర్జునుడు తన సందేహాన్ని యిలా అడిగాడు. "మొదట 'నేను యోగవిద్యను సూర్యభగవానుడికి ఉపదేశించాను' అన్నావుగదా అదెలా సంభవం? నువ్వు నేను ఈ యుగంలో ఈ కాలంలో ఇంచుమించు సమవయస్కులుగానే పుట్టాంగదా ? సూర్యుడికి ఎలా నేర్పావు ? అదెలా సాధ్యం?" అనడిగాడు. అప్పుడు గీతాచార్యుడు ఒక రహస్యాన్ని చెప్పాడు.

**శ్లో॥ బహూనిమే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప ॥** (4అ. 5శ్లో.)

"అర్జునా నువ్వూనేనూ కలిసి అనేక జన్మలు ఎత్తాము. అయితే అవన్నీ నాకు తెలుసు. నీకు తెలీవు" అన్నాడాయన. జన్మజన్మల పరంపర అర్జునుడికి తెలీకపోవడానికి కారణం, కృష్ణుడికి తెలియడానికి కారణం ఏంటో కఠోపనిషత్‌లో

సమాధానం దొరుకుతుంది. కఠోపనిషత్‌లో చెప్పినట్టు అమరత్వసిద్ధి కోసం ప్రయత్నిస్తే చాలా సులభంగా ఆ స్థితికి చేరుకోవచ్చు.

మృత్యువును దాటించే మరొక గొప్ప సాధనం భాగవతం. ఈ భాగవతం అనేది మూడు స్థాయిల్లో ఉన్న వ్యక్తులకు చక్కగా ఉపయోగ పడుతుంది. ముందుగా ఇంద్రియాలకు బానిసై బయటపడలేక రకరకాల అగచాట్లు పడుతోన్న వారిని ఎంతో అద్భుతంగా ఉద్ధరించడమే కాకుండా, క్రమక్రమంగా మృత్యువుని దాటించి, అమరులుగా తీర్చిదిద్దుతుంది. ధుంధుకారి అనే విషయవాసనల్లో చిక్కుకున్న ఒక నీచ మానవుడికి గోకర్ణుడు భాగవతం వినిపించి ముక్తిని ప్రసాదించాడని మనలో చాలామందికి తెలుసు కదా !

రెండోస్థాయి వ్యక్తులుంటారు. ఇంద్రియాల గురించి భౌతిక సుఖాల గురించి పెద్దగా ఇబ్బంది పడరు. వైరాగ్యస్థితిలో అమరత్వ సిద్ధి కోసం ప్రయత్నిస్తుంటారు. అలాంటివారు భాగవత శ్రవణం మీద శ్రద్ధ చూపిస్తే వారి కోరిక ఎంతో త్వరగా నెరవేరుతుంది. శుకమహర్షి పరిక్షిత్ మహారాజుకు భాగవత శ్రవణం చేయించటం వల్ల ఒనగూడిన ఫలితాల గురించి పరిశీలిస్తే పై విషయం మనకర్థమౌతుంది.

ఈ రెండూ కాకుండా 'భక్తి జ్ఞాన వైరాగ్యాలతో సామాన్య జనాలను జాగృతం చేయాలన్నా కూడా భాగవతం వినాల్సిందే' అని సనకసనందనాదులు నారదుడికి భాగవత కథను వినిపించారు. మనుష్యులు లక్ష్యహీనంగా జీవితాలను గడుపుతున్నప్పుడు సైతం దేవర్షినారదుడైనా భాగవతాన్నాశ్రయించాల్సిందేనని ఋజువైంది. భాగవతం యొక్క ప్రాశస్త్యాన్ని, భాగవత శ్రవణం యొక్క అద్భుతమైనటువంటి శక్తిని మనం పూర్తిగా మర్చిపోవడం వల్ల మన జీవితాల్లో అశాంతి, అభద్రత, అభావము, అవివేకము, అయోమయాలు నెలకొన్నాయి. దీన్ని మనం నిరంతరం గుర్తుంచుకోవాలి !

సాధారణంగా పిల్లలు చెప్పిన మాట వినరు. వాళ్ళకు తోచిందేదో చేస్తుంటారు. అల్లరి చిల్లరిగా తిరుగుతుంటారు. అయినా వాళ్ళలో చాలామంది తమ తమ పూర్వజన్మ సంస్కారాల వల్ల అత్యంత భక్తిని కనబరుస్తారు. దేవాలయాలకు వెళ్ళడం,



ప్రదక్షిణలు చేయడం, దీక్షలు తీసుకోవడం లేదా ఇళ్ళలోనే జపాలు, పూజలు చేస్తుండటం లేదా ఏ ఆశ్రమాలకో వెళ్ళి భక్తి ప్రవచనాలు వింటామో, ఏ యజ్ఞ యాగాది క్రతువుల్లో నిర్వహణ బాధ్యతలు తీసుకోవడమో యిలాంటివి చేస్తుంటారు. అలాంటి వారి తల్లిదండ్రులు తమ పిల్లల భక్తి భావన చూసి "ఎంత అదృష్టవంతులో కదా ! ఇంత చిన్న వయస్సులోనే భక్తిమార్గంలో ఉత్సాహం చూపిస్తున్నారు" అని మురిసిపోవడమో, సంతోషపడటమో కాకుండా తల్లిదండ్రులకు ఆ పిల్లలపట్ల ఒకరకమైన భయమేస్తోంది. దిగులుపడుతున్నారు. 'భగవంతుని మీద భక్తి ఉండొచ్చు గానీ అంత చిన్నవయసులో అవసరం లేదు. ఏ ఉద్యోగాలో చేసి రిటైరయ్యాకో అప్పుడు చూసుకోవల్సిన విషయమది. ఇప్పుడు కేవలం ఇంకో ధ్యాస లేకుండా చదువుకుంటూ చదువుకుంటూ అలాగే ఎదిగి పెద్ద పెద్ద చదువులు చదివేసేసి, ఏ ఇంజినీరో, డాక్టరో అయిపోయి, దేశవిదేశాల్లో అత్యాధునిక నాగరిక జీవనం గడుపుతూ గొప్ప గొప్ప ఉద్యోగాలు చేస్తూ బాగా డబ్బు సంపాయించాల'ని అనుకుంటారు. పిల్లలు వరుసగా నాలుగు రోజులు ఏ గుళ్ళో గోపురాలో అని తిరుగుతుంటే వారి తల్లిదండ్రులు ఊరుకోవడం లేదు. వెంటనే హిరణ్యకశిపుడిలా మారిపోతున్నారు. ప్రహ్లాదుణ్ణి కోప్పడ్డట్టుగా ఈ తండ్రి కోప్పడకపోయినా ఇంచుమించు అంత పనీ చేసేస్తున్నారు. ఆధ్యాత్మికత అనేది ఎప్పుడో ఏళ్ళు మీద పడ్డాక, కాళ్ళు చేతులు స్వాధీనం తప్పాక, ఇంద్రియాలు పనిచేయలేని స్థితిలో ఉన్నప్పుడు ఆలోచించేది కాదు. కఠోపనిషత్ మొదటి మూడవ మంత్రంలో దీని గురించే స్పష్టంగా చెప్పబడింది.

3వ మంత్రము :**పీతోదకా జగ్ధతృణా దుగ్ధ దోహా నిరిన్ద్రియా: ।**

**అనన్దా నామ తే లోకా: తాన్ సగచ్ఛతి తా దదత్ ॥** (కఠోపనిషత్)

'నీరు కూడా తాగలేని స్థితిలో ఉన్న ఆవులు, ఆహారం తినలేక అవస్థపడుతోన్న గోవులు, పాలనివ్వలేని ఆవులు, మరణించడానికి సిద్ధంగా ఉన్న ఆవులు. వీటిని దానం ఇచ్చి ఉపయోగమేమిటి ? ఉపనిషత్ కారుని యొక్క భావనేమంటే - చదువులని, ఉద్యోగాల వేటని, ఉద్యోగమని, డబ్బు సంపాదనని నీ ఓపికంతా అయిపోయాక తిండి కూడా తినలేని స్థితిలో, తిన్నా జీర్ణించుకోలేని శరీరంతో, నీ

దగ్గర చిల్లిగవ్వకూడా లేకుండా చేసుకుని, దేవుడికి చెయ్యెత్తి దణ్ణం కూడా పెట్టలేని స్థితిలో ఉన్నప్పుడు నీవు చేసే సాధన వల్ల ఏపాటి ప్రయోజనం వుంటుంది ? అలా కాకుండా అన్ని అవయవాలు, ఇంద్రియాలు సక్రమంగా పనిచేస్తున్నప్పుడే మనల్ని మనం సర్వసమర్పణ చేసుకోగలం. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవడమంటే అదేన'ని దాని భావన.

దీని తర్వాత కఠోపనిషత్‌లో అందించబడిన మరో గొప్ప సూచనేమంటే కర్మ సిద్ధాంతం యొక్క ప్రధాన సూత్రం ప్రకారము మనమేది నాటుకుంటామో సరిగ్గా అదే కోసుకుంటాము. మనమిచ్చేదేదో మంచిదే ఇస్తే మనకూ మంచిదే లభిస్తుంది. ఇతరులకి మనం మంచి చేస్తే మనకి మంచి జరుగుతుంది. పనికిరానిది, సాధారణమైనది ఇచ్చేదాని కన్నా మన దగ్గరున్న వాటిలో అన్నిటికన్నా అత్యంత విలువైనది ఇవ్వగల్గితే అది శ్రేష్టమైన దానము అనిపించుకుంటుంది. ఇంట్లో అడ్డంగా ఉందనో, ఆదాయం పన్ను నుంచి తప్పించుకోవచ్చనో, పదిమందికి తెలిస్తే మంచి పేరొస్తుందనో, కోరికలు తీరడానికో చేసే దానాలు అంత పెద్ద చెప్పుకోదగినవేమీ కాదు. దానాన్ని దానంలా చేయాలి. అసలు ముందు దానం చెయ్యడం మొదలెట్టెయ్యాలి. తర్వాత తర్వాత క్రమంగా శ్రేష్ఠమైన దానం చేసేందుకు ప్రయత్నిద్దాం !

మనమేది నాటుకుంటామో అదే కోసుకుంటామనే సూత్రానికి సంబంధించిన గొప్ప గొప్ప ఉదాహరణలెన్నో వాల్మీకి మహర్షి రామాయణంలో తెలియజేశాడు. ఇక్కడో చిన్న రహస్యాన్ని తెలియజేశాడాయన. కష్టాలందరికి వస్తాయి. కొందరికి పెద్దవి రావచ్చు. కొన్ని చిన్నవనిపించవచ్చు. **మనమెలాంటి కష్టంలో ఉన్నామో అలాంటి కష్టము మన చుట్టుప్రక్కలెవరికైనా ఉంటే అలాంటివారికి సహాయసహకారాలందిస్తే మన కష్టాలు పోతాయి. ఈ రహస్యాన్ని మనకు రామాయణంలో హనుమ తెలియజేశాడు.** ఉదాహరణకి మన ఇళ్ళలో పెళ్ళికాని పిల్లలకు పెళ్ళి అవటం లేదని, సరియైన సంబంధాలు కుదరటం లేదని తల్లిదండ్రులు బెంగ పెట్టుకుంటుడడం మనం చూస్తుంటాం. అలాంటి వారికి సమర్థ సద్గురు దేవులు శ్రీ మారెళ్ళ శ్రీశ్రీరామకృష్ణ M.Sc., Ph.d. గారు ఓ సూచన / సలహా ఇస్తుంటారు. "ఎవరికైతే వివాహం జరగాలనుకుంటున్నారో ఆ పెళ్ళికాని పిల్లల చేత మీరేదైనా పెళ్ళిళ్ళకి వెళ్ళినపుడు ఆ పెళ్ళివారి పెళ్ళిపనుల్లో పూర్తి సహాయ సహకారాలందించండి ! మనస్ఫూర్తిగా వారి పెళ్ళి పనుల్లో వారికి చేతనైన పని అందుకుని చేయించండి! 'మా పిల్లలకు అంత చొరవ, అంత సామర్థ్యం లేదండీ' అని అనుకోక్కర్లేదు. ఏ పనీ చేతకాకపోతే చివరికి ఏ వడ్డన కార్యక్రమంలోనైనా బాధ్యత తీసుకుంటే చాలు. ఆఖరికి భోజనం చేస్తున్న వాళ్ళకి తాగేందుకు మంచి నీళ్ళైనా శ్రద్ధగా అందించి సహకరించండి ! ఎంత వీలైతే అంత ఎక్కువగా చేసేందుకు ప్రయత్నించండి ! శ్రద్ధ చాలా ప్రధానము. ఏదో తేలిక పని తీసుకుని చప్పున ఐపోయేట్టుగా ముగించుకు వచ్చేట్టుగా ఉండటం కాదు. మంచి ఫలితాలుండాలంటే మనస్ఫూర్తిగా వీలయినంత ఎక్కువగా చెయ్యాల్సి ఉంటుంది." అంటుంటారాయన.



"అలాగే మా పిల్లలకి చదువు రావట్లేదండీ అనుకునేవారు అలా దిగులుపడుతూ క్రుంగిపోనవసరం లేదు. బాగా చదువు పట్ల శ్రద్ధ చూపించే విద్యార్థులకెవరికైనా వాళ్ళు బాగా చదువుకునేందుకు మీ సహాయసహకారాలందించేందుకు ప్రయత్నించండి ! చదివించే స్తోమతలేక చదువుకునే పిల్లల చదివేచదువు ఆపేయించి ఇంట్లో ఉంచేసే పరిస్థితులు ఎవరికైనా వస్తే అలాంటి పిల్లల్ని మీ బాధ్యతతో చదివించగల్గితే చాలు. మీ పిల్లలకు, ఆ పిల్లల పిల్లలకు సరస్వతి దేవి యొక్క అనుగ్రహాశీస్సులు పుష్కలంగా ఉంటాయి. మీ తరతరాలు మంచి జ్ఞానవంతులౌతారు. దీనియొక్క ఫలితం ఈ జన్మకే కాదు, జన్మజన్మలవరకూ ఉంటుంది. అలాగే కొంతమంది 'మేము సొంత ఇల్లు ఏర్పాటు చేసుకోలేకపోయామే' అని బాధపడుతుంటారు. అలాంటివారు మీ సమీప బంధువుల్లోనో లేక మీకు దగ్గరగా ఉన్నవాళ్ళో ఇల్లు కట్టుకుంటున్నప్పుడు వారి పని భారంలో మీరు చేతనైన పని చేసి సహకరించండి." అని మాష్టారు చెబుతూంటారు. వాల్మీకి మహర్షి **రామాయణంలో తెలియజేసిన ఈ రహస్యంలో మరో రహస్యమేమంటే మనమెలాంటి కష్టంలో ఉన్నామో సరిగ్గా దానికి పోలినట్టుగా సరిపోయేలాంటి కష్టంతో బాధపడుతున్నవారు మనకు అతి చేరువలోనే ఉండి ఉంటారు.** ఎటొచ్చీ మనం కాస్తంత శ్రద్ధ చూపించి ఓపికతో వాకబు చేస్తే చాలు.

రామాయణంలో ఇచ్చిన ఉదాహరణ ఇలా ఉంది. సీతను ఎవరో ఎత్తుకెళ్ళిపోయారు. ఎటో తీసుకెళ్ళిపోయారు. ఆమె ఎక్కడుందో తెలీదు. ఆమెను వెతుకుతూ తిండీతిప్పల్లేకుండా తమ్ముడితో పాటు కారడవుల్లో రాత్రనకా పగలనకా తిరుగుతున్నాడు శ్రీరాముడు. అప్పుడు హనుమ వీరిని సమీపించి విషయం తెలుసుకుని "ఇక్కడికి దగ్గరలోనే సుగ్రీవుడనే ఒక సర్వసమర్థుడున్నాడు. కాలప్రభావం చేత సరిగ్గా మీలాంటి పరిస్థితే అతనిక్కూడా వచ్చింది. నువ్వాయనకి సహాయంచేస్తే నీకు ఆయన సహాయం చేస్తాడు." అని చెప్పి శ్రీరాముని సుగ్రీవునితో కలిపాడు. మిగతా కథంతా ఆయననుకున్నట్టే జరిగింది.

మనం సుఖంగా ఉండాలనుకుంటే మనం ఏ ఇతర ప్రాణి యొక్క సుఖాన్ని హరించకుండా ఉంటే చాలు. నువ్వెవరినైనా చెడుగా ఒక మాటంటే నిన్ను కూడా ఎవరో ఒకరు మాటలతో బాధపెడతారు. హింస చేయడమే కాదు అసలు ఆలోచనలో కూడా హింస లేకపోతే ప్రహ్లాదుడికి జరిగినట్టే మన జీవితంలో కూడా జరుగుతుంది. మూడు లోకాలనూ జయించినటువంటి పరమక్రూరమైన రాక్షసుడు హిరణ్యకశిపుడు. అలాంటి మహారాక్షసుడు కూడా ప్రహ్లాదుడనే ఐదేళ్ల పిల్లాడిని ఏమీ చేయలేకపోయాడు కదా ! అంటే మన ఆలోచనల్లో కూడ హింస యొక్క ఛాయలు కూడ లేకుండా చూసుకొంటే చాలు నీ చుట్టూ ప్రేమమయ ఆహ్లాదకరమైన స్వర్ణిమ వాతావరణం నిరంతరం అలా ఉంటూ వుంటుంది. **ఇది ఓ మహారహస్యంగా తెలియజేయబడింది.**

7వ మంత్రము : **వైశ్వానర: ప్రవిశత్యతిథిర్బ్రాహ్మణో గృహాని ।**
**తస్యైతాం శాన్తిం కుర్వన్తి హర వైవస్వతోదకమ్ ॥** (కఠోపనిషత్)

యీ సందర్భంగా మనకు ఓ విచిత్రమైన అగ్నిని గురించి చెప్పారు. దాన్ని వైశ్వానరాగ్ని అంటారు. యీ వైశ్వానరాగ్ని గురించి మనం ఎంత బాగా అర్థం చేసుకుంటే అంత త్వరగా ఉన్నత స్థితికెళతాం. సమర్థ సద్గురువులు అత్యద్భుతమైన రహస్యాన్ని ఈ సందర్భంగా అందజేస్తున్నారు. వీటిని చక్కగా అవగాహన చేసుకుని ఉపయోగించుకోగల్గితే అమరత్వ విద్యను సాధించినవారమవుతామని ఆ మాతృహృదయుని ఆశ. మన శరీరంలో ఐదు అగ్నులుంటాయి. అలాగే ఐదు



వాయువులూ వుంటాయి. ప్రాణ వాయువు, అపాన వాయువు, సమాన వాయువు, వ్యాస వాయువు, ఉదాన వాయువు. దీనిలో **ఉదాన వాయువే వైశ్వానరాగ్ని.** ఈ వాయువెప్పుడూ పైకి ప్రయాణం చేస్తుంటుంది. **ఈ ఉదాన వాయువు యొక్క అద్భుతమైన శక్తితోనే మానవుడు మృత్యుంజయుడవుతాడు.** ప్రాణ వాయువు మన ప్రాణాల్ని రక్షిస్తుంటుంది. హృదయాన్ని సరిగా పనిచేసేట్టు చేసి ప్రాణాన్ని కాపాడుతుంది కాబట్టి ప్రాణవాయువైంది. మన శరీరంలో అపాన వాయువు క్రింది భాగంలో పనిచేస్తూ మన శరీరం నుండి మలినాల్ని బయటికి నెట్టేస్తుంటుంది. ఇక సమాన వాయువు మన శరీరంలో అన్నింటినీ సమానంగా ఉంచుతూ కాపాడుతుంటుంది. ఉదాన వాయువు మన ఎదుగుదలకు సహకరిస్తూ వత్తిడి తగ్గిస్తూ, భారం తీసేస్తూ, తేలిక చేస్తూ పైపైకి తీసికెళుతుంటుంది. వ్యాన వాయువు శరీరమంతా తిరుగుతూ నఖ శిఖ పర్యంతం వ్యాపించి ఉంటుంది. పతంజలి యోగసూత్రాల్లో తృతీయ భాగమైన విభూతి పాదంలో 40వ సూత్రం ప్రకారం ఉదాన వాయువు యొక్క శక్తిని మనం గ్రహించేందుకు ప్రయత్నించాలి!

**సూ॥ ఉదాన జయాజ్జల పంక కంటకాదిష్వసంగ ఉత్క్రాన్తిశ్చ !**

ఉదాన జయాత్ = ఉదానము అను ప్రాణగతిని జయించుట వలన జల = నీళ్ళు, పంక = బురద, కంటకం = ముళ్ళు, ఆదిషు = మొదలైనవానియందు, అసంగ = అంటకుండా, ఉత్క్రాన్తి = దాటిపోవుట, చ = మరియును.

ఓ అయస్కాంతం మీద ఇంకో అయస్కాంతం పెట్టినొక్కితే పైకి నెట్టేస్తుంది. అలా కాకుండా పై అయస్కాంతం తిప్పి క్రింది దానిమీద పెడితే కరుచుకుంటుంది. పీకినా ఓ పట్టాన రాదు. నార్త్ పోల్ (ఉత్తర ధృవం), సౌత్ పోల్ (దక్షిణ ధృవం) యొక్క ప్రభావం వల్ల అలా జరిగింది. అలాగే మన వెన్నుపూసలో కూడా అయస్కాంతం వుంది. ఇనుముకు సంబంధించిన అయస్కాంతం కాకుండా ఇది భూగోళానికి సంబంధించినది. భూగోళానికి ఉత్తర ధృవం, దక్షిణ ధృవం ఉన్నట్టే మనలోకూడా ఉన్న అయస్కాంతశక్తివల్లే మన జీవితాల్లో చాలా అద్భుతాలు జరుగుతున్నాయి. మన ప్రాచీన ఋషులు చెప్పిన ఈ మహాసత్యాన్ని మన నవీన శాస్త్రజ్ఞులు కూడా ఒప్పుకున్నారు. 'The Science of Polarities' అనే పేరుతో

జ్వాలాకుల్ మహర్షి కూడా ఓ బ్రహ్మాండమైన గ్రంథాన్ని వ్రాశాడు. పూజ్య గురుదేవులు మాస్టర్ ఇ.కె. గారన్నట్టు "నువ్వు సంతోషంగా ఉన్నప్పుడు, మనం ప్రేమిస్తున్న వాళ్ళతో గడుపుతున్నప్పుడు కాస్త గమనించుకుంటే మన శరీరం చాలా తేలికగా వున్నట్టనిపిస్తుంది. అదే మనకిష్టంలేని పని చేస్తున్నప్పుడు, మనకి నచ్చని వాతావరణంలో ఉన్నప్పుడు, విసుగు పుట్టించే వాదోపవాదాల్లో పాల్గొనవల్సి వచ్చినప్పుడు లేదా కాస్త అనారోగ్యంగా వున్నప్పుడో శరీరం బాగా బరువుగా వున్నట్లనిపిస్తుంది. ఇది మనందరికీ అనుభవంలో వుండే వుంటుంది." అన్నారు. ఇదంతా ఉదాన వాయువు యొక్క ప్రభావంగా గుర్తించాలి. కాబట్టి ఎప్పుడూ హాయిగా ఆనందంగా యిష్టంతో పనులు చేసుకుంటూ జీవించాలి. దీనివల్ల మనలో వుదాన వాయువు యొక్క శక్తి పెరుగుతుంటుంది. నిరాశ, దిగులు, విసుగు, కోపము, నిర్లక్ష్యము, బద్ధకము, పనికిరానివని తెలుసుకోవాలి.

రోజూ కాసేపు ఈ ఉదాన వాయువును జయించడం కోసం ప్రయత్నిస్తుంటే క్రమక్రమంగా మన జీవితాల్లో అద్భుతాలను అనుభవంలోకి తెచ్చుకోవచ్చు. ముళ్ళమీద నడిచినా ముళ్ళు గుచ్చుకోవు. తేళ్ళు, పాములు ఉన్నా వాటిమీద నుంచి వెళ్ళిపోవచ్చు. నిన్ను అవేమీ చేయలేవు. గాజుపెంకులు, తుప్పు మేకులు ఉన్నా పైనించి నడుచుకుంటూ వెళ్ళిపోవచ్చు. బురద మార్గం మీద నుంచి కూడా కాలికి బురద అంటకుండా నడిచివెళ్ళిపోవచ్చు. నీళ్ళ ప్రవాహం మీద కూడా సునాయాసంగా తేలుతూ నడిచి వెళ్ళిపోవచ్చు.

**అంతేకాదు ఈ ఉదానవాయువు యొక్క అద్భుతమైన ప్రభావం వల్ల పరిసరప్రాంతాల్లోని వాతావరణం ప్రభావం ఎలాంటిదైనప్పటికీ మనమీద విసరంత కూడా ప్రభావాన్ని చూపలేదు. ఎప్పుడూ హాయిగా ఆనందంగా ఉండగలుగుతాం.** బంధాలు, బంధుత్వాల ప్రభావం బంధించదు, బాధించదు. శరీరము, మనసు ఎప్పుడూ తేలికగా వుంటాయి.

అసలు ఈ ఉదాన వాయువనేది మన నాభి చక్రం దగ్గర నుంచి బయలుదేరుతుంది. బొడ్డు దగ్గర నుంచి బయలుదేరిన ఉదానవాయువు పైపైకి ప్రయాణిస్తుంటుంది. స్థిరంగా హాయిగా నిదానంగా ప్రశాంతంగా కూర్చొని, నాభినుంచి పైకి వెళ్తోన్న ఆ ఉదాన వాయువు మీద మనసు పెట్టాలి. లేదా నాభి దగ్గర చల్లని సూర్యుణ్ణి భావన చేస్తూ అలా ధ్యానం చేస్తున్నా కూడా క్రమంగా, క్రమక్రమంగా శరీరం తేలికపడటం గమనిస్తాం. **కానీ యిదే మన లక్ష్యం కాకూడదు.** యిదంతా మనం ఎందుకు చేస్తున్నామో తెలియాలి. గురుదేవులు మాస్టర్ ఇ.కె. గారయితే 'తేలికవడం, గాల్లో లేవడం, బుర్ర సీలింగ్‌కి ఆనించడంలాంటి పనులు చేస్తూ ప్రదర్శనలివ్వడం పెద్ద గొప్పేం కాదు. రోడ్డు ప్రక్కన మోళి (గారడి) చేస్తూ తాలింఖానా పెట్టుకొనేవాడిక్కూడా చిల్లర పైసలు గిట్టుబాటవుతాయి. ఉదాన వాయువు జయించాక కూడా చిల్లర పనులు చేసుకునే ఆలోచనలు రాకూడదు. దాని ద్వారా అమరత్వాన్ని సిద్ధింపచేసుకోవాలి. అది మన లక్ష్యం కావాలి !' అంటుంటారు.



రామానుజాచార్యులవారు ఒంటిమీద వస్త్రం చినిగిపోతే ఎలా దానంతటదే ఊడి క్రింద పడిపోతుందో అలాగ ఈ భౌతిక శరీరాన్ని వదిలివేయగలగాలి. ఆయుర్దాయం అయిపోవడం వల్ల శరీరం వదిలేస్తాడు తప్ప ఏ దుర్ఘటనలోనో, దెబ్బతినడం వల్లనో, రోగాలతో చెయ్యి, కాలు పడిపోయి మంచం మీద ఆరు నెలలు, చాప మీద ఆరు నెలలు బాధపడడం పక్కవాళ్ళని బాధపెట్టడం ఇలాంటివి ఉండకూడదు. శరీరం దానంతటది పడిపోవడమే బావుంటుందనుకుంటారు చాలామంది. 'కానీ ఉదానవాయువును జయించినవారు మాత్రమే అమరత్వాన్ని సాధించుకుని అద్భుతాలు చేయగలుగుతారు. ఇంతకుముందు పైన చెప్పిన ఈ సాధన గురుముఖత: చేసుకుంటే చాలామంచిది. మన శరీరంలో షట్చక్రాలు ప్లస్ సహస్రార చక్రం మొత్తం ఏడు చక్రాలున్నాయి. తలలో రెండు, మొండెములో ఐదు చక్రాలు అని చెప్పుకోవచ్చు. ఈ క్రింది ఐదింటిలో **ఏ ఒక్క దాని మీదో ధ్యాస ఉంచి సాధన చేయకూడదని చెప్తారు. దీన్ని మనం నిరంతరం గుర్తుంచుకోవాలి.** మన శరీరంలోని ఈ ఐదు చక్రాలకు సంబంధించిన (పంచప్రాణాలకు సంబంధించిన) విద్యనే పంచాగ్ని విద్య అంటారు.

ఇక్కడ ప్రధానంగా ఉదాన వాయువు గురించి చెప్తూ నిరంతరం పైకి ప్రయాణిస్తోన్న ఈ ఉదానవాయువు ప్రతి రోజు మనం నిద్రకుపక్రమించబోయే

ముందు ఓ విశేషమైనటువంటి క్షణంలో (నిజానికది క్షణం కాదు అంతకన్నా చాలా తక్కువ) భృకుటిలోని ఆజ్ఞా చక్రంలో ప్రవేశిస్తుంది. తక్షణమే మనం నిద్రలోకి జారుకుంటాం. ఇది మనకు అందరికి రోజూ జరుగుతోన్నదే. ఐతే మనకు ఆ విషయం తెలియడం లేదంతే. ఆ సమయంలో ఓ చిత్రమైన సంఘటన జరుగుతుంది. అందరికి అలానే జరుగుతుంది. ఉదానవాయువును వైశ్వానరాగ్ని అని అంటారని చెప్పుకున్నాం కదా ! అదెప్పుడైతే ఆజ్ఞా చక్రాన్ని చేరుకుంద్గో అక్కడొక జ్వాల వెలుగుతుంది. జ్యోతి రూపంలో వున్న ఆ వైశ్వానరాగ్నిని మనం దర్శించవచ్చు కూడా. శ్రీరామకృష్ణ పరమహంస వివేకానందని అడిగాడు "నువ్వెలా నిద్రపోతావు ?" అని. అందుకాయన "అందరెలా నిద్రపోతారో అలానే నేను కూడా" అన్నాడు వివేకానంద. "అంతేనా ? నువ్వు నిద్రపోతూ జ్యోతిదర్శనం చేస్తుంటావు కదా ! ఆ సంగతి చెప్పవేమి ?" అన్నాడు రామకృష్ణ పరమహంస. "అవును కనుబొమ్మల మధ్యలో కనిపిస్తున్న జ్యోతిని చూస్తూ నిద్రలోకెళతాను. అందరికీ అలా జ్యోతి కనబడదా ?" అనడిగాడు వివేకానంద. వివేకానందకు తన భృకుటిలోని జ్యోతి సహజంగానే దర్శనమయ్యేది. మనం కూడా ప్రతి రాత్రి నిద్రపోయేముందు ఆ జ్యోతి దర్శనం కోసం ప్రయత్నిస్తుండాలి. ఐతే శ్రద్ధతో ప్రయత్నిస్తూంటే నెలల తరబడి ఏమీ సమయం పట్టదు.

ఉపనిషత్కారుడు కఠోపనిషత్తులో అమరత్వ విద్యతో పాటు మరో అద్భుతమైన విద్యను కూడా అందించాడు. అదే బంగారం తయారుచేసుకునే సువర్ణ విద్య. పూర్వకాలంలో ప్రతి ఆశ్రమవాసికీ ఈ విద్య తెలిసుండేది. రాగిని బంగారంగా మార్చుకునే ఈ సువర్ణ విద్య పట్ల వారు శ్రద్ధ చూపేవారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా ఈ సాధన చేసుకొనేవారు. ముందుగా వైవస్వతోదకం తయారు చేసుకొనేవారు. పడుకోబోయే ముందు మంచానికి దగ్గరగా ఓ రాగి పాత్రలో తాగేందుకు నీరు పెట్టుకొని ఆ నీటిలో రెండు తులసి ఆకులు వేసుకునేవారు. దానినే వైవస్వతోదకం అంటారు. అలా ఆ నీటిని పక్కన పెట్టుకుని పడుకొని తెల్లవారుఝామున నిద్రలేవగానే ముఖం కడుక్కోకముందే ఆ నీటిని త్రాగేవారు. నీళ్ళ రెండు [illegible]



సువర్ణమయంగా మారుతుంది. రెండోది మనం నీటితో నింపిన రాగిపాత్ర బంగారంగా మారడమే కాకుండా ఆ రాగిపాత్రలోని నీటితో బంగారం కూడా తయారు చేసుకోవచ్చు. ఇవన్నీ యిప్పుడు మనమూ చేసుకోవచ్చు. శ్రద్ధ అవసరం. మరి నీరు తాగెయ్యమన్నారు కదా ? బంగారం తయారు చేసుకోడానికి నీరు ఎక్కణ్ణించి వస్తుంది ? అనే సందేహం వస్తుంది. రాత్రి మంచం పక్కన రాగిపాత్రలో నీరు పెట్టుకొని పడుకున్న మీకు ఉదయాన్నే మెలకువ రాగానే లేదా అంతకు కొద్ది క్షణాల ముందే ఆజ్ఞా చక్రంలో జ్యోతి వెలుగుతూ కనిపిస్తుంది. మీ మనసు ఎంతో ఉల్లాసంగా తోస్తుంది. మీ శరీరము ఎంతో తేలికగా హాయిగా అనిపిస్తుంది. అప్పటికే మంచం పక్కన పాత్ర బంగారంగా మారివుంటుంది. ఋషుల యొక్క ఈ వాక్యాల్ని అభూతకల్పనలనో, అసత్యాలుగానో భావించకూడదు. అమరత్వ విద్యకోసం చేయబడే ఈ సాధన ముమ్మాటికీ సత్ఫలితాలనందజేస్తుందని అసత్యమాడటం, అతిశయోక్తులు చెప్పడంగానీ చేతగాని ఋషులు యీ రహస్యాలను అందించారని తిరిగి తిరిగి మనకు గుర్తుచేస్తూ పరమ పూజ్య గురుదేవులు శ్రీ పండిత శ్రీశ్రీరామశర్మ ఆచార్య హిందీలో ఒక మంత్రాన్ని కూడా యధాతధంగా అందిస్తూ ఆ మంత్రజపంతో కూడా బంగారం తయారుచేసుకో వచ్చునన్నారు.

సాధన :-

అనువైన ప్రదేశంలో పద్మాసనంలో కూర్చోవాలి. నిటారుగా కూర్చుని కళ్ళు మూసుకుని ప్రశాంతంగా శ్వాసను గమనించాలి. లోపలికెళుతున్న శ్వాస బయటికొస్తున్న శ్వాస. ముక్కు రంధ్రాల నుంచి లోపలికి బయటికి ప్రవహిస్తోంది. ఒక్కో శ్వాస గుండ్రంగా వస్తుంది. ఒక్కొక్క శ్వాస చతురస్రాకారంగా వస్తుంది. ఒక్కో శ్వాస సుడులు తిరుగుతూ వస్తుంటుంది. యిలా రకరకాలుగా శ్వాస నడుస్తూంటుంది. ఎలా వస్తోందో ఎలా వెళ్తోందో దీన్ని మనం గమనించాలి. లోపలికెళుతున్న శ్వాస వెచ్చగా ఉందా, చల్లగా ఉందా గమనించుకుంటుండాలి. సాధారణంగా బయటినుంచి అక్కడున్న వాతావరణాన్ని బట్టి రకరకాల వాసనలు తెలుస్తుంటాయి. ఏ పూల వాసనో, ఏ సుగంధభరితమైనదో బయట్నించి వస్తుంటే

సరే మన నాశికా పుటాలు గుర్తుపట్టేస్తాయి. మనం పీల్చేగాలిని బట్టి వాసన పసిగడుతుంటాము సాధారణంగా. ఇప్పుడలా కాకుండా మనం విడిచిపెడుతున్న శ్వాస ద్వారా ఏవైనా వాసనలు అనుభూతి కొస్తున్నాయేమో గుర్తుంచుకోవాలి. ఏ వాసనలు రావట్లేదని గాబరాపడి పోకూడదు. వాసనలు వస్తే వస్తాయి లేకపోతే రావు. మనం చేయాల్సిందల్లా శ్వాసను గమనిస్తూ కూర్చోవడం. ఎలాంటి ఆలోచనలూ లేకుండా రిలాక్స్‌డ్‌గా ఉండడం. లోపలికెళుతున్న శ్వాస - బయటికొస్తున్న శ్వాస.

చూపుడు వేలు, బొటనవేలు కలిపి ఉంచడాన్ని చిన్ముద్ర అంటారు లేదా జ్ఞాన ముద్ర అంటారు. శ్వాస సాధనలు ఏమి చేసినా, ఎప్పుడు చేసినా ఈ ముద్ర ఉపయోగించుకోవాలి. ఈ ముద్రలో సాధన చేయడం వల్ల వాయుసంచారానికి సంబంధించిన చిన్న చిన్న అవాంతరాలో, ఇబ్బందులో ఉంటే తొలగిపోతాయి. అంతే కాకుండా ఈ ముద్రా ప్రభావం వల్ల నిర్ణీత సమయానికంటే ఇంకా త్వరగా ఆశించిన ఫలితాలొస్తాయి. దీన్ని మనం బాగా గుర్తుంచుకోవాలి !

కాబట్టి యీ జ్ఞానముద్రలో కూర్చుని శ్వాసను గమనించుకుంటూండాలి. మనం తీసుకున్న శ్వాస ఊపిరితిత్తుల్లో ప్రవేశిస్తుంది. ఊపిరితిత్తుల్లో ఐదు గదులుంటాయి. కుడి వైపు మూడు గదులు - ఎడమ వైపు రెండు గదులు. మనం పీల్చుకున్న శ్వాస లోపలికెళ్ళగానే ఐదు భాగాలుగా విభజించబడ్డాక అది అహంకారంగా మారుతుంది. అహంకారంగా అది ఎలా మారుతుంది ? అలా ఊపిరితిత్తుల ఐదు గదుల్లోకి చేరుకుని, ఇంకక్కణ్ణించి ఆ ఐదు ప్రాణాలు శరీరంలో ఎలా ప్రయాణం చేస్తాయో, ఏయే కేంద్రాలగుండా పయనిస్తాయి ? అప్పుడు శరీరంలో ఏయే మార్పులు సంభవిస్తాయి ? వీటన్నింటి గురించి తెలుసుకోడమే పంచాగ్ని విద్య. ఇది ఎవరికి వారు తెల్సుకోవాల్సిందే. మన శ్రద్ధ ననుసరించి ఫలితాలుంటాయి. పట్టుదలగా సాధించాల్సి వుంటుంది. ఇది రోజూ రాత్రి పూట పడుకోబోయే ముందు అభ్యాసం చేసుకోవాలి. మన ఊపిరితిత్తుల క్రింద ఎడమ భాగంలో హృదయం (గుండె) ఉంటుంది. ఆ మన హృదయంలోకి మనస్సుని తీసుకెళ్ళాలి. ప్రశాంతంగా గుండెకొట్టుకోడాన్ని పరిశీలించాలి. పద్మాసనంలో



కూర్చున్న మనం మెల్లిగా నిద్రపోబోయే పక్కమీదకి చేరుకోవాలి. మొట్టమొదట ఒక అర నిమిషం ఎడమవైపు తిరిగి పడుకోవాలి. ఒకసారి గాయత్రీ మంత్రాన్ని స్మరించాలి. ఇప్పుడు వెల్లికలా పడుకుని అలాగే మన హృదయంలోనే మనసునుంచుకుని గురుదేవుల్ని స్మరించుకోవాలి. ఇప్పుడు దృష్టిని ఆజ్ఞాచక్రం మీదికి తెచ్చుకుని భృకుటి మధ్యలో ఆజ్ఞాచక్రం దగ్గర జ్యోతిని దర్శించడానికి ప్రయత్నించాలి. ఆ ప్రయత్నంలోనే మనం మంచి ఏకాగ్రతగా "ఇక నేను మృత్యు ముఖంలోకి వెళుతున్నాను. ఇక ఈ శరీరాన్ని నేను వదిలేస్తున్నాను." అనుకుంటూ భృకుటి మధ్యలోనే జ్యోతిని దర్శించేందుకు ప్రయత్నిస్తూ శ్వాస గమనించుకుంటూ అలాగే పడుకోవాలి. దీన్నే పరమ పూజ్య గురుదేవులు శ్రీ పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్య 'ప్రతిరాత్రి ఓ మృత్యువు. ప్రతిరోజూ ఓ కొత్త జన్మ.' అంటూ ఓ అద్భుతమైన సాధనగా అందించారు. ఈ రెండిటి సాధనా ఫలితమూ ఒక్కటే. మృత్యువు లేని ఓ అద్భుతమైన జీవితం మనకి ప్రసాదించబడుతుంది. మనం సాధనలో ఉండగా మనం పీల్చుకున్న వాయువులోని ఉదాన వాయువు ఇంతకు ముందు చెప్పుకున్నట్లు ఆజ్ఞాచక్రంలోకి ప్రవేశిస్తుంది. సరిగ్గా అప్పుడే మనం నిద్రలోకి జారుకుంటాం. ఇక్కడ మనం మర్చిపోకుండా గుర్తుంచుకోవల్సిందేమంటే, ఈ సాధన మొదలుపెట్టకముందే ఓ రాగి పాత్రలో మంచి నీరు సిద్ధం చేసుకుని, చక్కగా మూత పెట్టుకుని మంచం పక్కగా ఉంచు కోవాలి. ఇంతకుముందు చెప్పినట్టు తెల్లవారిలేవగానే ఆ నీటిని తాగాలి.

ఉత్తమ సాధకుడెప్పుడైనా తనకు తెలిసిన సాధనల్లో సులభమైన సాధనను ఎంచుకొని దాన్నే ఏళ్ళ తరబడి చేస్తూ అలా.ఉండిపోడు. కఠినాతి కఠినమైనటువంటి సాధనలు చేస్తాడు. దాని వల్ల అతను లక్ష్యాన్ని తొందరగా చేరుకోగలుగుతాడు. సులువైన సాధనలు చేసుకోడంవల్ల ఆశించిన ఫలితాలు రాకపోగా విలువైన సమయం వృధా అవుతుంటుంది. ఉదాహరణకి గాయత్రీ మంత్ర జపం గంటలు గంటలు చేయాలి. ఏ పదిసార్లో, వందసార్లో మొక్కుబడిగా చేయడం కాదు. కనీసం గంట. వీలైతే పూటకో గంట. పట్టుదలగా చేసి సాధించాలి.

**శ్వాసమహావిజ్ఞాన్**లో ఓ రహస్యం చెప్పబడింది. నీ శ్వాస ఇలా వుంది గాబట్టి కష్టంగానో సుఖంగానో నీ జీవితం ఇలా వుంది. నీ శ్వాసలు మార్చుకుంటే నీ జీవితంలో మార్పులొస్తాయి. ఆ మార్పులు నిన్ను ఉన్నతస్థితికి తీసుకెళ్ళాలంటే నీ శ్వాస ఎంతగా మారాలో అంతకంటే గొప్పగా మార్చేది గాయత్రి మహామంత్ర శబ్దోచ్ఛారణ. ఏ రోజుకారోజు మనం గమనించుకుంటుండాలి. గాయత్రి మంత్రం మనలో శ్వాసని మార్పుచేస్తోందా ? అని మనం ఏ రోజుకారోజు పరిశీలించు కుంటుండాలి. గాయత్రి మంత్రశబ్ద తరంగాలను మనం ఉచ్చరిస్తున్నప్పుడు మనం వింటూ ఆ దివ్య తరంగాలను మన శరీరంలోకి దింపుకోవాలి. అలా శరీరంలో నిండిన శబ్దతరంగాలే మనలో అద్భుతాలు చేస్తాయి. అయితే దాన్ని మనం గమనించుకొంటూండాలి.

ఉదాహరణకు శారీరకంగా ఎంతో కష్టపడి పనిచేసే ఓ కూలీ ఉన్నాడు. మరో చోట రోజూ క్రమం తప్పకుండా ఏ వ్యాయామశాలకో వెళ్ళి రకరకాల కసరత్తులు చేస్తోన్న ఓ వ్యక్తి వున్నాడు. వీరిద్దరి శారీరక ఆకృతి పరిశీలిస్తే మనకు అర్థమయ్యేదేమంటే రోజూ కష్టపడి కాయకష్టం చేసుకొంటున్న వ్యక్తి శరీరం కంటే రోజూ జిమ్ కెళ్ళి రకరకాల వ్యాయామాలు చేసేవాడి శరీరమే ఎక్కువగా కండలు తిరిగి ఉంటుంది. మరి కూలివాడు కూద తక్కువ కష్టమేమీ చేయడంలేదే. మరి అతని శరీరం ఎందుకు అలా కండలు తిరిగి ఉండదు. భావనలో తేడా. 'నా శరీరం యీ వ్యాయామం వల్ల (కట్స్) కండలు తిరిగి చూసేందుకు ఫలానా వస్తాదు శరీరం మాదిరిగా ఉండాలి.' అని రోజూ ఎక్కువ సేపు అనుకుంటూ అభ్యాసం చేస్తుంటాడు. మరి కూలీ చేసుకునే వ్యక్తి మాత్రం అతనికి యీ భావన లేదు. తనకు కూలీ డబ్బు వచ్చిందా అని మాత్రమే చూసుకుంటాడు. కాబట్టి భావనకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. లక్ష్యాన్ని మర్చిపోకూడదు. అలాగే గాయత్రీ మంత్ర సాధన చేస్తున్నప్పుడు ఆ మంత్రం ద్వారా మనం ఏం ఆశిస్తున్నామో స్పష్టమైన అవగాహనతో చేయాలి. అది లేకుండా ఎన్ని గంటలు చేసినా కూడా ఏం ఉపయోగం ?



మృత్యువుని అధిగమించి అమరత్వాన్ని సిద్ధింపచేసుకోదలచినవారు మరో రహస్య సూచనను చక్కగా పాటించగలగాలి ! అదే అతిథి దేవోభవ.

మాకు తెలిసున్న ఒకాయనింటికి వెళ్ళాం. వాళ్ళింటికెవరో బంధువులొచ్చి నట్టున్నారు. పిల్లాపాపలతో ఇల్లు హడావిడిగా ఉంది. అప్పుడే ఆ ఇంటాయనకి ఓ ఫోన్ వచ్చింది. "ఇంటికి చుట్టాలొచ్చారు. అందుకాలస్యం అయిందా"ని ఫోన్‌లో మాట్లాడుతున్నాడాయన. ఇంతా చేస్తే వాళ్ళింటికొచ్చింది అతని సొంత తమ్ముడే, భార్యా పిల్లలతో వచ్చాడు. మనలో చాలామంది కుటుంబాల్లో ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలుండేవి. కాల ప్రభావం వల్ల అవన్నీ విచ్ఛిన్నం అయ్యాయి. ఎవరికి వాళ్ళుగా విడిపోయారు. ఎవరి కుటుంబాలు వాళ్ళవి. ఎవరి కుంపట్లు వాళ్ళవి. ఇలాంటి పరిస్థితుల్లో అతిథి దేవోభవ అనే ఓ రహస్య సూత్రం మనం మర్చిపోయాం. సొంత తమ్ముడొచ్చినా ఇంటికి బంధువులొచ్చారని చెప్పుకుంటున్నాం. తిథి వార నక్షత్రాలు చూసుకోకుండా ఉన్నట్టుండి ఊడిపడ్డట్టు ఇంటికొచ్చేవాణ్ణి ఆ రోజుల్లో అతిథి అనేవారు. ఆ వచ్చినవాడు ఏ దూరపు బంధువో, బంధువులకు బంధువో, ముఖపరిచయస్తుడో కానవసరం లేదు. భోజనాల వేళ మనింటికొచ్చిన వాడెవడైనా అతిథే. అతిథి దేవోభవ అనే సూత్రాన్ని మనకందించిన ఋషులు ఓ గొప్ప రహస్యాన్ని ఇందులో ఇమిడ్చారు. **దీన్ని మనం మర్చిపోయి ఎంత గొప్ప గొప్ప సాధనలు చేసినా కూడా అవి ఎందుకూ పనికిరానివే అవుతాయి.** అద్భుతమైన కాంతిని గురించిన పెద్ద గ్రంథం చంకలో పెట్టుకు తిరిగినంత మాత్రాన చీకటిని పోగొట్టలేము. కాంతిని గురించి మంచి అవగాహనతో దాన్ని సాధించేందుకు ఆ గ్రంథాన్ని వుపయోగించుకోవాలి! 'ఇంటికొచ్చిన అతిథిని ఆదరించకుండా ఆధ్యాత్మిక సాధనలు ఎన్ని చేస్తున్నప్పటికీ, ఎంత అద్భుతమైనటు వంటి జ్ఞానులైనప్పటికీ వారికి పిసరంత ఎదుగుదల కూడా ఆధ్యాత్మిక జగత్తులో ఉండబోదు' అని నిర్ద్వందంగా, స్పష్టంగా తెలియజేశారు. చెప్పా పెట్టకుండా పిలవకుండా, వేళపాళ లేకుండా వచ్చే అతిథిని భగవంతునితో సమానంగా ఆరాధించే సాంప్రదాయం మనది. ఇక్కడ కాస్త కామన్‌సెన్స్‌తో వ్యవహరించాల్సి వుంటుందని చెప్తాను. అదివరకు రోజుల్లో ఒకే ఒకే. నేడు కమ్యూనికేషన్స్ బాగా

అభివృద్ధి చెందాయి. మారుమూల ప్రాంతాలు సైతం ఫోన్ల సౌకర్యం కల్గివున్నాయి. నేడు అతిథి చెప్పే రావచ్చు. అలా పూర్వపు రోజుల్లోలా చెప్పాపెట్టకుండా రానక్కర్లేదు. హాయిగా చెప్పి మరీ రావచ్చు.

ఇంతకుముందు మనం చెప్పుకున్నట్లు మరణం లేని స్థితికి చేరుకోవాలంటే ఉదాన వాయువుని జయించాలి. ఉదాన వాయువన్నా వైశ్వానరాగ్ని అన్నా ఒకటే అని చెప్పుకున్నాం కదా ! శ్రీకృష్ణులవారు గీతలో

శ్లో॥ అహం వైశ్వానరో భూత్వాప్రాణినాం దేహమాశ్రితః
ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥ (15వ అ. 14 శ్లో॥)

'అన్ని ప్రాణుల్లో ఉండే వైశ్వానరాగ్ని నేనే'నన్నాడాయన. మరి అలాంటి వైశ్వానరాగ్నిని మనలో బాగా పెంచుకుని వుపయోగించుకోవాలనుకున్నప్పుడు అతిథి దేవోభవ అనే సూత్రాన్ని చక్కగా తూ.చ. తప్పకుండా పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ విషయాలకంటే ముందు మన మనసులో ఓ కాంతివంతమైన ఆలోచన పుట్టాలి. దాన్నే పరమపూజ్యగురుదేవులు శ్రీ పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్య మనలో విచారక్రాంతి రావాలని చాలా ఆశపడుతున్నారు. 'అసలు నేనెవర్ని ? ఫలానా తల్లిదండ్రులకే ఎందుకు జన్మించాను ? ఫలానా పేరుతోనే పిలవబడుతోన్న నేను యిలా ఎందుకున్నాను ? నాకీ కష్టాలెందుకొచ్చాయి ? నాకీ పరిస్థితులెవరు కల్పించారు ? నేను ఇక్కడే ఎందుకు ఉద్యోగం చేస్తున్నాను ? నా జీవితం ఇలానే ఉండాలని ఎవరు నిర్దేశించారు ? ఈ శరీరం వదిలేశాక నేను ఏమౌతాను ?' ఇలా రోజూ ఆలోచించుకుంటున్నపుడు క్రమంగా మనకొక ఆలోచన స్థిరపడుతుంది.

'**నేను ఈ శరీరాన్ని కాదు.** ఈ శరీరానికి ఈ తల్లిదండ్రులు అని అనుకుంటున్నవాళ్ళు 'ఫలానా' అని నా పేరుగా పెట్టారు. ఆ పేరు నేను కాదు, ఈ శరీరము నేను కాదు. మరణం అనుకునే సంఘటన పెద్ద గొప్ప భయంకరమైనది ఏమీ కాదు. ఈ శరీరంలో ఉన్న నేను ఇంకో శరీరంలోకి మారతాను. సొంత



ఇల్లు లేని వాళ్ళు ఈ బజారులో అద్దెఇంట్లో ఉంటూ ఇల్లుమారి వేరే ఇంటికి వెళ్ళవల్సి వచ్చినపుడు వెళ్ళినట్లే ఇది కూడా. ఇంత కన్నా పెద్ద ప్రాముఖ్యత ఇవ్వాల్సిన విషయమేమీ కాదు.' అని యీ ఆలోచనలతో మనం స్థిమితపడతాము.

**ఇలాంటి ఆలోచనలు కాంతివంతమైన ఆలోచనలన్నారు.** జంతుస్థాయి జీవితాలకు ఈ ఆలోచనలు తట్టవు. మనకూ, జంతువులకూ తేడా ఇలాంటి ఆలోచనా సరళే తెలియజేస్తుంది. మనిషిగా పుట్టిన మనము ఏ లక్ష్యాన్ని సాధించాల్సి వున్నది ?' అనే ప్రశ్న రానంతకాలం మనం ఎదగనట్టే లెక్క. అయితే ఋషులేం చెప్తున్నారంటే "జంతూనాం నరజన్మ దుర్లభం". మనిషిగా పుట్టిన నీకు చనిపోకుండా ఉండే హక్కు అంటే అమరత్వాన్ని పొందే హక్కు పుట్టుకతోనే వచ్చింది. ఇది 84 లక్షల జీవరాశుల్లో మనిషికి ఒక్కడికి మాత్రమే ఇవ్వబడినటువంటి ఓ అద్వితీయమైన వరము. మనిషివైన నీవు యీ అపూర్వ అవకాశాన్ని వదులుకోవద్దు. దాన్ని సాధించడానికి నువ్వేం చేయాలో ముందు అవగాహన తెచ్చుకుని వెంటనే ఆచరణలో పెట్టు." అని ఋషులు ఎంతో ఉద్వేగంతో తెలియజేశారు.

వాల్మీకి రామాయణంలో సుందరకాండలో సాధకుల కోసం కొన్ని రహస్య సూచనల్ని అందించారాయన. జాగ్రత్తగా గమనిస్తే వాటినర్థం చేసుకోవచ్చు. హనుమంతుడు సీతను వెతకడానికి వెళ్ళినపుడు మొట్టమొదట అతనికి అడ్డు తగిలింది మైనాకుడు, వాయువేగ మనోవేగాలతో వెళ్తున్న హనుమంతుణ్ణి మైనాకుడు ఆపేందుకు ప్రయత్నం చేస్తాడు. "హనుమా ! మీనాయన, మా నాయన స్నేహితులు. మనకొక బంధుత్వం కూడా ఉంది. ఒకసారి ఆగి మా ఆతిథ్యాన్ని స్వీకరించి వెళ్ళు" అని అడుగుతాడు. బుద్ధిమంతుడైన హనుమంతుడు ఉత్తమ సాధకుడు. అందుకే అతని అభ్యర్థనకు మృదువుగా తిరస్కరించి వెళ్ళిపోతాడు. మొట్టమొదటగా మనిషిలో ఉండే జీన్స్ లేదా ఆలోచనలు లేదా తల్లిదండ్రులు, చుట్టాలు పక్కాలు, స్నేహితులు వీరే మనకు సాధనా జగత్తులో అడ్డు తగిలేది. ఇవే సాధకుణ్ణి సాధన చేయనీకుండా అడ్డుపడతాయి. దీన్ని జాగ్రత్తగా అధిగమించి ముందుకు కదలాలి!

గురుదేవులు యీ సాధనను అందిస్తూ యీ అమరత్వ విద్యాసాధన అనే సంజీవనీ విద్యా సాధన సాధనల్లో కెల్లా రారాజుగా గుర్తింపబడే సాధనని,

దీన్నెలాగైనా సాధించాలనీ, పట్టుదలతో సాధన చేయాలనీ సాధారణంగా ఏ సాధనైనా మొదలెడదామని అనుకున్నప్పుడు ముందుగా అడ్డు తగిలేది, మన పట్టుదలను సడలించేందుకు ప్రయత్నం చేసేది బయటవారేమీ కాదు. దీన్ని బాగా గ్రహించుకొని ఈ అడ్డంకి నుంచి బయటపడగలగాలి.

హనుమంతుడికి ఒక పెద్ద బంధం అడ్డుతగిలేది. అదేమంటే 'అతని శక్తి అతనికి తెలీదు.' అలాగే అర్జునుడిక్కూడా బంధుత్వాలే అడ్డుతగిలాయి. శ్రీకృష్ణుడు కీర్తిప్రతిష్ఠలను తెచ్చిద్దామని యుద్ధరంగంలో ప్రవేశపెడితే ఎదురుగా వున్నవాళ్ళందరినీ చూస్తూ భయభ్రాంతుడై గజగజ వణికిపోయాడు. ప్రక్కన శ్రీకృష్ణుడు ఉండబట్టి ఆ అడ్డంకి సరిచేయబడింది.

మైనాకుణ్ణి వారించి "ఇప్పుడు కాదులే తిరుగు ప్రయాణంలో తప్పకుండా వస్తాను" అంటూ ఆగకుండా వెళ్ళిపోతున్న హనుమకు తర్వాత అడ్డు తగిలింది సురస. మన శరీరంలో ఒక్కొక్క ఇంద్రియమూ ఒక్కొక్క దేవతాశక్తి యొక్క అధీనంలో ఉంటుంది. ఈ దేవతా శక్తుల యొక్క ప్రధానమైన కర్తవ్యం ఏమిటంటే మన ఇంద్రియాలన్నీ సరిగ్గా పనిచేసేట్టు చూడటం. మనమేదైనా ఒక పని చేయాలంటే ఆ పని పట్ల అభిరుచి ఉండాలి. రుచి / రసము మంచి ఆసక్తి - సురసం ఉంటే ఆ పని ఉత్సాహంగా చేసుకుంటూ సాగిపోతాము. ఈ చేస్తున్న పని కంటే యింకో పని దేనిమీదనో సురస - రసము - రుచి - అభిరుచి ఇంకోదానిపై ఉంటే దీన్ని వదిలేసి దాని మీదకి మనసు పరిగెడుతుంది. అప్పుడు హనుమంతుడేం చేశాడో మనమూ అదే చేయాలి. దేవతాశక్తులకు తల్లి అయినటువంటి సురస హనుమను పరీక్షించడానికి ఆయన ప్రయాణానికి అడ్డుగా నిలబడి మింగటానికి నోరు తెరిచింది. అప్పుడు హనుమంతుడు శరీరాన్ని బాగా పెంచుతాడు - అది చూసి సురస తను కూడా శరీరాన్ని కొండంతగా పెంచగానే సూక్ష్మ బుద్ధితో హనుమ ఆమె నోట్లో ప్రవేశించి తటాలున బయటికొస్తాడు. సాధనా మార్గంలో ముందుకెళుతున్న మనకు అడ్డుతగిలేవి మన కోరికలు, మితిమీరిన అభిరుచులు. ఇవి ఒకదాని తరువాత ఒకటి పెరుగుతూ ఉంటాయేకాని ఆ ఇంద్రియాల యొక్క [illegible] సూక్ష్మ బుద్ధితో [illegible]



గురుదేవులు యీ సందర్భంలో మనకి స్పష్టంగా తెలియజేస్తుందేమంటే మనమేదైనా సాధన చేద్దామని ఆరంభించాక దానికి మొట్టమొదట అంతరాయం కలిగేది మనవల్లనే లేదా మనవారి వల్లనే. అంటే మన తోటివారు సాటివారు కూడా మనవారే. బయట ఏ శక్తీ కూడా దీనికి మించింది కాదు అని అంటారు. ఈ మహా సత్యాన్ని అపార్థం చేసుకుని ఈ అమృత వాక్యాన్ని అందించిన వారి పట్ల అలుక, కోపము తెచ్చుకోకూడదు మరి. కొన్ని కఠినమైన వాస్తవాలను తెలుసుకోకుండా మనం ముమ్ముందుకెళ్ళటం వల్ల కొన్ని అనుకోని ఇబ్బందులు ఎదురవుతాయని తెలుసుకోవాలి. మనసుకు కించిత్ కష్టమనిపించినా తెలియజేయక తప్పదన్న గురుదేవుల ఆదేశం మేరకు యిలా వ్రాస్తోన్న ఇలాంటి వాక్యాలను పెద్ద మనసుతో స్వీకరించగలరని విశ్వసిస్తూ సమర్థ సద్గురు వేదపీఠం తరపున హృదయ పూర్వక విన్నపంగా తెలియజేసుకొంటున్నాము.

కఠోపనిషత్‌లో శిష్యులు మూడు రకాలుగా ఉంటారని తెలియజేయబడింది. ప్రథమ స్థాయి శిష్యులు ఎప్పుడూ కూడా గురువు యొక్క ఆలోచనను వాక్రూపంలో చెప్పకముందే వారి మనసులోని భావాలను ముందే గ్రహించుకొని చేసుకుంటూ వెళ్ళిపోతారు. అంటే గురువు యొక్క మనసు తెలిసి మసలుకునే శిష్యుడు ప్రథమ స్థాయికి చెందినవాడవుతాడు. ఇక రెండో స్థాయి శిష్యులు గురువుగారు చెప్పిన పనిని చెప్పినట్టు చేస్తారు. ఇది మధ్యమ స్థాయిగా చెప్తారు. ఇక మూడో స్థాయి శిష్యులకు గురువు యొక్క ఆంతరంగిక భావన పెద్దగా పట్టదు. గురువు నోరు తెరచి ఇలా చేయండని చెప్పినా ఇష్టమైతే చేస్తారు లేకపోతే లేదు. నిజానికిది అధమ స్థాయి. శిష్యుడు అనే పదానికి నిజానికి వీరు తగనివారు. ఐనప్పటికీ తాము ఫలానా గురువుగారికి శిష్యులమని చెప్పుకుంటారు. గురువుకూడ యిలాంటివారి అమాయకత్వాన్ని పెద్దగా పట్టించుకోరు.

పూర్వకాలంలో చాలావరకూ తండ్రినే గురువుగా భావించి మసలుకునేవారు. నచికేతుడు కూడా తన తండ్రి ఐన వాజశ్రవసుని గురువుగా భావించి నడుచుకునేవాడు. కాబట్టి తన తండ్రి మనసులోని అంతర్యాన్ని గ్రహించిన/ప్రథమ స్థాయి శిష్యుడిలా ప్రవర్తించాడు.

ఆధ్యాత్మిక సాధనలో శ్వాసకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడింది. ప్రతి పూజా పున:శ్చర్యల వంటి ఏ ఆధ్యాత్మిక క్రతువైనా ప్రాణాయామంతో ప్రారంభమౌతుంది. దీని యొక్క ప్రాముఖ్యతను గ్రహించినవారు విడిగా ప్రాణాయామ సాధనలు, శ్వాసమీద సాధనలూ చేస్తుంటారు. అలాంటి వారిలో సాధనలు తీవ్రతరం చేస్తున్న కొంతమందిని గురుదేవులు మాస్టర్ మారెళ్ళ ఓ సందర్భంలో అడిగారు. "మీరీ సాధనలు ఏ లక్ష్యంతో చేస్తున్నారు" అని. అందుకు వారు సరైన సమాధానం చెప్పలేకపోయారు. అందుకు గురుదేవులు తామే సమాధానం చెప్తూ 'శ్వాసకు సంబంధించిన సాధనలు లేదా ప్రాణాయామం ద్వారా చేయబడుతున్న సాధనలన్నీ 'కేవల కుంభక స్థితి' సాధించడానికి చేయబడతాయి" అన్నారు. 'కేవల కుంభక స్థితి' అంటే శ్వాస ఇప్పటిలా లోపలికెళ్ళదు. బయటికీ రాదు. ఆ స్థితి దానంతటదే రావల్సిందేగానీ మనం బలవంతంగా రప్పించుకునేది కాదు. ప్రాణాయామంలో కుంభకం చాలా ముఖ్యము కదా అని బలవంతంగా శ్వాసను బిగపట్టడం, ఇంకేవో పిచ్చి పిచ్చి ప్రయత్నాలు చేయడం వంటివి ప్రమాదకర పరిస్థితికి దారి తీస్తాయి. శ్రీ షిర్డీసాయి శిష్యుడైన శ్రీ ఉపాసనీ బాబా శ్రీసాయి దగ్గరికి రాక ముందు తెలిసీ తెలీకుండా చేసిన యీ ప్రాణాయామ సాధనలవల్ల అనేక ఇబ్బందులు పడ్డాడు. తరువాత సమర్థ సద్గురుని యొక్క అనుగ్రహాశీస్సులతో సమస్యలన్నీ చక్కబడి గురువంతటి వాడయ్యాడు. కాబట్టి ప్రాణాయామ సాధనలు గురువు దగ్గర తెలుసుకుని చేయడమనేది వివేకవంతమైనదని తెలుస్తోంది.

లాహిరీ మహాశయ వారింటి దగ్గర రోజూ అనేకమందికి సాధనాపరమైన అనేక సందేహాలను నివృత్తి చేస్తూ ఉండే రోజుల్లో వారింటికి నాలుగిళ్ళ అవతల డాక్టర్ కోర్సు చేస్తున్న ఒకతనుండేవాడు. అతను లాహిరీ మహాశయుల ఇంటిదగ్గర ఎవరెవరో ఉంటూ ఉండటం చూస్తూ ఉండేవాడు. రోజులు గడుస్తున్నాయి. ఆ అబ్బాయి డాక్టరు కోర్సు పూర్తి చేసి పై చదువులకని విదేశాలు కూడా వెళ్ళి పట్టభద్రుడై కొన్నాళ్ళకు తిరిగొచ్చాడు. ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకుని వచ్చిన ఈ ఆధునిక డాక్టరు లాహిరీ మహాశయుని గురించి చాలా తక్కువగా భావించేవాడు.



'పనీపాట లేని కొంతమంది ఒక చోట చేరి పనికిరాని ఏవేవో మాటలు, ఆలోచనలు చేస్తూ కాలహరణం చేస్తున్నారు.' అనుకునేవాడు. ఓ రోజు లాహిరీ మహాశయులే ఆ డాక్టరుకు కబుర్లు పంపించి పిలిపించాడు. తన నాడిని పరిశీలించి తన శరీరం యొక్క ఆరోగ్య పరిస్థితి చెప్పమన్నాడు. దానికా ఆధునిక డాక్టరు తన దగ్గరున్న స్టెతస్కోపు వంటి పరికరాలతో లాహిరీ మహాశయను పరీక్షచేస్తూ విపరీతమైన ఆశ్చర్యానికి గురైయ్యాడు. చిరునవ్వుతో తనను గమనిస్తోన్న లాహిరీ మహాశయ "ఏమయ్యా ఏ శబ్దాలూ వినిపించట్లేదా" అని అడిగాడు. అందుకా డాక్టరు అసలు ప్రాణం వున్న శరీరానికి ఉన్న లక్షణాలేవీ గోచరించట్లేదని తనకి తెల్సిన రకరకాల పరీక్షలన్నీ చేశాడు. ఐనా లాహిరీ మహాశయుని యొక్క శారీరక స్థితిలో ప్రాణం ఉన్న దాఖలాలు పిసరంతైనా కనిపించకపోయేసరికి అతనికి విపరీతమైన ఆశ్చర్యంతో ముచ్చెమటలు పట్టేశాయి. పూర్తి ఆరోగ్యంతో హాయిగా, శాంతంగా, చిరునవ్వుతో కూర్చున్న వ్యక్తి యొక్క శరీరము ఇలా నిర్జీవంగా ఉన్న శరీరానికి మల్లే అనిపించడంతో అతనెంతో గాబరా పడిపోయి తను చదువుకున్న చదువు ఇక్కడెందుకూ పనికిరాకపోయేప్పటికి సిగ్గుతో తలదించుకున్నాడు. లాహిరీ మహాశయ అప్పుడన్నాడు "ఇందులో నీ అసమర్థతేమీ లేదు. భౌతిక విద్య ఆగిపోయిన చోటునుంచీ ఆధ్యాత్మిక విద్య ప్రారంభమౌతుంది. అదే ఇది. ఇప్పుడు చూడు" అంటూ తన నాడిని చూసేందుకు చెయ్యందించాడాయన. ఇంతకు ముందులా కాకుండా ఇప్పుడు లాహిరీమహాశయుని శరీరం మామూలు ప్రాణవంతుని శరీరంలా ఉండటాన్ని గుర్తించాడా డాక్టరు. ఈ అద్భుతమైన సంఘటనతో ఆ క్షణం నుంచీ అతను లాహిరీ మహాశయునికి ఉత్తమ శిష్యుడై తన జీవితాన్ని సార్థకం చేసుకున్నాడు. సమర్థ సద్గురు దేవులు శ్రీ మారెళ్ళ శ్రీరామకృష్ణ గురుదేవులు 'కేవల కుంభక స్థితి'ని గూర్చి వివరిస్తూ పై సంఘటన తెలియజేశారు. కేవల కుంభక స్థితిలో ఉన్నవారిని ఫొటో తీస్తే ఆ ఫొటోలో వారు పడరు. ఈ కేవల కుంభక స్థితి సాధించాలని కాకుండా లక్ష్యహీనంగా ఎన్నేళ్లు సాధన చేస్తే మాత్రం ఏమి ప్రయోజనం ? అంటూ ఆవేదన వెలిబుచ్చారు. ఆ సందర్భంలో వారింకా ఇలా అన్నారు. "లాహిరీ మహాశయ 'కేవల కుంభక స్థితి' ఐదు

సంవత్సరాల, ఎనిమిది నెలల, తొమ్మిది రోజుల్లో వస్తుందని చెప్పారు. ఇది ఆనాటి మాట. మరి పరిణామక్రమం వేగవంతమౌతున్న ఈ అద్భుత విశేషకాలంలో ఇప్పుడంత సమయం పట్టదు. ఉత్తమ సాధకులకి వారి శ్రద్ధననుసరించి నమ్మశక్యం కానంత త్వరగానే వచ్చేస్తుంది. అయితే కొందరు దురదృష్టవంతులు తామెందుకు యీ శ్వాస సాధనలు చేస్తున్నారో, వారి లక్ష్యమేంటో తెలుసుకోకుండా పది, పదిహేనేళ్ళ బట్టీ చేస్తూనే ఉన్నారు. వారిని విమర్శించేందుకు కాదు గురుదేవులు పేర్కొంది. లక్ష్యహీనమైన సాధన నిరర్థకమని వారి ఆవేదన. (సాధన మొదలైనప్పటినుంచి ఫలితాలను అందించే శ్వాస సాధనలు ఆరు భాగాల శ్వాసమహావిజ్ఞాన్ ద్వారా అందించబడ్డాయి. దాన్ని అందరూ వుపయోగించు కోగలరని ఆశిస్తున్నాము.)

కేవల కుంభకస్థితి సాధించినవారు చాలా బాగా నిద్రపోతారు. మామూలుగా నిద్రపోయే సామాన్య నిద్రకి ఈ సాధకుల నిద్రకి చాలా తేడా ఉంటుంది. శ్రీ రమణ మహర్షి చిన్నతనంలో అలా నిద్రపోయేవారు. వారెంత గాఢనిద్ర పోయేవారంటే ఆయన స్నేహితుల్లో కొంతమందికి ఈయనంటే బాగా కోపంగా ఉండేది. మెలకువగా ఉన్నప్పుడు ఈయన్నేమీ చేయలేక రమణుడు నిద్రపోతున్నపుడు వచ్చి మీదపడి ఆయన్ని కసిగా కొట్టేవారు. ఐనా ఆయనకి తెలిసేది కాదు. అంత గాఢనిద్ర పోయేవారు శ్రీ రమణులవారు.

సరిగ్గా ఇలానే పరమపూజ్య గురుదేవులు శ్రీ పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్య కూడా అత్యంత గాఢంగా నిద్రపోయేవారు. ఓసారాయన ఆరు బయట మంచం మీద పడుకుని నిద్రపోతున్నారు. ఆ రాత్రి ఓ పెద్ద వానొచ్చింది. ఆకాశంలోంచి కుండలతో కుమ్మరిస్తున్నట్టుగా పడ్డంత పెద్ద వర్షమది. ఐనా వారికి మెలకువరాలేదు. మంచము, పడుకున్న పక్కతో సహా పూర్తిగా తడిసిపోయినా ఉదయం మెలకువ వచ్చాకే తెలిసిందాయనకి రాత్రి వర్షం పడ్డట్టు.

శ్రీ ఆదిశంకరాచార్య అద్వైత సిద్ధాంతం గురించి ఎన్నో విశేషాలు ప్రపంచానికందిస్తూ ఓసారి కాశీ వెళ్ళాడు. అక్కడ అనేకమంది పండితులున్నారు. తెలిసికొని మండనమిశ్రుడు అనే పండితుని చిరునామాకోసం వాకబు చేస్తున్నారు.



అక్కడవాళ్ళు కొండగుర్తుగా ఇలా చెప్పారు. 'ఎవరింట్లోనుంచి వేదమంత్రాలు చిలకపలుకుల్లా వల్లెవేస్తూ వినపడుతుంటాయో అదే మండనమిశ్రుడి ఇల్లు.'

మండనమిశ్రుడు గొప్ప పండితుడేగానీ ఆయనకు తెలిసిన పాండిత్యము ఆయన జీవితంలో ఆచరణలోకి రాలేదు. కేవలం చిలకపలుకుల్లా వల్లె వేయడం వల్ల ఏం ప్రయోజనం ? శ్రద్ధ, విశ్వాసాల గురించి చెప్తూ గురుదేవులు కేవలం విశ్వాసం ఉన్నంతమాత్రాన ఏమీ ప్రయోజనం లేదు. మన దురదృష్టం కొద్దీ శ్రద్ధ అనే మాటకు అర్థాన్ని తప్పుగా అర్థం చేసుకున్నాము. శ్రద్ధ అంటే ఆచరణ. ఉదాహరణకు ఇంగ్లీషు మందులు వాడితే ఉన్న రోగం పోయి ఇంకో రోగం వస్తుంది. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని హోమియో వైద్య విధానం పూర్తి నిరపాయకరమైనది. అలాంటి అత్యంత శక్తివంతమైన వైద్యవిధానం పట్ల విశ్వాసం ఉన్నప్పటికీ శ్రద్ధ లోపించటంవల్ల ప్రతి చిన్న, పెద్ద రోగానికి కూడా హోమియో వైపు వెళ్ళకపోవడం జరుగుతోంది. అంటే విశ్వాసం వుంది. శ్రద్ధ లేదన్నమాట.

చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్న విశ్వాసం ఉన్నా ఆచరణ శూన్యమవడాన్ని శ్రద్ధ లేకపోడం అంటారు. కోలాల వంటి కూల్‌డ్రింక్స్ తాగడం వల్ల ఆరోగ్యం పాడవుతుందనీ, పురుగు మందులు తాగడం ఎలాంటిదో ఇదీ అలాంటిదేననీ చిలకపలుకుల్లా వల్లించేవాళ్ళే, వాళ్ళు తాగుతూ వాళ్ళ పిల్లలచేత ఈ కూల్‌డ్రింక్స్ తాగించడం చాలా విచారించాల్సిన విషయం. శ్రద్ధ లేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరుగుతోందని తెలుసుకోవాలి. కాబట్టి ఇక్కడ విశ్వాసం అంటే జ్ఞానం, శ్రద్ధ అంటే ఆచరణ. దీన్ని మనం ఎంత చక్కగా అవగాహన చేసుకోగల్గితే అంత అదృష్టవంతులం.

మనకు పదాలు తెలుసు కానీ అర్థాలు తెలీవు. పదము + అర్థము. కళ్ళు ...రిచి చూస్తే ఈ కనబడుతోన్న పదార్థాలన్నీ కలిసి ప్రపంచమైంది. "ఈ ప్రపంచం ...కు సుఖశాంతులు ఇవ్వాలంటే, నీకు అనుకూలంగా ఉండాలంటే ఇదిగో ఇలా ...లు" అని చెప్పిన పదాలను వల్లెవేస్తూ కూర్చుంటే సరిపోదు. శ్రద్ధ అవసరం. [illegible]

ఋషులు అనబడే 'వేదిక్ సైంటిస్ట్'లు ఓ అద్భుతమైన విధానాన్ని అందించారు. అదే యజ్ఞ విధానం. యజ్ఞము ద్వారా నీ కోరిక ఏదైనా సరే తీరిపోతుంది. అలాంటివెన్నైనా సరే తీరిపోతాయి. ఇదే విషయాన్ని భగవాన్ శ్రీకృష్ణ కూడా తెలియజేశాడు.

సహయజ్ఞాప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతి: ।
అనేన ప్రసవి ష్యధ్వమేషవో2స్త్విష్ట కామధుక్ ॥ (3 అ. 10 శ్లో)

కామధుక్ అంటే ఏదో ఒకటో రెండో కోరికలను తీర్చుకోవడం కాదు. ఎన్ని కోరికలైనా సరే యజ్ఞాన్నుంచి పిండుకోవడం. మన ప్రాచీన ఋషులు ఎంతలా చెప్పారంటే 'నువ్విలా చెయ్యి. నీక్కావాల్సిన ఫలితాలు వస్తాయి.' అన్నారు. ఓ యంత్రం పనిచేస్తుంటుంది. ఆ యంత్రం అలా పనిచెయ్యడానికి దానివెనుక వున్న సైన్సు నీకు తెలియాల్సిన అవసరం లేదు. తెలిస్తే మంచిదే. అది వేరే విషయం. స్విచ్ వేస్తే ఫ్యాన్ తిరుగుతుంద అన్నంత ఇదిగా అనేకం అందించారు. అలాంటివాటిల్లో యజ్ఞ విధానం ఒకటి. య:+జ్ఞ = తెలిసి చేయబడేది యజ్ఞము. యజ్ఞము చేసుకొని కోరికలు తీర్చుకోడానికి యజ్ఞవిద్య తెలియాల్సిన పనిలేదు. తెలిస్తే మంచిదే. నేడు ఈ మానవజాతి ఈ విధానాన్ని పూర్తిగా మర్చిపోయింది. దీన్ని మనం సరిజేసేందుకు ప్రయత్నం చేయడం ఋషుల ఆవేదనలో భాగం పంచుకున్నట్టు అవుతుంది. ఇదంతా ఎందుకు చెప్తున్నారంటే విశ్వాసముతో కూడిన శ్రద్ధ ఎంతో అవసరం. అంటే విషయం తెల్సినంత మాత్రాన ఏమి ప్రయోజనం? ఆచరణ ఉండాలి ! అని చెప్పారు. రావణుడు గొప్ప తపశ్శాలి. కొన్ని సందర్భాల్లో రావణుడు చేసిన తపస్సు ఋషులు కూడా చేయలేదేమో అనిపిస్తుంది. అతడు గొప్ప తపశ్శాలే కాదు మహాశక్తివంతుడు, పరాక్రమశాలి కూడ. అంతేకాదు అద్భుతమైన జ్ఞాని కూడా. ఆయన యజ్ఞ విద్యలో నిష్ణాతుడు. ఆ మాటకొస్తే ఒక్క యజ్ఞ విద్య కాదు. అనేక విద్యలను ఆయన అవపోసన పట్టాడు. అంతెందుకు. వాల్మీకి మహర్షే "రావణాసురుడంతటి గొప్పవాడు ఇంతకు ముందు లేడు ఇక ముందు రాడు." అని కీర్తించాడు. మరి అంత మహామహుణ్ణి నేటికీ అందరూ



తిట్టుకునేవారే. ఎందుకలా జరిగింది ? శ్రద్ధావిశ్వాసాల్లో ఆయనకు కేవలం శ్రద్ధలోపించడమే. శ్రద్ధ లేకపోవడం వల్లనే ఆయన అసురుడు అనిపించుకున్నాడు. ఆ శ్రద్ధ లేకపోవడం వల్లనే నశించిపోయాడు. కాబట్టి శ్రద్ధా విశ్వాసాలకు మనం ప్రాముఖ్యతనివ్వాల్సి వుంది. భగవద్గీతలో శ్రద్ధాత్రయ విభాగం చక్కగా చదివితే మనకిలాంటి విషయాలన్నీ తెలుస్తాయి.

మానవుడికి ఉన్న అన్ని భయాల్లోకీ మరింత విపరీతమైన భయం మృత్యుభయం. దాదాపు మనుషులంతా చావంటే భయపడతారు. ఎవరికీ అదంటే యిష్టముండదు. మన భారతీయ ఋషులు మనకన్నింటికంటే ముందుగా ఉపదేశిస్తున్న ప్రధానాంశములో ఇది మొట్టమొదటిది. "మీరు మృత్యువు అని దేనినైతే అనుకుంటున్నారో అదసలు మృత్యువే కాదనీ, వాస్తవానికి అసలు మృత్యువేలేదనీ, ప్రతి ఒక్కరు అమరుడేననీ, ఏదైతే శరీరాన్ని వదిలిపెట్టడమని అంటామో దాన్ని మృత్యువని పొరబడుతున్నారనీ, వస్తూపోతున్న శరీరాలు అత్యంత సహజమనీ, నిద్రపోవడం నిద్ర మేల్కోవడం అనేవి ఎలా మృత్యువుకాదో అలాగే శరీరం వదలడం - శరీరం ధరించడం కూడా మృత్యువు కాదని, అవి ప్రకృతి సిద్ధమైన సహజక్రియలనీ" చెప్పేందుకు ఋషులచే చేయబడుతోన్న ఓ ప్రయత్నమిది.

కర్మసిద్ధాంతంలో 'నాటు - కోసుకో' అనే సూత్రానికి ఎంతో ప్రాధాన్యత యివ్వబడిందని చెప్పుకున్నాం కదా ! ఈ అంశం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఎంతోమంది తమ భవిష్యత్తును కష్టాలమయంగా మార్చుకునేందుకు ఎంతలా ప్రయత్నం చేస్తున్నారో తెలుసుకుంటే చాలా ఆందోళనగా వుంటుంది. కొందరు యిలాంటివి తెలుసుకున్నప్పటినించీ ఆచరించవలసి వస్తుందనీ, అలా ఆచరించకపోతే అదో గిల్టీగా మారి నిరంతరం చేయలేకపోతున్నామనే బాధ తొలుస్తూ వుంటుందని అసలు తెలుసుకునేందుకే ప్రయత్నించడం లేదు. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై చిన్న చిన్న కుటుంబాలుగా ఏర్పడ్డాక ఈ సమస్య మరీ జటిలమైపోయింది. తల్లీదండ్రీ ఇద్దరూ ఉద్యోగస్తులవకపోతే, రెండు రెండు

ఋషులు అనబడే 'వేదిక్ సైంటిస్ట్'లు ఓ అద్భుతమైన విధానాన్ని అందించారు. అదే యజ్ఞ విధానం. **యజ్ఞము ద్వారా నీ కోరిక ఏదైనా సరే తీరిపోతుంది. అలాంటివెన్నైనా సరే తీరిపోతాయి.** ఇదే విషయాన్ని భగవాన్ శ్రీకృష్ణ కూడా తెలియజేశాడు.

సహయజ్ఞాప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతి: ।

అనేన ప్రసవి ష్యధ్వమేషవో஽స్త్విష్ట కామధుక్ ॥ (3 అ. 10 శ్లో)

కామధుక్ అంటే ఏదో ఒకటో రెండో కోరికలను తీర్చుకోవడం కాదు. ఎన్ని కోరికలైనా సరే యజ్ఞాన్నుంచి పిండుకోవడం. మన ప్రాచీన ఋషులు ఎంతలా చెప్పారంటే 'నువ్విలా చెయ్యి. నీక్కావాల్సిన ఫలితాలు వస్తాయి.' అన్నారు. ఓ యంత్రం పనిచేస్తుంటుంది. ఆ యంత్రం అలా పనిచెయ్యడానికి దానివెనుక వున్న సైన్సు నీకు తెలియాల్సిన అవసరం లేదు. తెలిస్తే మంచిదే. అది వేరే విషయం. స్విచ్ వేస్తే ఫ్యాన్ తిరుగుతుంది అన్నంత ఇదిగా అనేకం అందించారు. అలాంటివాటిల్లో యజ్ఞ విధానం ఒకటి. య:+జ్ఞ = తెలిసి చేయబడేది యజ్ఞము. యజ్ఞము చేసుకొని కోరికలు తీర్చుకోడానికి యజ్ఞవిద్య తెలియాల్సిన పనిలేదు. తెలిస్తే మంచిదే. **నేడు ఈ మానవజాతి ఈ విధానాన్ని పూర్తిగా మర్చిపోయింది.** దీన్ని మనం సరిజేసేందుకు ప్రయత్నం చేయడం ఋషుల ఆవేదనలో భాగం పంచుకున్నట్టు అవుతుంది. ఇదంతా ఎందుకు చెప్తున్నారంటే **విశ్వాసముతో కూడిన శ్రద్ధ ఎంతో అవసరం.** అంటే విషయం తెల్సినంత మాత్రాన ఏమి ప్రయోజనం? ఆచరణ ఉండాలి ! అని చెప్పారు. రావణుడు గొప్ప తపశ్శాలి. కొన్ని సందర్భాల్లో రావణుడు చేసిన తపస్సు ఋషులు కూడా చేయలేదేమో అనిపిస్తుంది. అతడు గొప్ప తపశ్శాలే కాదు మహాశక్తివంతుడు, పరాక్రమశాలి కూడ. అంతేకాదు అద్భుతమైన జ్ఞాని కూడా. ఆయన యజ్ఞ విద్యలో నిష్ణాతుడు. ఆ మాటకొస్తే ఒక్క యజ్ఞ విద్య కాదు. అనేక విద్యలను ఆయన అవపోసన పట్టాడు. అంతెందుకు. వాల్మీకి మహర్షే "రావణాసురుడంతటి గొప్పవాడు ఇంతకు ముందు లేదు ఇక ముందు రాడు." అని కీర్తించాడు. మరి అంత మహామహుణ్ణి నేటికీ అందరూ



తిట్టుకునేవారే. ఎందుకలా జరిగింది ? శ్రద్ధావిశ్వాసాల్లో ఆయనకు కేవలం శ్రద్ధలోపించడమే. శ్రద్ధ లేకపోవడం వల్లనే ఆయన అసురుడు అనిపించుకున్నాడు. ఆ శ్రద్ధ లేకపోవడం వల్లనే నశించిపోయాడు. కాబట్టి శ్రద్ధా విశ్వాసాలకు మనం ప్రాముఖ్యతనివ్వాల్సి వుంది. భగవద్గీతలో శ్రద్ధాత్రయ విభాగం చక్కగా చదివితే మనకిలాంటి విషయాలన్నీ తెలుస్తాయి.

మానవుడికి ఉన్న అన్ని భయాల్లోకీ మరింత విపరీతమైన భయం మృత్యుభయం. దాదాపు మనుషులంతా చావంటే భయపడతారు. ఎవరికీ అదంటే యిష్టముండదు. మన భారతీయ ఋషులు మనకన్నింటికంటే ముందుగా ఉపదేశిస్తున్న ప్రధానాంశములో ఇది మొట్టమొదటిది. "మీరు మృత్యువు అని దేనినైతే అనుకుంటున్నారో అదసలు మృత్యువే కాదనీ, వాస్తవానికి అసలు మృత్యువేలేదనీ, ప్రతి ఒక్కరు అమరుడేననీ, ఏదైతే శరీరాన్ని వదిలిపెట్టడమని అంటామో దాన్ని మృత్యువని పొరబడుతున్నారనీ, వస్తూపోతున్న శరీరాలు అత్యంత సహజమనీ, నిద్రపోవడం నిద్ర మేల్కోవడం అనేవి ఎలా మృత్యువుకాదో అలాగే శరీరం వదలడం - శరీరం ధరించడం కూడా మృత్యువు కాదని, అవి ప్రకృతి సిద్ధమైన సహజక్రియలనీ" చెప్పేందుకు ఋషులచే చేయబడుతోన్న ఓ ప్రయత్నమిది.

కర్మసిద్ధాంతంలో 'నాటు – కోసుకో' అనే సూత్రానికి ఎంతో ప్రాధాన్యత యివ్వబడిందని చెప్పుకున్నాం కదా ! ఈ అంశం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఎంతోమంది తమ భవిష్యత్తును కష్టాలమయంగా మార్చుకునేందుకు ఎంతలా ప్రయత్నం చేస్తున్నారో తెలుసుకుంటే చాలా ఆందోళనగా వుంటుంది. కొందరు **యిలాంటివి తెలుసుకున్నప్పటినించీ ఆచరించవలసి వస్తుందనీ, అలా ఆచరించకపోతే అదో గిల్టీగా మారి నిరంతరం చేయలేకపోతున్నామనే బాధ తొలుస్తూ వుంటుందని అసలు తెలుసుకునేందుకే ప్రయత్నించడం లేదు.** ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై చిన్న చిన్న కుటుంబాలుగా ఏర్పడ్డాక ఈ సమస్య మరీ జటిలమైపోయింది. తల్లీదండ్రీ ఇద్దరూ ఉద్యోగస్తులవకపోతే, రెండు రెండు

నాలుగు చేతులా సంపాదించకపోతే ఇంకేమైనా వుందా ? అని ఆలోచించుకొని జీతంరాళ్ళ కోసం తెల్లవారేసరికల్లా ఇద్దరూ చెరోవైపుకు పరిగెత్తుతూ, వారి పిల్లల సంరక్షణ ఏ ఆయా చేతికో అప్పగించేస్తున్నారు. దాంతో మొదలవుతోంది అసలు చిక్కు. మన పిల్లల బరువు బాధ్యతలు నేడు తీసుకున్న ఈమెకు భవిష్యత్తులో (పురుజన్మలో) మనమంతా పిల్లలతో సహా ఋణము తీర్చుకోవల్సి వుంటుందనే విషయాన్ని మర్చిపోతున్నాము. మనము మన పిల్లలు ఆమెకు ఊడిగం చేయాల్సిన పరిస్థితులు మనమే కల్పించుకుంటున్నాం. దీన్ని గురించి ఆలోచించండని ఋషుల యొక్క ఆవేదనాపూర్వక సూచనగా తెలియజేయబడుతోంది.

అలాగే ఈ ఋణానుబంధాన్ని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోకపోతే మనం ఊహించని విధంగా భవిష్యత్తులో పరిస్థితులు తారుమారవుతాయి. నేడు వృద్ధాశ్రమాలను ఎక్కడబడితే అక్కడ పెట్టేస్తున్నారు. ఋషులు దీన్ని వ్యతిరేకిస్తున్న సంగతి చాలామందికి తెలీదు. వృద్ధులకు, వికలాంగులకు, రోగగ్రస్థులకు, అనాథలైన నిస్సహాయులకు కష్టసమయంలో సేవ చేయొద్దని వారి ఉద్దేశ్యం కాదు. సహాయ సహకారాలందించొద్దనీ కాదు. వృద్ధాశ్రమం పేర కొంతమందిని పోగుచేసుకొని వారికి సేవచేయడం, వాళ్ళని కూచోపెట్టి తిండిపెట్టడం, పని చేయగలిగే సామర్థ్యం వున్న వాళ్ళ బరువు బాధ్యతలు కూడా నెత్తిమీదేసుకోవడం వల్ల భవిష్యత్తులో కర్మసిద్ధాంతం ప్రకారం పరిస్థితి తిరగబడి తారుమారై వాళ్ళని, మిమ్మల్ని ఇరకాటంలో పడేస్తుంది. 'గతంలో వారి జీవితాల్లోని బాధ్యతలను విస్మరించిగానీ, జీవితాన్ని సరిగా ఓ పద్ధతిగా గడపకపోవడం వల్ల గానీ చాలామంది వృద్ధులకు ఆశ్రమాల్లో చేరాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అలాంటివారిని ఆదరించి ఆశ్రమం పేరుతో సేవా సహకారాలు చేయడంతోపాటు. వాళ్ళని సమాజంలోని తీసుకురావాలి సమస్త సౌకర్యాలు వారు కూచున్నచోటే కల్పించడం కాకుండా, వారి చే సమాజానికి ఉపయోగపడే పనులేవైనా వుంటే చేయించాలి. శారీరకంగా శ్ర చేయలేనివారి జ్ఞానాన్ని ప్రతిభను ఉపయోగించుకోండి!' అని ఋషులు ఆందోళన తెలియజేస్తున్నారు.



అష్టాంగ యోగ విధానములో యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అనేవి చెప్పబడ్డాయని మనందరికీ తెలుసు. యమములు ఐదు. నియమములు ఐదు.

"అహింసా సత్యాస్తేయ బ్రహ్మచర్యా పరిగ్రహా యమా:"

(ప.యో.సూ:- సాధనాపాదం-30 వ సూ)

అహింసా పరమోధర్మ: ఇది అందరికీ తెలిసిన ఆర్యోక్తి. హింస చేయడం ఎంత పాపమో దాన్ని సమర్థించడం, ప్రోత్సహించడం కూడా అంతే పాపం. పశువుల్ని, పక్షుల్ని, చేపల్ని, గ్రుడ్లను తినడం అత్యంత హేయమైనది. అంతేకాదు జంతు చర్మాలతో చేసిన బెల్టులు, పర్సులు, బూట్లులాంటివి వాడడం కూడా ఒక విధంగా హింసని ప్రోత్సహించడమే. అలాగే పట్టుబట్టలు కట్టుకొని పూజలు, పురశ్చరణలు చేయడం చాలాకాలం నుంచి మనకో ఆచారంగా నడుస్తోంది. ఇది వరకు రోజుల్లో పట్టు సహజసిద్ధంగా దొరికేది. ఇప్పుడు ఒక పట్టుబట్ట నేయడం కోసం కొన్ని వేల పట్టుపురుగుల్ని చంపాల్సివస్తోంది. అది కూడా ఎంతో కిరాతకంగా చంపితేగాని తయారవడం లేదు. అలాంటి పట్టువస్త్రాలు కట్టుకొని దైవ కార్యక్రమాలు చేయడం వల్ల ఋషులయొక్క అనుగ్రహాశీస్సులు రాకపోగా మన నీచమైన మానసికస్థితికి, అమాయకపు చేష్టలకు ఆ మాతృహృదయాలు వ్యాకులపడుతున్నాయని గ్రహించాల్సి వుంది. అహింసావ్రతాన్ని చక్కగా పాటించిన గాంధీజీ మన జాతిపిత అయ్యాడు. అహింస పాటించడం అంటే ఇంకొంచెం లోతుగా చెప్పారు. మన మాటలతో కూడా ఎవరికీ ఎలాంటి బాధను కలిగించకూడదు. ఊహలో కూడా హింసకు సంబంధించిన ఆలోచనలు కూడా రానీయకుండా ఉండగలగాలి. అలాంటివారి చుట్టూ గర్భశత్రువులున్నప్పటికీ వీళ్ళనేమీ చేయలేరు. ఇంకా అహింస పాటించేవాళ్ళ దగ్గర ఎంత కోపిష్ఠులైనా, కిరాతకులైనా శాంతంగా మసలుకుంటారు. దీన్ని గాంధీజీ జీవితంలో మనం చూడొచ్చు. బుద్ధుడిని చంపేద్దామని వచ్చిన అంగుళీమాలుడు బుద్ధుడిని చూడగానే అతని ఆలోచన మారిపోయింది. అంతేగాదు అతని ఆలోచన మారిపోయి అతనికి శిష్యుడైపోయాడు.

తరువాత సత్యము. అబద్ధమాడకపోవడమే కాదు. సత్యం అంటే మరోటి వుంది. మహాత్ములు చెప్పింది బుర్రకెక్కించుకొని నడుచుకోవడం, ఇంకా లోతుకెళితే సత్యమనే పదము ఆత్మకు సంబంధించింది. ఆత్మే సత్యము అని తెలుసుకునేందుకు ప్రయత్నించాలి. దీనినే సమర్థ సద్గురుదేవులు డాక్టర్ శ్రీ మారెళ్ళ శ్రీరామకృష్ణ M.Sc., Ph.d.గారు 'ఆత్మవలె జీవించాలి' అని చెప్తారు. మనం అలా ఎలా జీవించాలి అన్న ప్రశ్నకు సమాధానమే 'గురుచరిత్ర'. ఏ గురువైనా వారి అంత్యకాలంలో ఇచ్చిన సందేశం ఒక్కటే. My life is my message. అంటే ఓ ఆత్మ ఎలా జీవిస్తుందో వాళ్ళు అలా జీవించి చూపించారు. అందుకే గురుచరిత్రలు బాగా చదవన్నారు.

తరువాత అస్తేయము. దొంగబుద్ధి లేకుండా వుండడం. యిది మనకు తెలుసు. యిక నాలుగోది బ్రహ్మచర్యము అంటే స్త్రీ, పురుషులను కామదృష్టితో చూడకుండా ఉండడమే కాదు మహాత్ముల అడుగుజాడల్లో నడుచుకుంటుండాలి. అస్తేయము పాటించినవాళ్ళకి భూమిలో అదృశ్యంగా వున్న వస్తువులేకాక నిధి నిక్షేపాలు కూడా కనిపిస్తాయి. బ్రహ్మచర్యం పాటించేవాళ్ళకి శారీరక, మానసిక శక్తిసామర్థ్యాలు పెరుగుతాయి. అపరిగ్రహాన్ని అంటే ఇంకోళ్ళ ఆస్తిపాస్తులు, వస్తువులు ఆశించకుండా ఉండడం. దీన్ని అభ్యసించిన వారికి జన్మ జన్మల రహస్యాలు తేటతెల్లమవుతాయి. ఈ ఐదింటిని యమము అంటారు. సాధారణంగా ఈ ఐదింటినీ పాటించాలంటే మనకు తగిన శ్రద్ధ ఉండదు. యముడనేవాడు ఈ యమములు ఐదింటినీ చక్కగా పాటించేట్లు మనకు క్రమశిక్షణ నేర్పుతాడు. యముడు పేరు వినగానే చాలామందికి భయమేస్తుంది. అలా భయపడకూడదు. ఆయన పట్ల మనం భక్తి కలిగి వుండాలి. పరమ పవిత్రమైన సద్గుణాలను, ఇంద్రియ నిగ్రహాన్ని మనకు నేర్పించేందుకు బాధ్యత తీసుకున్న ఆ యమధర్మరాజు పట్ల మనం ప్రేమను, భక్తిని ప్రదర్శించాలి.

దీనిలో అహింసను చక్కగా పాటించేవాళ్ళకి చుట్టూ వున్నది పరమ శత్రువులైనా శాంతంగా మసలుకుంటారు. సత్యమును ఆచరించేవారు వాక్ శుద్ధికలవాళ్ళవుతారు. అస్తేయము అభ్యసించేవాళ్ళకి భూమిలోపలున్న అదృశ్య



వస్తువులు కనపడతాయి. బ్రహ్మచర్యం పాటించేవాళ్ళకి శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. అపరిగ్రహం పాటించే వాళ్ళకి జన్మజన్మల రహస్యాలు తేటతెల్లమవుతాయి.

అరుణాచలంలోని శ్రీ రమణ మహర్షి ఆశ్రమంలో ఓ బోర్డు మీద యిలా వ్రాసి ఉంటుంది. "మృత్యువుతో ఆయన అనుభూతి" అని. బయటినుంచి మధ్యాహ్నం పూట యింటికొచ్చాడాయన రోజూలానే ఓ రోజు. మేడమీద గదిలోకెళ్ళాడు. ఎందుకో ఆయనకి చచ్చిపోతానేమోనని అనిపించింది. భయపడ్డాడు. అక్కడున్న బల్లమీద పడుకున్నాడు. మృత్యుముఖంలోకి వెళ్ళిపోతున్నట్టు అనుభూతి చెందాడు. అచ్చు చనిపోయిన వ్యక్తిలా అలా పడుకుండిపోయాడు. అలా నిద్రపట్టేసిందాయనకి నిద్రలేస్తూనే రమణ మహర్షిగా మారిపోయాడాయన.

"మనకూ చావంటే భయమే. మనమూ నిద్రపోతుంటాం. లేస్తుంటాం. శవమంటే కదలక మెదలక అలా పడుంటుందని మనకీ తెలుసు. మరి మనం నిద్ర నుంచి లేచాక మనలో ఏమి మార్పులొస్తున్నాయి ? మనలో ఏమన్నా ఎదుగుదల కనిపిస్తోందా ? మనకు అలా ఎందుకు అనుభూతి రావట్లేదు ? "అని మనలో ఆలోచన పుట్టాలి. మహాత్ములేం చెప్తున్నారంటే ప్రతి రోజూ నిద్ర పేరుతో మీరు మృత్యు ముఖంలోకే వెళుతున్నారు. ఈ మాటకి గాభరా పడకూడదు. నిద్రకు, మృత్యువుకు పెద్ద తేడాలేదు. ముందా విషయాన్ని చక్కగా అవగాహన చేసుకోవాలి. మనం రోజూ నిద్రపోతుంటాం. ఐతే రాత్రి నిద్రలో కెళ్ళి ఉదయాన్నే నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకుని నిన్నటి రాత్రి ఏయే పనులు ఎక్కడెక్కడి వరకు చేసి ఆపేశామో మరుసటిరోజు వాటిని తిరిగి కొనసాగిస్తుంటాం. మృత్యువనే దాన్లో కూడా సరిగ్గా యింతే. కాకపోతే చిన్న తేడా ఉంది. ఈ శరీరంలో నిద్రపోయి ఇంకో శరీరంలో నిద్రలేస్తాం. మిగతావన్నీ మామూలే. పాత శరీరంతో ఎక్కడెక్కడ ఏయే పనులు చేస్తూ చేస్తూ ఆపామో మనకి తెలీకపోయినా సరిగ్గా ప్రకృతి దాని కొనసాగింపే మనచేత చేయిస్తుంటుంది. మన ఋషులు మనకు అమరత్వ విద్య గురించి చెప్తూ యీ రహస్యాన్ని తెలియజేశారు.

దీని తర్వాత అమరత్వానికి సంబంధించిన **అతి ప్రధానమైన** ఓ రహస్య సాధనను యిక్కడందిస్తున్నారు. ఈ సాధన అగ్నివలె మనల్ని పైపైకి తీసుకెళ్ళగలదని ఋషుల యొక్క వాక్కు 'యీ సాధన నిజంగా అత్యంత కీలకమైనది. ఎంతో గొప్పది కూడా' అన్నారు.

**"ఓమిత్యేతదక్షర ముద్గీథముపాస్యేత"**

'ఓం' అనే ఏకాక్షరాన్ని ఉద్గీథం అంటే గొంతెత్తి గానం చేయడం వల్ల మీ శరీరంలోని ప్రాణశక్తి అద్భుతమైన రీతిలో, మీరు ఊహించని విధంగా బలోపేతం అవుతుంది. ఎప్పుడైతే ప్రాణం యొక్క శక్తి సామర్థ్యాలు పెరిగాయో మన శరీరము, ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి అన్నీ శుద్ధి చేయబడి శక్తివంతమౌతాయి. **ఈ రహస్యాన్ని మనం నిరంతరం గుర్తుంచుకోవాలి.** రష్యన్ మహాయోగిని ఐన మేడమ్ బ్లావెట్స్కీ "నేను ఓంకారం చేత ఏడుసార్లు తిరిగి తిరిగి పుట్టాను, రక్షింపబడ్డాను. ఆశ్చర్యకరమైన రీతిలో ఓంకారముతో ఉద్ధరించబడ్డాన"ని చెప్పారు.

గొంతెత్తి ఓంకారాన్ని గానం చేయడం అంటే ఎలాగ ? అనేది మనం కాస్త మనసుపెట్టి గ్రహించాలి. ఓ... అని మనం గొంతెత్తి అంటున్నపుడు **ఆ శబ్దాన్ని మనం వినాలి.** అలా వింటూ ఓంకారం చేయడం వల్ల మన మనస్సు, మన ప్రాణము రెండూ మన శరీరంలో జొరపడి మనం ఊహించని మార్పులు తెస్తుంది. **దీన్నే కఠోపనిషత్‌లో నచికేతాగ్ని విద్యగా చెప్పబడింది.** ఆధ్యాత్మిక విద్య మొత్తం కూడా ఓంకారాన్ని గురించి తెలుసుకోడమే. ఇలా ఓంకారాన్ని మూడు స్థాయిలలో మనం ఉచ్ఛారణ చెయ్యాల్సి ఉంటుంది. ఈ ఓంకార సాధననే త్రయీవిద్యగా మన ఋషులందించారు. పేర్లు మార్పు తప్ప విషయం ఒకటేనని మనకు స్పష్టంగా అర్థమవ్వాలి.

నచికేతాగ్ని విద్యలో యీ ఓంకారాన్ని ఎలా ఉచ్చరించాలో యిక్కడ తెలియజేస్తున్నారు. మొదట ఓంకారము మన కంఠము కంటే తక్కువ స్థాయి శృతిలో ఉచ్చరించాలి. అంటే మంద్ర స్థాయిలో ఉచ్చరించే దీన్ని ధుహానా ధేను: అని వర్ణిస్తూ 'యిలా ఉచ్చారణ చేయటం వల్ల మనలోని సరస్వతీ శక్తి మేలుకుని



పాడి ఆవు వలె ప్రజ్ఞను మనకు ధారాదత్తం చేస్తుంది.' అని ఋషులు పేర్కొన్నారు.

మామూలు స్వరంతో రెండవ స్థాయి ఓంకారాన్ని ఉచ్చరించాలి. దీనినే 'నందిని ధ్వని' అని ఋషులు పేర్కొన్నారు. ఈ నందినీదేవినే దిలీప మహారాజు, ఆయన భార్య ఐన సుదక్షిణాదేవి సేవించుకుని ధన్యులైనారు.

ఇక మూడవ ఓంకారము యొక్క స్థాయి మామూలు కన్నా పై శృతిలో ఉచ్ఛరింపబడుతుంది. దీనివల్ల సమస్త దేవతల యొక్క సహాయసహకారాలు అనుగ్రహాశీస్సులు పుష్కలంగా లభిస్తాయి.

యీ ఓంకారోపాసకులు మూడు రకాలైన సత్కర్మలు తప్పక ఆచరించాలి! దీనిని 'త్రికర్మకృత్' అంటారు. 'మూడు రకాలైన కర్మలను చక్కగా ఆచరింపవలసి వున్నది' అని అర్థము. మొదటిది భౌతిక కర్మ. శరీరంతో చేసేది. ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడం, దానధర్మాలు చేయడం రోగార్తులకు వైద్యం చేయుట, చేయించడం. రెండోది మానసికమైనటువంటి' కర్మలు. ఎప్పుడెప్పుడు ఏమేమి చేయాలి ? పది మందికీ పనికి వచ్చేట్టుగా, గురువులకు పెద్దవాళ్ళకు సంబంధించిన పనులు ఎలా చేయాలి ? అని ఆలోచించుకోవాలి. ఇతరులనుంచి మంచినే గ్రహించాలి. ఇక మూడవది వాచికమైనటువంటి సత్‌కర్మలు. ఇదొక దివ్యమైనటువంటి తేజస్సునిస్తుంది. "ఈ మూడు కర్మలు చక్కగా ఆచరించినప్పుడు జన్మమును మృత్యువును అవలీలగా దాటగలుగుతారు. శాశ్వతమైన వెలుగుగా ప్రకాశిస్తారు." అని యమధర్మరాజు నచికేతునికి ఉపదేశించిన మహావాక్యాలుగా అందించబడ్డాయి.

యీ సందర్భంగా నచికేత్రాగ్ని హోత్రం గురించి కూడ తెలియజేశారు.

పైన చెప్పిన ఈ నచికేతాగ్ని విద్య నూటికి నూరుశాతం ఫలితాలనివ్వాలంటే మనోవాక్కాయ కర్మలను ఏకీకరణం చేయాలి. అంటే మన మనసులో వచ్చే ఆలోచనలకు తగ్గట్టే మన వాక్కులు ఉండేలా చూసుకోవాలి. అంతేగాకుండా మన ద్వారా జరుగుతోన్న పనులు కూడా మన ఆలోచనలకు, మాటలకు అనుగుణంగా ఉండాలి. అంటే మనసులోని మాటలే మాట్లాడాలి. మాటల

రూపంలో చెప్పింది ఆచరణ రూపంలో చేయాలి. మన జ్ఞానేంద్రియాలు ఐదూ కూడా మన మనసు చెప్పినట్టు వినాలి. అలాగే మన ఐదు కర్మేంద్రియాలు బుద్ధిగా ప్రవర్తించాలి. అలా మన మనోవాక్కాయ కర్మలను సరిచేసుకునేందుకు ప్రయత్నించాలి ! మనకు సంవత్సరంలో వచ్చే ఉత్తరాయణ, దక్షిణాయణాలు రెంటినీ మనం ఉపయోగించుకునేందుకు కూడా ప్రయత్నించాలి ! ఉత్తరాయణం మనసు నుపయోగించుకోడానికీ, దక్షిణాయనం బుద్ధినుపయోగించుకోడానికీ అనుకూల సమయాలు. సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాలు కూడా ఈ నచికేతాగ్ని విద్యకు (ఓంకారసాధనకు) అత్యంత అనుకూలమైనవి. దీంతో మన ప్రాణశక్తులు, జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాలు మంచి జీవనీయశక్తి ఉపయోగ పడుతుంది. యీ సందర్భంగా మనకు గురుస్థానం గురించి తెలియజేశారు. ఈ నచికేతాగ్నిహోత్రము చేయదల్చుకున్నపుడు మనింటిలో ఓ మూల 12 ఇటుకలతో ఓ యజ్ఞకుండాన్ని అమర్చుకుని ఈ సాధన చేయగలిగితే అమోఘమైన ఫలితాలుంటాయని తెలియజేయబడుతోంది. ఈ 12 ఇటుకలతో నిర్మింపబడిన యజ్ఞగుండాన్నే గురుస్థానంగా పేర్కొన్నారు.

ఐదు జ్ఞానేంద్రియములు ప్లస్ మనసు కలిసి ఆరు. దీనికి ప్రతీకగా ఆరు ఇటుకలు క్రింది వరుసలో పేర్చాలి. ఐదు కర్మేంద్రియాలు ప్లస్ బుద్ధి కలిసి ఆరు ఇటుకలుగా పై వరుసలో పేర్చబడతాయి. ఈ మొత్తం 12 ఇటుకలతో యజ్ఞకుండం తయారైంది. ఇందులో ఉత్తరాయణానికి మరియు దక్షిణాయనానికి మారే రెండు విశేషమైన సమయాలు ఈ రెంటిలో ఒకటి మనసును ఉపయోగించుకునేందుకు ఇంకోటి బుద్ధిని ఉపయోగించుకునేందుకు చాలామంచి సమయాలు. ప్రతిరోజూ సూర్యోదయ సూర్యాస్తమయ సమయాన ఈ నచికేతాగ్ని హెూత్రానికి (ఓంకార సాధనకు లేదా త్రయీ విద్యకు) కేటాయించుకోవాలి. మనలో ఐదు ప్రాణశక్తులున్నాయి. ఈ ప్రాణశక్తులను జాగృతం చేసి మన జ్ఞానేంద్రియాల్ని కర్మేంద్రియాల్ని సక్రియ పరుస్తూ మనలో జీవనీ శక్తిని పెంపొందించుకోవాలి. అందుకోసం మనం ఐదు దీపాలు వెలిగించాలి. దీన్ని మరింత వివరంగా యిలా తెలియజేశారు.



మనలో స్ఫుటా గ్రంధి అనే ఓ గ్రంధి వల్ల మన జీవితంలో వచ్చే ఆర్థిక సమస్యలు ఆధారపడి ఉంటాయి. సుగంధభరితమైన వాతావరణం వల్ల ఈ గ్రంధి సక్రమంగా పనిచేసి మనలోని ఆర్థిక ఇబ్బందులను, అభావాన్ని తొలగిస్తుంది. అందుకోసం 5 అగరబత్తుల్ని వెలిగించుకోవాలి. వీటన్నింటినీ అనుసంధానం చేయడానికి గాయత్రీ మంత్రాన్ని ఉచ్ఛరించాలి. ఆపై గాయత్రీ మంత్ర జపానంతరం ఓంకారోపాసన చేసుకోవాలి.

పన్నెండు ఇటుకలతో ఓ యజ్ఞ గుండాన్ని అమర్చుకోవాలి. క్రింద 6 ఇటుకలు, పైన ఆరు ఇటుకలతో యజ్ఞ గుండాన్ని తయారుచేసుకొని గదిలో ఏదో ఒక మూల అలా ఉంచేసుకోవాలి. (ఆగ్నేయం మూల వీలైతే శ్రేష్ఠము. అలా ఇటుకలు పేర్చి యజ్ఞ గుండాన్ని అమర్చుకున్నాక మన సాధన చేసుకొన్నాక గదిలో యిబ్బందిగా ఉంటే ఇరుకనిపిస్తే తీసి పక్కన పెట్టవచ్చు. మరుసటి రోజు మళ్ళీ తిరిగి నిర్మించుకోవచ్చు. లేదా ఏ మంచం కిందకో, బల్ల కిందకో నెట్టివేయవచ్చు.) సాధన ప్రారంభించే ముందు యజ్ఞగుండం మీద నాలుగు మూలలా నాలుగు దీపాలు వెలిగించుకోవాలి. అలాగే (మధ్యలో) యజ్ఞ గుండం లోపల కూడ దీపం వెలిగించాలి. ఎలా పడితే అలా వెలిగించడం కాకుండా ఆ దీపాలను వెలిగించే క్రమాన్ని మనకు నేర్పారు. "మొట్టమొదటి దీపము యజ్ఞ గుండం యొక్క నైరుతి భాగంలో (యజ్ఞ గుండం మీద) వెలిగించాలి. రెండవ దీపం ఈశాన్యం మూల (యజ్ఞ గుండం మీద) వెలిగించాలి. మూడవ దీపం ఆగ్నేయం మూల (యజ్ఞ గుండం మీద) వెలిగించాలి. నాల్గవ దీపం వాయువ్యం మూల (యజ్ఞ గుండం మీద) వెలిగించాలి. ఐదవ దీపాన్ని యజ్ఞగుండం లోపల (మధ్యలో) వెలిగించాలి. ఈ దీపాలు వెలిగిస్తోన్నప్పుడు

శ్లోకం : ఓం గురుబ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః

గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః ॥

అన్న గురుప్రార్థన చేస్తూ వెలిగించుకోవాలి. ఆపైన ఐదు అగరబత్తులు వెలిగించి పెట్టుకోవాలి. అలా పెట్టుకున్నాక యథాశక్తి గాయత్రీ మంత్ర జపం చేసుకోవాలి. ఒక మాల తక్కువ కాకుండా (108 సార్లు) మంత్రజపం చేసుకోవాలి. దాని తర్వాత నాలుగు మాలలు మహాలక్ష్మీ మంత్రాన్ని చేసుకోవాలి.

**మహాలక్ష్మీ మంత్రం :-**


ఓం శ్రీం హ్రీం శ్రీం కమలే కమలాలయే ప్రసీద ప్రసీద

శ్రీం హ్రీం శ్రీం ఓం మహాలక్ష్మై నమః ॥


ఈ మంత్రాన్ని నాలుగు మాలలు చేసుకోవాలి.ఆపై ఓంకారోచ్ఛరణ చేసుకోవాలి. ఇది మొత్తము కలిపి "నచికేతాగ్ని విద్య" అని చెప్పారు.

(అ) ఇటుకల అమరిక

(ఆ) దీపాలు వెలిగించే క్రమము




పై వరుస




క్రింది వరుస

నైరుతి - 1
ఈశాన్యం - 2
ఆగ్నేయం - 3
వాయవ్యం - 4
మధ్యలో - 5

చనిపోకముందే అసలు మృత్యువంటే ఏమిటో తెలుసుకోవాలి. తర్వాత తెలుసుకోలేము. మృత్యువు గురించి తెలియాలంటే అంతకుముందే అగ్నిని గురించి తెలియాలి. అగ్నులు మూడు రకాలు. పావక, పవమాన, శుచి. పావకాగ్ని మనలోని జఠరాగ్ని, ఇది మన శరీరంలో ఉంటూ తిన్నది అరిగిస్తుంది. రెండవది పవమానాగ్ని. ఇది సూక్ష్మాగ్ని. మన బుర్రలో ఉంటుంది. ఈ అగ్నిని పుష్కలంగా కలిగినవాడు హనుమ. అందుకే ఈయన పవమాన సుతుడయ్యాడు. 'జ్ఞానినాం అగ్రగణ్యం' అనిపించుకున్నాడు. మూడవది శుచి. శ్రీసూక్తంలో చెప్పబడిన అగ్ని ఇదే. మహాలక్ష్మి కావాలనుకుంటే ఈ శుచి అనే అగ్నిని ఉపయోగించుకోవాలి.

శ్లో॥ యశ్శుచి : ప్రయతోభూత్వా జుహుయాదాద్యమన్వహం ।
**శ్రియః పంచదశర్చంచ శ్రీకామః సతతం జపేత్** ॥ (శ్రీ సూక్తము)

సమస్త వనరులు అందించే ఈ శుచి అనే అగ్ని మన అనాహత చక్రం దగ్గరుంటుంది. మన భారతీయ ఆధ్యాత్మిక ఋషులు ఆత్మ విద్యాధురంధరులు.



ప్రకృతిలోని అణువణువునీ శోధించి ఎన్నో మహా రహస్యాలను తెలుసుకున్న ప్రాచీన శాస్త్రజ్ఞులు. అందుకే **గురుదేవులు మాస్టర్ మారెళ్ళ** వారు తరచుగా అంటుంటారు. ఆధునిక శాస్త్రవేత్తలు సైన్సుని ఇంతగా అభివృద్ధి చేశారు. అయితే దాని వలన మనిషికి శాంతి లభించలేదు. మరి మన ప్రాచీన ఋషులు వేదిక్ సైంటిస్ట్‌లు అసంభవాలను సంభవాలుగా చేయగలిగే స్థాయి కలిగిన దివ్యాత్మలు. మనకు జీవించడం ఎలాగో నేర్పించిన అవ్యాజకరుణామూర్తులు. వారు అనంత మేధాశక్తి గలవారు. 'అణోరణీయాం మహతో మహీయాన్' అనే సూత్రాన్నందించారు. (as above so below) విశ్వంలో జరిగే ప్రతి వింతా మనిషి శరీరంలో కూడా జరుగుతుందని సుస్పష్టంగా తేల్చి చెప్పారు. అంతటి మహోన్నతుల గురించి తక్కువ అంచనాతో మాట్లాడకూడదు. 'ముక్కు మూసుకుని ఒకచోట కూర్చొని ముక్తి కాంతకోసమో, మోక్ష చింతనలోనో మునిగి తేలుతుంటార'ని అనుకోకూడదు. మన వేదాలనూ, ఉపనిషత్తులనూ, పురాణ గాధలనూ కాస్త జాగ్రత్తగా చదివితే ఓ విషయం మనకు స్పష్టంగా అర్థమవుతుంది. మన మహర్షులు, మహితాత్ములు మామూలు మనుష్యులతోపాటు దేవతలతో కూడా పరస్పర సంబంధాలు కలిగి ఉంటుండేవారు. ఆఖరికి దేవతలు యుద్ధాలకు వెళ్ళేప్పుడు సైతం మహర్షులనేకాదు మామూలు మనుష్యుల్ని కూడా వెంట తీసుకెళ్ళేవారు. ఈ వేదిక్ సైంటిస్టులనబడే మన ప్రాచీన ఋషులు సత్యాన్వేషణలో తీవ్రమైన సాధనలుచేసి సశాస్త్రీయంగా వాటిని నిరూపిస్తూ మనబోటి వారికి ఎంతో మార్గదర్శకులయ్యారు. వారు ఓ మహాపరంపరగా వేద విజ్ఞానాన్ని మన వైపు ప్రవహింపజేస్తూ వస్తున్నారు. దీనికి అంతులేదు. 'వేదమనగా శరీరమే. శరీరంలో లేనిది వేదాలలో చెప్పబడలేదు. వేదాలంటే పుస్తకాలు కాదు.' అంటూ ఘోషించారు. దానిలో వారి ఆవేదన అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి !

ఓ మహా సాంప్రదాయ ప్రవాహానికి ప్రతినిధులైన ఋషికూటమి వేదమనే అనంతసాగరాన్ని జీవనదిగా పొంగించారు. తమ తమ వైజ్ఞానిక ప్రయోగాత్మక విశ్లేషణలతో మనమధ్యకు తెచ్చిన వేద విజ్ఞాన సేవకులు ఆ మహనీయులు. అంతటి మహనీయులను మనం ఎట్టి పరిస్థితుల్లో కూడ తక్కువ అంచనా

వేయకూడదు. సర్వశక్తిమంతులైన వారి వాక్కులపట్ల మనం నిర్లక్ష్యం వహించకూడదు. అలా చేయడం వల్ల నష్టపోయేది నూటికి నూరు శాతము మనమేనని తెలుసుకోవాలి.

ఇదంతా మనకు ఎందుకు వివరిస్తున్నారంటే మనకు మన ప్రాచీన శాస్త్రవేత్తలైన వేదిక్ సైంటిస్ట్‌ల పట్ల (ఋషులు) సరియైన అవగాహన లేకపోవడం వల్ల పాశ్చాత్యుల భౌతిక అభ్యుదయమార్గం తప్ప వేరే గత్యంతరం లేదన్న దిగజారిన స్థితికి పడిపోయాము. మన వేదిక్ సైంటిస్ట్‌లు ఏనాడో వేల వేల సంవత్సరాల క్రితమే కనిపెట్టిన వాటి పట్ల మనకు అసలు అవగాహన లేదు. వాటిలో కొన్ని విదేశీ ఆధునిక శాస్త్రజ్ఞుల ద్వారా కనిపెట్టబడ్డాయని తెలుసుకొని వారినుంచి మనం నేర్చుకునేందుకు మనం ప్రయత్నిస్తున్నాం. ఇది కేవలం మన అమాయకత్వమే.

నక్షత్రవిద్య (ఖగోళశాస్త్రం), క్షత్ర విద్య (యుద్ధ విద్య, ధనుర్వేద విద్య), రాశి విద్య (బీజగణితం, మాథమేటిక్స్) దైవ విద్య (ప్రకృతికి సంబంధించిన శాస్త్రం – Natural Science) నిధి విద్య (The Science of Time & Space) మొదలైనవి తను నేర్చుకున్నట్టు నారదుడు సనత్కుమారుడితో చెప్పినటువంటి సందర్భం మనకు ఛాందోగ్యోపనిషత్‌లో కనిపిస్తుంది. దాన్ని బట్టి ఆయా విద్యలు, శాస్త్రాలు ఎంతటి పురాతనమైనవో తెలుస్తోంది కదా ? భరద్వాజ మహర్షి 'యంత్ర చింతామణి' అనే గ్రంథం వ్రాస్తూ 'బృహద్విమాన శాస్త్రమ'ని విమానాల తయారీ గురించి. ఆ విమానాలు నడిపే వాళ్ళు ఎలా ఉండాలి ? ఏం తినాలి ? అనే సూక్ష్మ అంశాలతోపాటు యుద్ధ విమానాల గురించి కూడ ప్రస్తావించాడు. భరద్వాజుడే కాకుండా జైమిని, నారాయణుడు, శౌనకుడు మొదలైన వాళ్ళు కూడా హెలికాప్టర్లు, విమానాల గురించి చాలా గ్రంథాలు వ్రాశారు. కాంతి వేగాన్ని ఏనాడో కనిపెట్టారని సాయణాచార్యులు తన ఋగ్వేద భాష్యంలో స్పష్టంగా అందించారు.

నేడు రసవాద విద్య అంటే ఏమిటో కూడ తెలీనివాళ్ళు చాలామంది వున్నారు. బంగారం తయారుచేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని ఎందరికి తెలుసు ? కొన్ని విశేషమైన శబ్దతరంగాలతో కానీ, కొన్ని మూలికలతోకానీ (ఆకు పసర్లు)



నీచలోహాల్ని బంగారంగా మార్చే ఓ విధానం ఉంది. ఆచార్య నాగార్జునుడు ఈ రసవాద విద్యలో అద్భుతమైన నిపుణుడు. శాతవాహన రాజుల కాలంలో అనేక ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆ మహనీయుడు ఎంతో కలత చెంది తన రసవాద విద్యా నైపుణ్యంతో ఓ పెద్దకొండనే బంగారంగా మార్చేశాడు. ఐతే సృష్టిక్రమానికి, స్థితి స్వభావానికి ఈ చర్య విరుద్ధమవుతుందని మహాకాళికాదేవి ప్రత్యక్షమై వారించి ఆ ప్రయత్నాన్ని తిరిగి అతని చేత విరమింపజేసింది. బంగారం తయారుచేసుకునే విద్య ఒకటి ఉన్నది అని తెలియజేసేందుకు యివన్నీ చెప్పారు. అది వేరే విషయం.

అప్పుడెప్పుడో పురాణకాలం సంగతి అని కొట్టిపారేసేవాళ్ళున్నారు. అవన్నీ కట్టుకథలనీ, అభూతకల్పనలనీ ఇలాంటివెన్నో చెప్తూ నాలిక చప్పరిస్తూ దులుపుకుంటూ తిరిగేవారు చాలామంది ఉన్నారు. ఇలాంటివారిని చూసి ఎంతో బాధతో యివి అభూత కల్పనలు కావు. పచ్చి యదార్థాలని తెలియజేసేందుకు ఇటీవల ఢిల్లీలో డాక్టర్ కృష్ణభట్ రసవాద విద్యతో బంగారాన్ని అక్షరాలా తయారు చేయవచ్చు. ఋషులకు అబద్ధమాడడం చేతకాదు. చిన్న విషయాన్ని పెద్దది చేసి ప్రచారం చేసుకోడం కూడా వాళ్ళకి చేతకాదు. సత్యదర్శనులైన ఋషులు సత్యవాక్పరిపాలకులు కూడా. అలాంటి ఋషులు బంగారం ఎలా తయారుచేసుకోవాలో ఈ విద్య ద్వారా నేర్పించారంటూ **అందరిముందు ప్రత్యక్షంగా బంగారం తయారు చేయడం చేసి చూపించాడాయన. కొలాదిమంది ముందు ఢిల్లీ బిర్లామందిర్‌లో అనేకమంది విలేఖర్ల సమక్షంలో బంగారం తయారుచేసి చూపించి అబ్బురపరచాడు. ఇది ఇటీవల జరిగిన సంఘటనే.**

1986–87లో మెడికల్ కాన్ఫరెన్స్ జరిగింది. అందులో అమెరికన్ గ్రూప్ ఆఫ్ డాక్టర్స్ ఒక వీడియో టేపును ప్రెజెంట్ చేశారు. అది అమలాపురంలో ఓ లెక్చరర్‌గారి దగ్గరుంది. ఆ టేపులో శిశువు జన్మించగానే శరీరంలోకి జీవాత్మ ప్రవేశించడం రికార్డయింది. ఏ ఒకటో రెండో కాదు అమెరికన్ డాక్టర్స్ మొత్తం పదకొండు కేసులు రికార్డు చేశారందులో. శరీరంలోకి ఎప్పుడైతే జీవాత్మ తెల్లని కిరణంగా జొరబడిందో అక్కడినించి మూడు నాలుగు రంగులుగా మారుతూ శరీరంలోకి ప్రవహించడం కనిపించింది. దీన్నే ఋషులు 'మాయ' అన్నారు. ఏ

క్షణంలోనైతే శిశువు జన్మిస్తుందో సరిగ్గా అదే క్షణంలో 'మాయ' ఆ శిశువులో ప్రవేశిస్తుంది. ఆ క్షణంనించీ శిశువు యొక్క పూర్వపు జ్ఞానం నశిస్తుంది. వివేచన కోల్పోతాడు.

మార్క్‌ట్వెన్ అనే తత్వవేత్త ఓసారి ఏ సముద్ర తీరానికో వెళ్ళాడు. అక్కడి ఆ ప్రకృతి దృశ్యాలను, ఆ అందమైన సముద్ర కెరటాల్ని చూస్తూ విపరీతమైన తన్మయత్వానికి గురయ్యాడు. వెంటనే అతనికి దూరంగా వున్న తన ప్రియురాలు గుర్తొచ్చింది. తను చూస్తున్న ఆ ఆహ్లాదకర దృశ్యాలు ఆమెకి చూపించాలను కున్నాడు. అలా ఆశపడుతూ కూర్చోలేదు. ఓ చెక్కపెట్టె తెప్పించాడు. తను చూస్తున్న ఆ సముద్ర తీర అందాలన్నీ ఆ చెక్కపెట్టెలో పేర్చాడు. ఆ పెట్టెని ఆమెకి పంపించుకున్నాడు. అలాగే ఉపనిషత్తులు వ్రాసిన వారున్నారు. పురాణాలు వ్రాసినవారున్నారు. శతకకారులున్నారు. వారి వారి భావాలను ఆ రచనలలో చూసేందుకు మనం ప్రయత్నం చేయాలి. అద్భుతమైన 'సీక్రెట్ డాక్ట్రిన్' వంటి రచనలు చేసిన రష్యన్ యోగిని మేడమ్ బ్లావెట్స్కీ యొక్క భావాన్ని, అరవిందో రాసిన 'సావిత్రి' వంటి వాటిలోని భావాలను అందుకోగలగాలి. పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్య యొక్క సాహిత్యంలో ఆ మహనీయుని యొక్క భావాన్ని మన పట్ల ఆ దివ్యాత్ముని కలవరపాటును, ఆవేదనను అవగాహన చేసుకునేందుకు ప్రయత్నించాలి. అలాగే సమర్థ సద్గురు వేదపీఠము నుండి వెలువడుతోన్న యీ పుస్తకాల నుంచి సమర్థ సద్గురు శ్రీ మారెళ్ళ శ్రీ శ్రీరామకృష్ణ M.Sc., Ph.d. గారి భావ తరంగాలను పట్టుకునేందుకు ప్రయత్నించాలి. ఈ పుస్తకాల్లోని అక్షరాల వెనక ఉన్న శబ్దాల యొక్క భావనను, అందులో ఆ సమర్థ సద్గురుని యొక్క తపనను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి. అలా జరిగిన క్షణాన మా శ్రమకు అర్థము వుంటుంది.

ఇది యుగసంధి కాలము అన్నారు. యుగము అంటే రెండు అని అర్థం. రెండు స్థితులు కలగలసి వున్న కాలం అని చెప్పారు. మీనయుగం నుంచి కుంభయుగంలోకి అడుగుపెడుతోన్న సంధికాలమిది. ఎలాగైతే ఋతువుకి ఋతువుకి సంధి వుంటుందో, విద్యార్థి మానసిక స్థితినుంచి విద్యావంతుడైనప్పటి



స్థితికి మధ్య వున్న సంధి వంటిది ఎలా వుంటుందో, శ్వాసకు శ్వాసకు మధ్య సంధి ఎలాంటిదో అలాంటిదే యిదీనూ. "ఐతే యీ సంధికాలము వంటిది గతంలో మునుపు ఎన్నడూ రాలేదు. భూమి పుట్టాక రావడం యిదే ప్రథమము" అని పేర్కొన్నారు. బహుశ యింతటి విశేష కాలము పృథ్వీగ్రహ చరిత్రలో యిక రాదు కూడ అని చెప్పారు. అందుకే దీనిని 'సంక్లిష్ట యుగసంధి' అని పరమపూజ్య గురుదేవులు పేరు పెట్టారు. "అప్పుడు గతంలో శ్రీరాముడికి సహకరించినట్టుగా సహాయపడ్డట్టుగా మీరు యిప్పుడు కూడా భగవంతుడికి మీ సహాయసహకారాలు అందించండి. మీరు హనుమంతుడు కాకపోయినా కనీసం ఉడతలానైనా సహకారం అందించండి ! మీకు తరతరాలు తరిగిపోని కీర్తి, యశస్సు, ఐశ్వర్యము వరదానంగా లభిస్తుంది. భగవంతుడే చేయిచాచి అర్థించే పరిస్థితి ఎప్పుడో కానీ రాదు. ఇలాంటి అపూర్వ అవకాశం పోగొట్టుకోకండి నాయనలారా !" అన్నారాయన. యిక యీ విశేషకాలంలో ఎవ్వరూ ఏ మతానికీ సంబంధించినవారు కాదు. యిలాంటి చిత్రవిచిత్రమైన యీ వింతైన విశేషకాలంలో అతి త్వరలో యీ భూమ్మీద మన మధ్యన ఓ నూతన మానవజాతి ఆవిర్భవించబోతోంది. అపరిమితమైన మేధాసంపత్తితో ఒక అద్భుతమైన మానవుడు మనలోంచే రాబోతున్నాడు. మానవజాతి ఊహించలేని విధంగా పెనుమార్పులు సంభవించబోతున్న యీ విశేష తరుణంలో మనకు కొన్ని రహస్యమయ హెచ్చరికలు, సూచనలు, విశేషాలు తెలియజేయబడుతున్నాయి. వీటిని త్వరత్వరగా మనం తెలుసుకుని వెంటనే మన సాటివారికి తోటివారికి అందించవలసిన అవసరం ఎంతైన ఉందని పైవారే మనల్ని ప్రాధేయపడి అడుగుతున్నారు. ఋషులంతా అశ్రునయనాలతో ప్రకటిస్తోన్న యీ మహాద్భుత సమాచారాన్ని వేగంగా అందరికీ అందించవలసిన బాధ్యత నేటి మానవజాతికి ఉన్నదని తెలియజేయబడింది. 'ఋషుల ఆవేదనలో మీరూ భాగం పంచుకోండ'ని అభ్యర్థిస్తున్న వారిపట్ల నిర్లక్ష్యవైఖరి శుభసూచకం కాదని గ్రహించాలి!

యీ వాక్యాలు గురుదేవులు తెలియజేస్తున్నప్పుడు కొందరు 'మేము యీ విషయాలను ప్రజలకు అందిస్తోన్నప్పుడు వారినుంచి పెద్దగా స్పందన రావడం లేదని చాలామంది నిరుత్సాహపడ్డారు. అలాంటి వారికి మాష్టారు యిలా తెలియజేశారు. "యీ సమాచారం తెల్సినా స్పందించని వారి గురించి మీరు ఏమీ బాధపడకండి ! గాభరా పడకండి ! పరీక్షలకు ప్రిపేరవుతున్న విద్యార్థికి పరీక్షలు రోజురోజుకు దగ్గరపడుతుంటే అతనిలో ఆ పరీక్షల పట్ల స్పందన కనిపిస్తుంది. **ఆధ్యాత్మికతకు యిది పరీక్ష సమయము** అని చెప్పినప్పుడు ఎలాంటి స్పందన రానివారికి పరీక్షల గురించి తెల్సి ఉండదు. లేదా వారు బాగా ప్రిపేరయిన వారయివుండి వుంటారు. అసలు చదువు గురించి తెలీనివారికి చదువుకోని, చదువు రాని వారి దగ్గర పరీక్షల గురించి ప్రస్తావిస్తే ఏమి స్పందన వస్తుంది ? అలా వారిలో రాని స్పందన గురించి మనం అంతగా పట్టించుకోకూడదు. నిరుత్సాహపడకూడదు. సహజంగా ఎక్కడైనా చదువుకున్న వాళ్ళకంటె చదువులేని వాళ్ళే ఎక్కువ మంది ఉంటుంటారు కదా ! చదువు సంస్కారం ఉన్నవాళ్ళు తక్కువగానే వుంటుంటారు. అది చాలా సహజం. కాబట్టి మన ద్వారా ప్రకటింపబడుతోన్న యీ విశేషాంశాలకు తక్కువమంది స్పందించడం సరిఐనదే కదా ! **ముఖ్యంగా మనకు బాగా తెలియాల్సింది ఏమంటే చుట్టుపక్కలవారు నిరుత్సాహపరచినా ముందుకు అడుగెయ్యడం తప్పదు. అప్పుడే మనం నిజంగా ఋషుల ఆవేదనలో భాగం పంచుకున్నట్లవుతుంది."** అని చెప్తారు.

నేడు యీ సైన్స్ యింతగా అభివృద్ధిచెందడానికి కారణం ఒక్కసారి ఆలోచిస్తే మనకే అర్థమౌతుంది. ఉదాహరణకు కరెంట్ కనిపెట్టబడబోయే ముందు ఫారడే అనే అతన్ని ప్రజలు ఎంతగా నిరుత్సాహపరిచారో తెలిస్తే చాలా బాధేస్తుంది. ఆ దేశపు యువరాణి ఓ సందర్భంలో ఎంతో ఎగతాళిగ హేళనగ మాట్లాడింది. అందుకు అతను నిరుత్సాహపడకుండ "ఏమో మేడమ్, నేను కనిపెట్టిన యీ కరెంట్‌కే రేపు మీరు పన్ను విధించినా విధించగలరు" అంటూ ఉత్సాహంగా మాట్లాడగలిగాడు. అలాగే విమానం కనిబెట్టబడబోయే ముందు కూడ వారిని ఎంతో నిరుత్సాహపరిచారు అప్పటి ప్రజలు. అలాగే ప్రతిసారి ఏదైనా ఓ కొత్త



విధానమో, కొత్త విషయమో వెలుగుచూసేముందు యిలాంటి నిరుత్సాహకరమైన మాటలు, నిర్లక్ష్య వైఖరి, ఎదురు దెబ్బలు కనిపిస్తూనే వున్నాయి. అదే వారు అలాంటి నిరుత్సాహకర పరిస్థితుల్లో డీలా పడిపోయి, నీరసించి వెనకడుగు వేసివుంటే నేడు యీ మానవజాతి ఎలా వెనకబడి వుండేదో ఊహించుకోవచ్చు. నేటి గ్యాస్ సిలిండర్, స్టవ్ వంటి వాటినుంచి నేటి ఆధునిక పరికరాల వరకు మొదట్లో ఉత్సాహం చూపని వీరే క్రమక్రమంగా వాటిని ఎలా ఐతే రిసీవ్ చేసుకున్నారో నేడు ఋషులందిస్తోన్న యీ మహా సమాచారానికి కూడ మొదట్లో పెద్దగ స్పందన రాదు.

అయితే పైన పేర్కొన్న విషయము వేరు. ఇది అలాంటిది కాదు. ఋషులు ఆవేదన చెందుతోంది ఎందుకో అర్థమవాలి. **నేడు మన మధ్య నున్న సాటివారిని, తోటివారిని ఋషుల పట్ల, వారి వాక్కుల పట్ల అవగాహన కలిగించ లేకపోతే పెద్దపెట్టున నష్టము జరిగే ప్రమాదం పొంచి వున్నది. యిప్పటికే సమయం మించిపోయిందని కూడ తెలియజేస్తూ 'చిట్టచివరి హెచ్చరిక'గా యిటీవల తమ కలవరపాటును వ్యక్తం చేశారు.** మాతృహృదయులైన మన ఋషులంతా యీ భూగ్రహాన్ని కాపాడుకునే ప్రయత్నంలో ఉంటే, వారి ఆలోచనలు, వారి ప్రయత్నాలు అర్థం లేనివిగా, అనవసరమైనవిగా భావించడం మూర్ఖత్వం అనిపించుకుంటుంది. కటిక స్వార్థంతో నేను నాది అంటూ గీతలు గీసుకుని బ్రతుకుతోన్న మనకు అనంతమైన విశాలభావంతో ఆలోచించే వారి ఆలోచనలు ఏమి అర్థమవుతాయి? ఐనా తప్పదిక. ఋషుల విశాల భావనలను అర్థం చేసుకునేందుకు మనం ప్రయత్నం చేసి తీరాల్సిందే. లేకపోతే యీ మనిషికీ, అతను ఉన్న యీ భూగోళానికీ యిక మనుగడ లేనేలేదని తేలిపోయింది. అనేక వెబ్‌సైట్లలో యీ సమాచారాన్నే ఎంతో స్పష్టంగా పేర్కొన్నారు. అతి కొద్దికాలంలో మహావినాశనం జరుగుబోతోందని ప్రపంచవ్యాప్త సైంటిస్ట్‌లు సాక్ష్యాధారాలతో సహా ఋజువు చేస్తూ చేతులెత్తేశారు. యిలాంటి పరిస్థితుల్లో మనమూ యిష్టం వున్నా లేకున్నా మనం ఋషుల మార్గం వైపుకు వచ్చి తీరాల్సిందే. మరో మార్గమే లేదు. **తెలివైన వారు త్వరత్వరగా వీలయితే తక్షణం వచ్చేస్తారు. మూర్ఖులు**

యింకా ఆలోచిస్తూనే వుంటారు. 'ఏదైనా యీ ఋషులందించిన అనేక ఆధ్యాత్మికాంశాలను వెంఠనే మనం మనసాటి వారికి, తోటివారికి అందించగల్గితే పెద్ద పనిచేసిన వాళ్ళమౌతాము' అని మరీ మరీ తెలియజేయబడుతోంది.

**అంతకాలేచ మామేవ స్మరణముక్త్వా కళేబరమ్ ।**

**యః ప్రయాతి సమద్భావం యాతి నాస్త్యత్ర సంశయః ।** (గీత అ॥ 8 శ్లో॥ 5)

గీతలో భగవానుడు ఓ అద్భుతమైన రహస్యాన్ని బయటపెట్టాడు. 'చనిపోతున్నప్పుడు నీ ఆలోచనలు ఏవైతే వుంటాయో నీవు అదే అవుతావు.' దీన్ని కొందరు తేలిగ్గా అర్థం చేసుకున్నారు. దాంతో వారు ఈ జీవితాన్ని పాడుచేసుకొని భవిష్యత్తును కూడా మలినం చేసుకుంటున్నారు. ఎప్పుడో మరణ కాలంలో కదా భగవంతుడి యొక్క చింతనచేసేది ! ఈలోగా ఈ జీవితాన్ని ఎలాగైనాసరే తమనుకున్నట్లు జీవిస్తూ అంతిమకాలంలో మంచిప్రయత్నం చేయవచ్చని భావించడం సరైంది కాదు. ఆదినుంచీ అంతంవరకూ మన ఆలోచనలెలావున్నాయో ఈ జీవనయానం యొక్క అంతిమకాలంలో కూడా అలాంటివే ప్రకటింపబడుతుంటాయి. అంతేకానీ అప్పటికప్పుడు ప్రయత్నిస్తే నీ మనసు నీ మాట వినదు.

ఓ పెద్ద నగల వ్యాపారి జీవితకాలమంతా దుకాణంలోనే వుంటూ లాభనష్టాల లావాదేవీల మధ్య సమయాన్ని ఖర్చుచేసేసి ముసలివాడై మృత్యుశయ్యపై పడివున్నాడు. అతని మంచం చుట్టూ అతని కుటుంబ సభ్యులు, చుట్టాలు పక్కాలు చేరి దు:ఖసాగరంలో మునిగివున్నారు. రెండు మూడు రోజులుగా మూసిన కన్ను తెరవకుండా పడివున్న ఆ షావుకారు ఉన్నట్టుండి చిన్నగా కళ్ళు తెరిచి 'నా భార్య ఏది ?' అన్నాడు. 'ఇక్కడే వున్నా'నని బదులు పలికిందామె. 'పెద్దోడేడి ?' అన్నాడు. 'ఇక్కడే వున్నాన'న్నాడు పెద్దకొడుకు. రెండోవాడినీ పేరు పెట్టి పిల్చాడు. అందరూ అక్కడే వున్నట్టు గ్రహించుకున్నాడు. పేరుపేరున తన సంతానం అందరి గురించి అడిగాడు. ఇంతలో భార్య 'భగవన్నామస్మరణ చేసుకుంటూ పడుకోమని గురువుగారు చెప్పారుగదా. అందఱూ ఇక్కడే వున్నారు. నిశ్చింతగా వుండండి' అని చెప్పింది.



ఆవిడమాట పూర్తి కాకుండానే 'అందరూ ఇక్కడే చస్తే కొట్టు దగ్గర ఎవరు చస్తారు?' అని గద్దించి అరిచేలోపే ప్రాణం పోయింది. యీ జోక్ పరమపూజ్య గురుదేవులు శ్రీ పండిత శ్రీశ్రీరామశర్మ ఆచార్యులవారు తరచూ చెబుతుండేవారు.

రోజూ కొంత సమయాన్ని ఓ నిర్దిత లక్ష్యంకోసం కేటాయిస్తుంటే అంతిమ ఘడియల్లో అలవాటు చొప్పున నీ మనసు నీ మాట వింటుంది. అంతేగానీ 'అప్పుడు చూసుకుందాంలే' అని నిర్లక్ష్యం చేస్తే ఈ షావుకారులాగే భవిష్యత్తుని బుగ్గి చేసుకోవాల్సి వస్తుంది.

మన నుదుటిరాతలు మన మరణానంతరం చిత్రగుప్తుడు చదివి దాన్ని బట్టి మన భవిష్యత్తును నిర్ణయింపజేస్తాడని మనలో చాలామందికి తెలుసు. హిందీలో కొన్ని సూక్తులున్నాయి. 'లక్షల ఉపాయాలు చేసినా కూడా నుదుటి మీద రేఖలను చెరిపివేయలేము.' అలాగే సంస్కృతంలో కూడా అదృష్టం గురించి చెప్తూ 'బ్రహ్మచేత వ్రాయబడిన గీతలు కొన్ని మన నుదిట తీర్చిదిద్దబడి వుంటాయి' అని చెప్పబడింది. అదృష్టము అంటేనే కంటికి కనబడనిది అని కదా !

దీన్నే ఆధునిక సైంటిస్ట్ డాక్టర్ వీబెన్స్ మనిషి తల్లో వున్న గ్రేమ్యాటర్ కొన్ని సూక్ష్మదర్శినుల సహాయంతో పరిశీలించి ఒక్కొక్క పరమాణువులో లెక్కలేనన్ని రేఖలున్నాయని నిరూపించాడు. అవి ఏ విధంగా తయారవుతున్నాయో అంతుబట్టడం లేదని చెప్పాడు. జంతువులకు ఈ రేఖలు చాలా తక్కువగా వున్నాయనీ, ఆలోచనాపరులైన మనుషులకు వీటి సంఖ్య ఎక్కువగా వున్నట్టు అనేకమంది మెదడులను (మస్తిష్కాలను) పరిశీలించి అందులోని పరమాణువుల్ని గమనించి నిర్ధారించాడు. దీన్నిబట్టి మనిషి శారీరకంగా మానసికంగా చేసిన పనుల యొక్క సంక్షిప్త సూక్ష్మరూపాలని మన ఋషులు 'చిత్రగుప్తుడు' అని అన్నారని అర్థమౌతోంది. 'ఈ శబ్దంలో చాలా చిత్రమైన అర్థం దాగి వుంది' అని శ్రీపండిత శ్రీశ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు చెప్పారు. 'గుప్తమైన చిత్రము' అని గురుదేవులు పేర్కొంటూ 'మనసు, బుద్ధి, చిత్తము, అహంకారము అనే నాలుగింటిని అంత:కరణాలంటారు కదా. వీటిలో చిత్తము మన అలవాట్లకు సంబంధించింది.

గుప్త చిత్తము అనగా దాచి పెట్టబడిన అలవాట్లు అంటే మనకున్న అలవాట్లు ఫలానా అని మనక్కూడా తెలీదు. పూర్వకాలంలో చిత్త అన్నా చిత్ర అన్నా రెండు శబ్దాలకీ ఒకే అర్థాన్ని చెప్పేవారు. షార్ట్‌హాండ్ తెలిసినవాళ్ళు పెద్ద పెద్ద వాక్యాల్నే నాలుగు చిన్న చిన్న గీతల్లో రాసేస్తారు. అలాగే ఇది దైవీషార్ట్‌హ్యాండ్ అనుకోవచ్చు' అని శ్రీ పండిత శ్రీశ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు చెప్పారు. ఇంకొంచెం లోతుగా చెప్పుకోవాలంటే కంప్యూటర్ నాలెడ్జ్ వున్నవాళ్ళకి బాగా అర్థమవుతుంది. ఒక చిన్న చిప్‌లో ఎంతెంత సమాచారం పొందుబరచబడుతుందో తెలుసుకుంటే చాలా ఆశ్చర్యమేస్తుంది. అలాగే ఈ గ్రే మ్యాటర్‌లో వున్నటువంటి 'గుప్త చిత్తము' మన మనసుపై గూఢచారి వలె పనిచేసి ప్రతిక్షణం మనము చేసే ప్రతి పనిలో వున్న మంచిచెడులను యథాతథంగా రహస్య డైరీల్లో నోటు చేసుకున్నట్టు పొందుపరుస్తుంది. అలాంటి 'గుప్తచిత్తము'లో మనకు ఓ అలవాటు బలంగా నాటుకుపోయింది. **అదే చచ్చిపోవడం.** ఎంత బలంగా మన చిత్తంలో తిష్టవేసిందంటే మనం ఎప్పటికైనా చచ్చిపోతాం. ఏనాటికైనా మనం చచ్చిపోవాల్సిన వాళ్ళమేనని అనుకుంటూంటాం ఎంతో నమ్మకంగా. ఈ దురలవాటును మనం వెంఠనే మానుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది అంటూ హెచ్చరిస్తున్నాయి.

ఆత్మ అనేది నిజానికి చాలా పవిత్రమైనది. అలాంటి మనలోని పరిశుద్ధమైన ఆత్మ మనంచేసే చెడు ఆలోచనలు, కూడని పనుల వల్ల 'పేరుకున్న మురికిని ఎలా వదిలించుకోవాలా ?' అని నిరంతరం ప్రయత్నం చేస్తుంటుంది. ఏదైనా సరిపడని పదార్థం తిన్నప్పుడు పొట్ట చూస్తూ ఊరుకోదు. వాంతి రూపంలోనో, మలమూత్రాల రూపంలోనో బయటకు నెట్టేస్తుంది. అలాగే ఆత్మకూడా మనం చేసే పాపపు పనులు తెలిసో, తెలీకో చేసే కూడని పనుల నుంచి మనల్ని తప్పించేందుకు, తను తప్పుకునేందుకు నిరంతరం విఫలయత్నం చేస్తుంటుంది. **ఆ విషయం మనం కొంచెంకూడా తెలుసుకోలేకపోతున్నాం. పైగా మళ్ళీ మళ్ళీ తిరిగి తిరిగి ఆత్మక్షోభకు కారణమైన పనులే చేస్తుంటాం.** ఆత్మ మాత్రం లోలోపల ఈ మలిన భారాన్ని మొయ్యలేక చాలా వ్యాకులపడుతుంటుంది. దాన్ని మన మనసు, బుద్ధి కొంచెం కూడా గ్రహించలేవు. **నిజానికి మనసు తలచుకుంటే**



**ఆత్మ యొక్క భారాన్ని పోగొట్టగలదు.** అయితే మన మనసులు ఆ ప్రయత్నమే చేయకపోగా అసలు ఆత్మయొక్క ఉనికే గుర్తించకుండా వున్నాయి. **ఇది ఎంత ప్రమాదకరమైన పరిస్థితిని కల్పించిందో చెప్తూ దివ్యాత్మలు ఓ భయంకరమైన వాస్తవాన్ని మనకందించారు.**

మన శరీరంలోని ఆత్మలు ఏళ్ళ తరబడి మాత్రమే కాకుండా జన్మజన్మలుగా అశుద్ధభరితమైన మాలిన్యాలలో కూరుకుపోయి తీవ్రమైన వ్యధతో మునిగి ఉంటోంది. 'ఇదిగో ఇక నేడో, రేపో నేనీచర నుండి బయటపడగలను. బాహ్య ప్రపంచంలో తిరుగుతోన్న మనసు ఏదో ఒక రోజు అంతర్ముఖమౌతోంది. అప్పుడు నా గురించి తెలుసుకుంటుంది. నన్ను గురించి ఆలోచిస్తుంది. నా క్షోభను గుర్తిస్తుంది. నా వ్యధను తొలగిస్తుంది. అంతర్ముఖమైన మనసు నన్ను ఈ చర నుండి విడిపిస్తుంది.' అని అనేక జన్మల బట్టి ఎంతగానో ఆరాటంతో ఆశపడుతోన్న ఆ ఆత్మకు ప్రతిసారీ నిరాశే ఎదురవుతోంది. మన నీచమైన ప్రవర్తన ఆ ఆత్మ యొక్క ఆశను అడియాశలు చేస్తూ మాటి మాటికీ ప్రతీ జన్మలో నిర్లక్ష్యానికి గురౌతూ వస్తోంది. ఇలాంటి దయనీయమైన పరిస్థితులలో దిక్కు తోచని ఆత్మలు ఈ దుర్గంధ భూయిష్ట వాతావరణంలో ఇక ఇమడ లేక శరీరాలతో తెగతెంపులు చేసుకొని వెళ్ళిపోతున్నాయి. నేడు మన మధ్య మనతో పాటు ఉంటోన్న మనుష్య శరీరాలలో చాలామటుకు ఆత్మలు లేవంటున్నారు. నేడు మన మధ్య ఎన్నో ఆత్మలు లేని శరీరాలు తిరుగుతోన్నా కూడా ఆ విషయాన్ని మనం గుర్తించలేకుండ వున్నాము. నిజానికి మనం ఆ వింత శరీరాలను ఓ పట్టాన పసిగట్టలేము కూడా. జాగ్రత్తగా గమనిస్తే తప్ప మనం ఆ వ్యక్తుల గురించి తెలుసుకోలేము. ఈ భయంకర మహా సత్యాన్ని ఎంత ఆందోళనగా తెలియజేస్తున్నారో అర్థం చేసుకోవాలి ! మనల్ని భయపెట్టేందుకో మరో లాభంకోసమో వారలా ఎట్టి పరిస్థితుల్లో చేయరని గ్రహించాలి. యిక యిప్పటికి యిలాంటి కటిక వాస్తవాలను దాచి పెట్టి ఉంచడమే నిజానికి పరమ ద్రోహమనిపించుకుంటుంది. ఇక యిప్పటికైనా మనం ఆ దివ్యాత్మల కలవరపాటును, ఆవేదనను అర్థంచేసుకొని మన జీవితాలలో మార్పు తెచ్చుకునేందుకు ప్రయత్నించాలి ! ముందుగా మన ఆలోచనా ధోరణిని వెంటనే

సరిచేసుకోవాలి ! అదే విచారక్రాంతిగా పరమపూజ్య గురుదేవులు శ్రీపండితశ్రీ శ్రీరామశర్మ ఆచార్య తెలియజేశారు.

చివరిగా దివ్యాత్మలందిస్తోన్న యీ అమరత్వ విద్య యొక్క రహస్యాన్ని, దాన్ని మనకు అందించడంకోసం వారు పడుతోన్న ఆరాటాన్ని యీ సందర్భంగా ఓసారి గుర్తు చేసుకుందాం. ఇక్కడో చిన్న సంఘటనను పరిశీలిద్దాం. ఈ సందర్భానికిది ఎంతగా సరిపోతుందో చూద్దాం.

ఓ ప్రయోగశాలలో కొన్ని ఎలుకలను ఉంచి వాటికి కొన్ని అలవాట్లను నేర్పించేందుకు ప్రయత్నించారు. ఆ ఎలుకలకు వీరు నేర్పించదలుచుకున్నటువంటి కష్టతరమైన అలవాట్లు (విన్యాసాలు) నేర్చుకోడానికి చాలా సమయం పట్టింది. ఇందులో ఆశ్చర్యపడాల్సిందేం లేదు. ఐతే అమిత ఆశ్చర్యం కలిగించేదేమంటే ఈ ప్రయోగశాలకు కొన్ని వేల వేల మైళ్ళ దూరంలో ఉన్న మరో ప్రయోగశాలలో ఇలాంటి ఎలుకలకే అక్కడ కూడా కష్టతరమైన అలవాట్లను ఫీట్స్‌ను (విన్యాసాలు) చేయడం నేర్పించడం ప్రారంభమైంది. ఐతే ఇంత కష్టతరమైన ఫీట్స్‌నైనా అక్కడ ఎలుకలు చకచకా నేర్చేసుకుని టకటకా ప్రదర్శనలిస్తున్నాయట. వాటికి అంత కష్టపడి నేర్చుకోవాల్సిన అవసరమే కలగలేదు. ఈ అద్భుతమైన రహస్య విధానాన్ని ఉపయోగించుకుని మన ఋషులు (హిమాలయన్ మాస్టర్స్) ఈ మానవజాతి మీద ఓ మహా ప్రయోగాన్ని ఏనాడో ప్రారంభించారు. మాస్టర్స్ యొక్క కృషి ఫలించింది. అద్భుతమైన ఫలితాలు వారూహించినదానికంటే ఎంతో ఆసక్తిగా కనిపించాయి. ఇప్పుడిక వారు ఆలస్యం చేయకుండా ఈ సంజీవని విద్యను (అమరత్వ విద్యని) అందరి సొంతం చేద్దామని ఎంతో ఆరాటపడుతున్నారు. అంతటి కరుణాసాగరులకు మనమంతా మనస్ఫూర్తిగా ప్రణామాలు అర్పించుకుంటూ దివ్యాత్మలందిస్తోన్న ఈ వరదానాన్ని అందుకుని శాంతి, సుఖము, సంపదలతో చిరంజీవులుగా ఉంటూ ఈ స్వర్గీయ వాతావరణాన్ని భూమ్మీద శాశ్వతంగా ఉంచేందుకు కృషిచేద్దాం.

**జై గురుదేవ్**


వి.పి.పి. సౌకర్యం కలదు
ఫోన్ ద్వారా మీ చిరునామా తెలియజేసి
వెంటనే పుస్తకములు తెప్పించుకొని
మీరు చదవండి !
త్వర త్వరగా అందరి చేత చదివించండి !



ప్రతులకు
**సమర్థ సద్గురు వేదపీఠము**
బి 135 – అమరావతి ప్లాట్స్, తెనాలి.
☎ : 08644 - 225947, 255287